# ది క్రైమ్ న్యూస్

Crime News

తెలుగు దినపత్రిక

సంపుటి : 2 | సంచిక : 182 | సోమవారం 24-03-2025 | పేజీలు : 12 | వెల: 5.00


### రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగుల

## పెండింగ్ డీఏలను ప్రకటించాలి

**సూర్యాపేట టౌన్ మార్చి 23 (ది క్రైం న్యూస్):** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులు పెండింగ్ డీఏలను వెంటనే ప్రకటించాలని శాసనమండలి సభ్యులు అలుగుబెల్లి నర్సిరెడ్డి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.ఆదివారం జిల్లా కమిటీ సమావేశాన్ని సూర్యాపేటలో జిల్లా అధ్యక్షులు ఎన్ .సోమయ్య అధ్యక్షతన నిర్వహించారు. ఈ సమావేశానికి వారు ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడుతూ పెండింగ్లో ఉన్న డిఏ బకాయిలను వెంటనే ప్రకటించాలని, పెండింగ్లో ఉన్న సప్లమెంటరీ బిల్లులను మార్చి నెల చివరినాటికి చెల్లించాలని డిమాండ్ చేశారు .ప్రభుత్వ పాఠశాలలో నమోదు పెంచుటకు ప్రాథమిక విద్యారంగాన్ని బలోపేతం చేయుటకై మండల కేంద్రంలోని మేజర్ గ్రామపంచాయతీలలో ఉన్న ప్రాథమిక పాఠశాలలను ఎంపిక చేసుకుని మోడల్ పాఠశాలలుగా తీర్చిదిద్దాలని ప్రతి తరగతికి 20 మంది విద్యార్థులు ప్రతి తరగతికి ఒక టీచర్ ఉండేలా ప్రధానోపాధ్యాయులు అదనంగా ఉండేలా తెలుగు , ఆంగ్ల మాధ్యమాలను నిర్వహించాలని ,డిటెన్షన్ విధానాన్ని ఈ రాష్ట్రంలో అమలు చేయకూడదని సూచించారు.




# ఛేజ్ చేసి చంపుతున్నారు...

# స్కెచ్చేసి లేపేస్తున్నారు...ఎందుకిలా...?

తరాలుగా కక్షలూ కార్పణ్యాల్యేమీ లేవు. దాయాదుల గొడవలు కాదు. కారణం చిన్నదే కావచ్చు..కానీ మర్డర్ మాత్రం ఫ్యాక్షన్ రేంజ్‌లో ఉంటోంది. ఈమధ్య కొన్ని హత్యలు చూస్తుంటే ఒళ్లు గగుర్పొడుస్తోంది.హైదరాబాద్ ఎల్బీనగర్‌లో టూవీలర్‌పై వెళ్తున్న వ్యక్తిని కారుతో ఢీకొట్టి.. గొడ్డళ్లతో నరికిచంపారు ప్రత్యర్థులు.రౌడీగ్యాంగ్‌ల గొడవేం కాదు. ఎక్కడో మాటామాటా తేడావచ్చింది. ఓ దెబ్బకొట్టుకునేదాకా వెళ్లింది. ఇంకేముందీ పంతం పగబట్టింది. మర్డర్‌కి స్కెచ్చేసింది. రెక్కీవేసి మరీ అర్ధరాత్రి వేళ నడిరోడ్డుపై మట్టుబెట్టేసింది. మరొకరితో కలిసి బైక్‌పైవెళ్తున్న 32ఏళ్ల బొడ్డు మహేష్‌ని ఎల్బీనగర్ శివగంగ కాలనీలో కొందరు దుండగులు వెంటాడి హతమార్చారు. కారుతో ఢీకొట్టగానే ఇద్దరూ కిందపడ్డారు. రెండోవ్యక్తి వెంటనే అక్కడినుంచి తప్పించుకోగా మహేష్‌ని వెంటాడి చంపేశారు. - హైదరాబాద్ క్రైం న్యూస్

-వివరాలు 2లో



2

### సేంద్రీయ వ్యవసాయంతో రైతులకు మేలు

దామెర : సేంద్రీయ వ్యవసా యంతో రైతులకు ఎంతో మేలు జరుగుతుందని వ్యవసాయ శాస్త్రవేత్త జలపతి రావు అన్నారు. హనుమకొండ జిల్లా దామెర మండలం దుర్గంపేట గ్రామ పరిధిలోని ఎస్ఎస్ఆర్ కన్వెన్షన్ హాల్ లో ఆదివారం గో ఆధారిత వ్యవసాయం పై రైతులకు శిక్షణ సదస్సును నిర్వహించారు.



2

### ముస్లిం సోదరులకు ఇఫ్తార్ విందు

మునగాల మార్చి 23(ది క్రైం న్యూస్): మండల కేంద్రానికి చెందిన బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు నల్లపాటి నాగేశ్వర రావు ఆదివారం ముస్లిం సోదరులకు ఇఫ్తార్ విందు ఏర్పాటు చేశారు. ఇఫ్తార్ విందులో సుమారుగా 100 నుండి 150 మంది ము స్లిం సోదరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా నల్లపాటి నాగేశ్వరావు మాట్లాడుతూ, రంజాన్ సమయంలో ముస్లిం సోదరులు సూర్యోదయం నుండి సూర్యాస్తమయం వరకు ఉపవాసం ఉంటారు.



2

### జిల్లా కేంద్రంలో షహీద్ భగత్ సింగ్ విగ్రహాన్ని ఏర్పాటు చేయాలి

నల్లగొండ : రవి అస్తమించని బ్రిటిష్ సామ్రాజ్యాన్ని గడగడలాడించి, ఢిల్లీ నగర పురవీధుల్లో ఎర్రకాగితాలను ఎదజల్లుతూ.. ఇంక్విలాబ్ వర్ధిల్లాలి అనే నినాదాలతో దిక్కులుపిక్కటిల్లేలా గర్జిస్తూ, దేశ స్వాతంత్ర్యం పార్లమెంట్ లో పొగబాంబుల ను విసిరి, 23ఏండ్ల వయస్సులోనే చిరునవ్వుత్ ఉరికొయ్యలపై ఉయ్యాల లూగిన విప్లవ యువ కిశోరాలు షహీద్ భగత్ సింగ్, రాజగురు, సుఖ్ దేవ్ లని, వారి స్ఫూర్తి, పోరాట చైతన్యాన్ని నేటి యువత ఆదర్శంగా తీసుకోవాలన్నారు.

### ఇఫ్తార్ విందు

## ఒక పవిత్ర సమాగమం



**పోచమ్మ మైదాన్ (ది క్రైం న్యూస్):** బిఆర్ఎస్ పార్టీ మైనార్టీ సెల్ ఆధ్వర్యంలో పోచమ్మ మైదాన్ ఎల్బీనగర్ లో ఆదివారం క్రిస్టిల్ గార్డెన్ లో ఏర్పాటు చేసిన ఇఫ్తార్ విందు కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన వరంగల్ తూర్పు మాజీ శాసనసభ్యులు నన్నపునేని నరేందర్ అనంతరం కార్యక్రమాన్ని ఉద్దేశించి నన్నపునేని నరేందర్ మాట్లాడుతూ ఈ 41 రోజులు ఉపవాసం పాటిం చటం మన దైవభక్తిని పెంపొందించుకుంటాము. ఉపవాస విరమణ సమయంలో జరిగే ఇఫ్తార్ విందు కేవలం భోజన సమయమే కాదు, ఒకరికొకరు ప్రేమతో మమకారంతో కలిసే పవిత్ర సమయమూ కూడా.ఇది స్వయంగా ప్రవక్త ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం చేసిన విధానము. ఇఫ్తార్ విందు సమాజాన్ని మరింత దగ్గరగా తీసుకువచ్చే అవకాశాన్ని కల్పిస్తుంది. ఇందులో భాగస్వామ్యం కావడం ద్వారా మేము పేదలతో, అవసరమైనవారితో మమేకమవుతూ, సహాయ సహకారాలు అందించగలుగుతున్నాము.ఈ పవిత్ర సమయాన్ని ఉపయోగించుకుని ప్రార్థనల ద్వారా దైవానుగ్రహాన్ని కోరుకుందాం. కుటుంబ సభ్యులతో, స్నేహితులతో, సమాజంతో ఈ అద్భుతమైన మతపరమైన అనుభూతిని పంచుకుందాం.జజాకల్లాహు ఖైర్! అల్లాహ్ మన ప్రార్థనలను అంగీకరిచి, మన్నన కల్పించుగాక! వరంగల్ తూర్పు నియోజకవర్గంలో ప్రతి సంవత్సరం మైనారిటీ సోదర సోదరీమణులకు ఇఫ్తార్ విందు ఇవ్వడం

-మిగతా 2లో

### యువత మత్తు పదార్థాలకు

## బానిస కావద్దు



**దామెర (ది క్రైం న్యూస్):** మత్తు పదార్థాలకు బానిసై యువత తమ జీవితాల్ని నాశనం చేసుకొవద్దని ట్రైనీ ఐపీఎస్ మనన్ బట్ తెలిపారు. ఆదివారం మండల పరిధిలోని ఓగ్లాపూర్ గ్రామంలో దామెర పోలిసులు ఉదయం పెట్రోలింగ్ నిర్వహించారు. ఈ క్రమంలో గ్రామంలోని బస్టాండ్ సమీపంలో ఇద్దరు మైనర్ వ్యక్తులు మత్తు పదార్థలతో పోలీసులకు పాటుపడ్డారు. 19 కిలోల 510 గ్రాముల గంజాయిని పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. నిందితులపై పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపడుతున్నట్లు పరకాల రూరల్ సిఐ రంజిత్ రావు, దామెర ఎస్సై కొంక అశోక్ తెలిపారు. వారి వేంట పోలీస్ సిబ్బంది అశోక్ ,సాధన్, తదితరులు పాల్గొన్నారు.

### మనువాదంలోనే

## అసమానతలు



**-ఎమ్మెల్సీ గోరేటి వెంకన్న**

**ఢీలిమిటేషన్ సమాఖ్య**

**-స్ఫూర్తిపై దాడి**

**ప్రొఫెసర్ కె. నాగేశ్వర్**

**హనుమకొండ (ది క్రైం న్యూస్):** ప్రపంచంలో ఏ మతంలో మనుష్యుల మధ్య అసమానతలు లేవని, కేవలం మనువాదంలోనే అసమానతలున్నా యని వాగ్గేయకారుడు, ఎమ్మెల్సీ గోరేటి వెంకన్న అన్నారు. ఆదివారం హనుమ కొండలోని కాళోజీ కళాక్షేత్రంలో ఎస్ఎ ఫ్ఐ ఉమ్మడి వరంగల్ జిల్లా పూర్వ విద్యార్థి నాయకుల సమ్మేళనం జరిగింది. ఈ సమ్మేళనానికి ఎస్ఎఫ్ఐ మాజీ నాయకులు డాక్టర్ రంగారావు, సారంపల్లి వాసుదేవరెడ్డి, ఈసంపల్లి బాబు, అరుణశ్రీలు అధ్యక్షవర్గంగా వ్యవహరించారు. ఈ సమ్మేళనానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన ఎమ్మెల్సీ గోరేటి వెంకన్న మాట్లాడుతూ మతం పేరిట జరుగుతున్న దౌర్జన్యాన్ని ఎండగట్టాలన్నారు. మనువాదాన్ని ఓడించడానికి ఎస్సీలు, బీసీలు మాత్రమే కాదని, అగ్రవర్ణాల్లోని ప్రగతిశీల భావాలున్న వారందరినీ కలుపుకుపోవాలన్నారు. మా మాష్టారు వెంకట్రెడ్డి వల్లే నేను ఎస్ఎఫ్ఐలో చేరానని గుర్తు చేశారు. ఎస్ఎఫ్ పేరు వినగానే నా మనస్సు విశాలమవుతుందన్నారు. సాధారణంగా బతకడం కూడా విలువైనదని ఎస్ఎఫ్ఐ నేర్పిందన్నారు. మనిషిని, మనిషిగా ఉ న్నతీకరించేలా చూడాలన్నారు. ప్రస్తుతం కులం పిచ్చి పెరిగిందన్నారు. కుల రహిత సమాజాన్ని కోరుకోవాలన్నారు. త్యాగధనులను ప్రపంచం మరిచిపోదన్నారు. దుర్మార్గం అనేది తాత్కాలికంగానే భయపెడుతుందన్నారు. శ్రామిక ప్రజలతో నడవడమే చైతన్యమన్నారు. వారంలో ఒక్కరోజన్న మీ బిడ్డల్ని పనిచేయమని చెప్పండని కోరారు. మనిషిగా సమాజం పట్ల బాధ్యతగా వ్యవహరించాలన్నారు.

**ఢీలిమిటేషన్ భారత సమాఖ్య స్ఫూర్తిపై దాడి ప్రొఫెసర్ డాక్టర్ కె. నాగేశ్వర్**

కేంద్రం చేయాలనుకుంటున్న ఢీలిమిటేషన్ భారత సమాఖ్య స్ఫూర్తిపై దాడిగా మాజీ ఎమ్మెల్సీ, ప్రొఫెసర్ నాగేశ్వర్ అభివర్ణించారు. చెన్నైలో డిలిమిటేషన్పై ఒక సమావేశం జరిగిందని, డిలిమిటేషన్ దేశ సమాఖ్య స్ఫూర్తిపై దాడి చేస్తుందని, ఈ దాడిని ఏ శైలిలో ప్రజలకు వివరించగలం ?అని ప్రశ్నించారు. భిన్నత్వంలో ఏకత్వం అనేది భారత దేశ ఔన్నత్యాన్ని చాటిందని, అలాంటి దేశంలో నేడు ఒకే జాతి, ఒకే మతం, ఒకే ఎన్నికలు అంటూ కొత్త విధానాలను ప్రవేశపెడుతున్నారన్నారు. మతాన్ని వ్యతిరేకించడం కాదని, మత ఉ న్మాదాన్ని వ్యతిరేకించాలన్నారు. దేశంలో లౌకికవాదం, స్వేచ్ఛపై దాడి జరుగుతుందన్నారు. సమాజంలో అసమానతలను ప్రశ్నించడాన్ని ఎస్ఎఫ్ నేర్పిందన్నారు. దేశంలో 22కోట్ల మంది ప్రజలు రూ.375 దినసరి వేతనంతో జీవిస్తున్నారని, గౌతంఅదానీ మాత్రం ?. 1,600 కోట్ల వేతనం తీసుకుంటున్నారని. ఈ అసమానతలకు కారణం ఏమిటి ? అని ప్రశ్నించారు.

**ఆలోచనల సంగ్రామంలో భాగస్వాములు కండి..**

సమాజంలో జరిగిన ఆలోచనల సంగ్రామంలో భాగస్వాములు కావాలని ప్రొఫెసర్ నాగేశ్వర్ పిలుపునిచ్చారు. ఆధిపత్యాన్ని ప్రశ్నించడం విద్యార్థి ఉద్యమం నేర్పిందన్నారు. ఆలోచనలకు విరామం లేదన్నారు. ఎస్ఎఫ్ఐలో మనం ఎలా వున్నాం.. ఇప్పుడు బయటకు వచ్చాక ఎలా వుంటున్నామనేది ఆలోచించాలన్నారు. మనల్ని మనం సింహావలోకనం చేసుకోవాలన్నారు. మానవ సేవే మాధవ సేవ అని ప్రపంచం లో చాలా గ్రంధాలు చెబుతున్నాయన్నారు. ఆచరణలో మాత్రం ఇందుకు భిన్నంగా జరుగుతుందన్నారు. 'పుట్టుక నీది బతుకంతా 'సమాజానిది' అని చాటి చెప్పిన కాళోజీ కళాక్షేత్రం లో ఈ సమ్మేళనం నిర్వహించుకుంటున్నామని, ఈ సమ్మేళ నంలో కార్యచరణను నిర్దేశించుకొని ముందుకు కదలాలన్నారు. నాడు విద్యార్థి ఉద్యమాలు అంతర్జాతీయంగా జరిగాయి..

**ఎస్ఎఫ్ఐ వరంగల్ జిల్లా మాజీ అధ్యక్షులు జి. రాములు**

1960-70 మధ్యకాలంలో విద్యార్థి ఉద్యమాలు అంతర్జాతీయ స్థాయిలో జరిగాయని, ఫ్రాన్స్, వియత్నాం, కంపూచియలో ఉద్యమాలు పతాకస్థాయిలో జరిగాయని జి.రాములు తెలిపారు. విద్యార్థి ఉద్యమాలే వ్యక్తిత్వ వికాసాన్ని కలిగిస్తాయన్నారు. నాడు హన్మకొండ కుమార్పల్లి వామపక్ష కేంద్రంగా వుందని, అక్కడే ఎస్ఎఫ్ఎఐలో చేరి హాస్టల్స్, ఆర్ట్స్ కాలేజీ, కాకతీయ యూనివర్సిటీలలో విద్యార్థి ఉద్యమాన్ని పటిష్టం చేశామన్నారు. ఇలాంటి విద్యార్థి సమ్మేళనాలు కొనసాగాలని కోరారు. సమ్మే ళనం ప్రారంభానికి ముందు ఎస్ఎఫ్ఐ పతాకాన్ని జి రాములు ఆవిష్కరించారు. తెలంగాణ గ్రంధాలయ పరిషత్ ఛైర్మెన్ మ హ్మద్ రియాజ్, ఎస్ఎఫ్ఐ మాజీ రాష్ట్ర అధ్యక్షులు ఎస్. వీరయ్య, కెయు మాజీ వైస్ ఛాన్సర్ డాక్టర్ రమేశ. జి. రాములు. ఎ నర్సింహారెడ్డి, డాక్టర్ పసునూరి రవీందర్, తాళ్ల నాగరాజు, కె. సారయ్య, జి. ప్రభాకర్రెడ్డి,పాల్గొన్నారు.

### మతోన్మాదానికి వ్యతిరేకంగా పోరాటమే వీరులకు ఇచ్చే

## నిజమైన నివాళి

**సూర్యాపేట ప్రతినిధి, మార్చి 23 (ది క్రైం న్యూస్):** విప్లవ వీరుడు షహీద్ భగత్ సింగ్ స్ఫూర్తితో మతోన్మాదానికి వ్యతిరేకంగా పోరాడాలని ప్రగతిశీల, వామపక్ష పార్టీల, అభ్యుదయ సంఘాల నాయకులు పిలుపునిచ్చారు. ఆదివారం సూర్యాపేట జిల్లా కేంద్రంలో విప్లవ యువ కిశోరాలు భగత్ సింగ్, రాజ్ గురు, సుఖదేవ్94వ వర్ధంతి సందర్భంగా కుల, మత, జాతి, లింగ వివక్షతకు వ్యతిరేకంగా ప్రగతిశీల, వామపక్ష పార్టీలు, అభ్యుదయ సంఘాల ఆధ్వర్యంలో కొత్త బస్టాండ్ నుండి సద్దల చెరువు (మినీ ట్యాంక్ బండ్) బతకమ్మ సెంటర్ వరకు ప్రజా సమైక్యత ర్యాలీ, కాగడాల ప్రదర్శన నిర్వహించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ బ్రిటిష్ వారి నుండి భారతదేశ విముక్తి కోసం పోరాడిన యోధులు భగత్ సింగ్, రాజ్ గురు, సుఖదేవ్ అని అన్నారు. 23 సంవత్సరాల వయసులోనే దేశ స్వాతంత్రం కోసం ఉరికంబాన్ని ముద్దాడి బ్రిటిష్ వారిని గడగడ లాడించిన పోరాట యోధుడు భగత్ సింగ్ అని అన్నారు. భగత్ సింగ్ కలలు కన్నా సమాజం కోసం అందరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు. కేంద్రంలో అధికారంలో ఉన్న బిజెపి ప్రభుత్వం రోజుకు ఒకచోట మతోన్మాదాన్ని లేపుతూ దేశ ప్రజలను భయభ్రాంతులకు గురి చేస్తుందని అన్నారు. విద్యారంగంలోకి మూఢత్వాన్ని చేర్పించి దేశ చరిత్రను విచ్ఛిన్నం చేసేందుకుమోడీ ప్రభుత్వం కుట్ర పండుతుందని ఆవేదన వ్యక్తం చేశారు.

## మొదటి పేజీ తరువాయి...

### ఛేజ్ చేసి చంపుతున్నారు..
### స్కెచ్చేసి లేపేస్తున్నారు.. ఎందుకిలా..?

దాదాపుగా రెండేళ్లక్రితం తట్టి అన్నారం బార్‌లో జరిగిన చిన్న గొడవ ఈ హత్యకు దారితీసిందంటున్నారు. పురుషోత్తం బీర్ బాటిల్‌తో మహేష్‌పై దాడిచేశాడని, తర్వాత మహేష్ తన అనుచరులతో పురుషోత్తంపై దాడిచేశాడని ఆ ఘటనే ఈ హత్యకు దారితీసిందని అనుమానిస్తున్నారు. ఓ క్లినిక్ లో ఇద్దరు వ్యక్తులపై కత్తితో దాడి చేసిన కేసులో జైలుకెళ్లాడు మహేష్. ఈమధ్య బెయిల్‌పై రిలీజ్ అయ్యాడు.బొద్దు మహేష్ హత్య వెనుక కాంగ్రెస్ పార్టీ నాయకుడు చిలకా ఉపేందర్ రెడ్డి హస్తముందని ఆరోపిస్తున్నారు హతుడి బంధువులు. ఆరేడుమంది ఈ హత్యలో పాల్గొన్నారని ఆరోపిస్తున్నారు. పురుషోత్తం బావతో కలిసి ఉపేందర్‌రెడ్డి ఈ హత్యకు స్కెచ్ వేశారని ఆరోపిస్తున్నారు మహేష్ బంధువులు. నలుగురు నిందితులు పోలీసులకు లొంగిపోయినట్లు చెబుతున్నారు.మహేష్ హత్య కేవలం చిన్న వివాదాల కారణంగానే జరిగిందా, అంతకుమించి మరేదన్నా కారణం ఉందా అనేది పోలీసు ఎంక్వయిరీలో తేలబోతోంది. ఎల్బీనగర్ మర్డరే కాదు.. కొన్నేళ్లుగా తెలంగాణలో ఫ్యాక్షన్ తరహా హత్యలు జరుగుతున్నాయి. మంథని ప్రాంతంలో లాయర్ దంపతులు, ఖమ్మం జిల్లాలో తమ్మినేని కృష్ణయ్య కొన్నేళ్లక్రితం పట్టపగలు ఇలాగే హత్యకు గురయ్యారు. ఈమధ్యే జగిత్యాలలో జీవన్‌రెడ్డి అనుచరుడిని పగటిపూటే కారుతో ఢీకొట్టి కత్తులతో పొడిచి హతమార్చారు.వివాహేతర సంబంధంతో భార్య వేసిన మర్డర్ స్కెచ్‌కి వరంగల్ డాక్టర్ కూడా ఇలాగే బలయ్యారు. నడిరోడ్డుపై కారుని అటకాయించి మరీ డాక్టర్‌ని పొట్టనపెట్టుకున్నారు నిందితులు. జయశంకర్ భూపాలపల్లి జిల్లాలో ఓ సామాజిక కార్యకర్తను కూడా పక్కా ప్లాన్‌తో కత్తులు, గొడ్డళ్లతో దాడిచేసి అందరిముందే చంపేశారు. దాసారంబస్తీలో యువకుడి హత్యకు ప్రతీకారంగా ప్రగతినగర్ ఏరియాలో జరిగిన మర్డర్ కొన్నాళ్లక్రితం గ్యాంగ్‌వార్‌ని మరిపించింది. ఓల్డ్‌సిటీలోనైతే చిన్నచిన్న కారణాలతోనే రక్తం కళ్లజూస్తున్నారు. నిలువునా ప్రాణాలు తీస్తున్నారు.గోటితో పోయేదాన్ని కూడా గొడ్డలిదాకా తెస్తున్నారు. రాజీపడే అవకాశమున్న వివాదాలకు కూడా కత్తులు బయటికి తీస్తున్నారు. రోజుల తరబడి రెక్కీ చేస్తూ, అదనుచూసి వెంటాడి వేటాడుతున్నారు. కర్కశంగా హతమారుస్తూ ఫ్యాక్షన్ పగలను గుర్తుచేస్తున్నారు. ఇలాంటివాటిని కట్టడి చేయకపోతే వేటకొడవళ్ల వీరంగానికి అడ్డూఅదుపు ఉండదు.

### యూనిఫామ్స్ కుట్టే
### మహిళా టైలర్స్‌కు ప్రత్యేక శిక్షణ



**జన నిర్ణయం,పెద్దపల్లి జిల్లా కమాన్పూర్ దిక్రైంన్యూస్ :** ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న మహిళా శక్తి కార్యక్రమం లో భాగంగా మహిళా సంఘాల సభ్యులచే బడి పిల్లల యూనిఫార్మ్ కుట్టడం కోసం గౌరవ జిల్లా కలెక్టర్ గారు ప్రత్యేక చోరువ తో అదనపు నిధులతో జిల్లాలో గుర్తించబడిన 13 మండలాల మరియు అర్బన్ మహిళా సంఘాల సభ్యులకు శనివారం నుండి తేదీ (22/03/2025 -31/03/2025) వరకు సుల్తానాబాద్ మండల సమాఖ్య కార్యాలయం నందు ఓదెల శ్రీరాంపూర్ ఎలిగేడు జూలపల్లి సుల్తానాబాద్ రూరల్ అర్బన్ , కమాన్పూర్ శ్రీ ఆదివారహ టైలరింగ్ కో-ఆపరేటివ్ సొసైటీ నందు పెద్దపల్లి కమాన్పూర్ రామగిరి ముత్తారం మంథని రూరల్ అర్బన్ , ఎన్టీపీసీ, విక్టరీ ఫ్యాషన్ డిజైనర్ సంస్థ నందు వారి యొక్క శిక్షణ సంస్థ నందు అంతార్గం పాలకుర్తి ధర్మారం పెద్దపల్లి అర్బన్ రామగుండము అర్బన్ మండలాల వారికీ ట్రెయింగ్ ఇవ్వడం జరుగుతుంది ఈ సెంటర్ల లో జరుగుతున్న శిక్షణ కార్యక్రమం ను మేడం గారు పరిశీలించారు.

### కుక్కల తాకిడి.. అదుపు తప్పిన ఆటో

**పెద్దపెల్లి కమాన్పూర్ (ది క్రైం న్యూస్) :** ఈ రోజు కమాన్ పూర్ మండలం జూలపల్లి గ్రామానికి చెందిన గాయని అరుణ్ జూలపల్లి గ్రామం నుండి కమాన్ పూర్ పిల్లిపల్లె ఎల్లమ్మ గుడికి వస్తుండగా మార్గమధ్యంలో కే ఎన్ ఫంక్షన్ హాల్ సమీపంలో కుక్క అడ్డు రావడంతో ఆటో కెనాల్ లో బోల్తా పడడం జరిగింది కావున సమాచారం అందిన మేరకు మంథని డివిజన్ యూత్ కాంగ్రెస్ నాయకులు సభ స్థలానికి చేరుకొని పోలీసు వారికి సమాచారం ఇచ్చి గాయపడిన ఆటో డ్రైవర్ హాస్పిటల్ కి తరలించి అనంతరం అక్కడ ఆటో బోల్తా వద్ద స్థలాన్ని మరియు ఆటో పరిశీలించారు వారికి మనోధైర్యం ఇచ్చారు.



### ఇఫ్తార్ విందు
### ఒక పవిత్ర సమాగమం



**మొదటి పేజీ తరువాయి...**జరుగుతున్నది అలాగే ఏప్పటికీ మైనార్టీ సోదరులకు అందుబాటులో ఉంటూ వారి కష్ట సుఖాలు పాలుపంచుకుంటారని అన్నారు రాష్ట్ర మాజీ సిఎం కేసిఆర్ హయమంలో మైనార్టీ వర్గానికి ప్రతి ఒక్కరికి షాది ముబారక్ తో పాటు ప్రతి సంవత్సరం రంజాన్ మాసం నందు పేద మైనారిటీలకు దుస్తుల పంపిణీ చేశారు కానీ ఈనాడు ఈ ప్రభుత్వం పట్టించుకున్న దాఖలాలు లేవు కావున బిఆర్ఎస్ పార్టీ ఎప్పటికీ మైనార్టీలకు అండగా ఉంటామని తెలియజేశారు ఈకార్యక్రమంలో వరంగల్ తూర్పు నియోజకవర్గం మైనారిటీ సోదరులు మరియు మత పెద్దలు మాజీ ప్రజాప్రతినిధులు టిఆర్ఎస్ పార్టీ ముఖ్య నాయకులు యువజన నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు 20వ డివిజన్ మాజీ కార్పొరేటర్ భయ్యా స్వామి, జిల్లా అధ్యక్షుడు నహీమ్ , మసొద్దీన్,20వ డివిజన్ అధ్యక్షుడు మమ్మద్ ఇక్బాల్,సుబాన్ , 21వ డివిజన్ అధ్యక్షుడు జూపాక అనిల్ 19వ డివిజన్ అధ్యక్షుడు సిలువేరు పవన్, కొడారి రవి తూడి రవిందర్, కిరణ్ నాయక్ బాస్కర్, కిషోర్, హరిష్ ముస్లిం మైనార్టీ నాయకులు మత పెద్దలు బిఆర్ఎస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు

### రోడ్డు భద్రతపై అవగాహన కల్పించేందుకే
# ట్రాఫిక్ అవేర్ నెస్ కార్యక్రమాలు

**మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్**



**తిమ్మాపూర్ (ది క్రైం న్యూస్) :** కరీంనగర్ జిల్లా తిమ్మాపూర్ మండలకేంద్రంలోని రవాణా శాఖ కార్యాలయంలో ఏర్పాటు చేసిన చిల్డ్రన్ ట్రాఫిక్ అవేర్ నెస్ పార్కును ఆదివారం సాయంత్రం మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్, ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ ప్రారంభించారు.అనంతరం వివిధ పాఠశాలల విద్యార్థులకు ఏర్పాటు చేసిన ట్రాఫిక్ అవేర్ నెస్ కార్యక్రమంలో మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్ మాట్లాడుతూ..... కరీంనగర్ జిల్లాకు చెందిన మాజీ రవాణా శాఖ మంత్రి జువ్వాడి చొక్కా రావు స్మారక చిల్డ్రన్ ట్రాఫిక్ అవేర్ నెస్ పార్కును ఏర్పాటు చేసి జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు16 పాఠశాలల విద్యార్థులకు ట్రాఫిక్ అవేర్ నెస్ కార్యక్రమాలు నిర్వహించారన్నారు.భవిష్యత్తులో రోడ్డు ప్రమాదాల బారిన పడకుండా రోడ్డు భద్రతపై అవగాహన కల్పించేందుకు రోడ్డు రవాణాకు సంభందించిన ట్రాఫిక్ నియమ నిబంధనలపై అవగాహన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశామన్నారు.తెలంగాణలో 33జిల్లాలో రాబోయే రోజుల్లో మాన్యువల్ వెహికల్ టెస్టింగ్ లు జరుగకుండా డ్రైవింగ్ లైసెన్స్ పొందాలంటే తప్పకుండా పరిక్ష నిర్వహించే విధంగా ఇతర రాష్ట్రాల్లో అవలంభిస్తున్న పకడ్బందీ పద్ధతులను అనుసరించేలా చర్యలు తీసుకుంటామన్నారు.ట్రాఫిక్ సంభందించిన అవగాహన కలగాలని రాష్ట్ర వ్యాప్తంగా రవాణా శాఖ కార్యాలయాల్లో ఇలాంటి అవేర్ నెస్ పార్కులను ఏరాటు చేసి పిల్లలకు అవగాహన కార్యక్రమాన్ని ఏర్పాటు చేసే విధానంగా చర్యలు తీసుకున్నామని దీనికోసం రోడ్డు భద్రతా వారోత్సవాల పేరుతో కార్యక్రమాలు చేపట్టామన్నారు.అలాగే కాలపరిమితి చెల్లిన వాహనాలు కాలుష్యానికి కారణమవుతున్న నేపథ్యంలో స్కీం పాలసీ విదానంతో రాయితీ ద్వారా కొత్త వాహనం ఇచ్చే పద్దతి తెచ్చామని కాలుష్యాన్ని నివారించేందుకు దేశంలో ఎలక్ట్రిక్ వాహనం పాలసిని తెచ్చామని తెలంగాణకు పన్ను నష్టం జరిగినా కాలుష్యాన్ని నివారించ గలిగామని ప్రజలు రోడ్డు ప్రమాదాల బారిన పడవద్దనే ఉద్దేశంతోనే ఇలాంటి కార్యక్రమాలు ఏర్పాటు చేశామన్నారు. ట్రాఫిక్ సంబంధించిన నియమాలను అవగాహన చేసుకోవడమే కాకుండా పాటించాలని కోరారు.అనంతరం రవాణా శాఖ,రాపిడో అద్వర్యంలో జిల్లా కలెక్టర్ పర్యవేక్షణలో ఇంజనీరింగ్ చదువుతున్న మంత్రి పొన్నం, ఎమ్మెల్యే కవ్వంపల్లి, కలెక్టర్ పమేలా సత్పతి,సిపి గౌస్ ఆలం విద్యార్థులకు హెల్మెట్ లను బహుకరించారు. కార్యక్రమంలో రవాణా శాఖ రంగారెడ్డి జిల్లా అధికారి చంద్రశేఖర్, కరీంనగర్ జిల్లా అధికారి పురుషోత్తం,మోటార్ వెహికిల్ ఇన్స్పెక్టర్ లు రావాణా శాఖ కార్యాలయ సిబ్బంది కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు, మండల నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# పదేళ్ల బీఆర్ఎస్ పాలనలో నాణ్యతా లోపాలు

**-పుట్ట మధు వ్యాఖ్యలను తిప్పి కొట్టిన కాంగ్రెస్ పార్టీ నాయకులు**

**-పదేళ్లలో చేయని ప్రగతిని ఏడాదిన్నర లోనే సాధించాం**

**-మంథని నియోజకవర్గానికి మంత్రి శ్రీధర్ బాబుతో మహర్దశ**




**రామగిరి (ది క్రైం న్యూస్) :** పదేళ్ల బీఆర్ఎస్ పాలనలో నాణ్యతా లోపాలు, నిర్మాణ వైఫల్యాలు, కూలిన నిర్మాణాలు,నిధులు నీళ్లపాలు,సహజ సంపదను దోచుకొని అప్పుల తెలంగాణగా మార్చారు తప్పా అభివృద్ధి చేసింది శూన్యమని మంథని బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు తొట్ల తిరుపతి యాదవ్ ఆరోపించారు. రాష్ట్రంలో గత ప్రభుత్వం పదేళ్ల పాలనలో చేయని అభివృద్ధి పనులను తమ కాంగ్రెస్ ప్రభుత్వం ఏడాదిన్నర లోనే సాధించామని వెల్లడించారు. రామగిరి మండలం స్థానిక శ్రీపాద భవన్ ఐఎన్టీయూసి ఆఫీసులో పత్రిక సమావేశం నిర్వహించడం జరిగింది. మంథని బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు తోట్ల తిరుపతి యాదవ్, రామగిరి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు రోడ్డ బాపు,మంథని డివిజన్ యువజన కాంగ్రెస్ మాజీ అధ్యక్షులు బర్ల శ్రీనివాస్ మాట్లాడుతూ గత పదేళ్లుగా ఎన్నో లోపాలు వెలుగుచూశాయని నాణ్యతతో సంబంధం లేకుండా నిధులు వచ్చాయా, పనులు చేశామా, బిల్లులు తీసుకున్నామా అన్నట్టుగా సాగింది బీఆర్ఎస్ పాలన. వేలాది కోట్ల రూపాయల ప్రజాధనం పోసి చేసిన నిర్మాణాలు అనేకం నిర్మాణం సమయంలోనే కుప్పకూలిపోయి నాణ్యతలోని డొల్లతనాన్ని బయటపెట్టాయి. కానీ మంథని నియోజకవర్గాన్ని రాష్ట్రంలోనే అన్ని రంగాల్లో అగ్రపథంలో నిలపాలన్న దృఢ లక్ష్యంతో,ముందుచూపు ప్రణాళికలతో నియోజకవర్గ సమగ్ర అభివృద్ధికి మంత్రి శ్రీధర్ బాబు అభివృద్ధి చర్యలు చేతల్లో చేసి చూపిస్తున్నారని శ్రీధర్ బాబు అభివృద్ధి విషయంలో విమర్శిస్తే జనం చేతిలో గుణపాఠం తప్పదు అన్నారు.కానీ కొందరు మతిభ్రమించిన అవివేకమైన నిరక్షరాస్యులు వారి ఉనికి కోసం మంథని ప్రజలకు మాయమాటలతో మంథనికి ఎలాంటి అభివృద్ధి నిధులు రావట్లేదని మంత్రి శ్రీధర్ బాబు పై దుష్ప్రచారాలు చేయడమే విధిగా పెట్టుకున్నారని,వారి మాటలు మంథనిలో పట్టించుకునే వారు ఎవరు లేరని అన్నారు.రామగిరి మండలంలోని రామగిరి ఖిల్లా అభివృద్ధి విషయంలో నిధుల విషయంలో విమర్శించడం మధు అవివేకానికి నిదర్శనమని పది సంవత్సరాలు అధికారంలో ఉండి రామగిరి ఖిల్లా సంబంధించి అభివృద్ధి విషయంలో ఒక్కరోజు మాట్లాడని నిధులు ఇవ్వని అప్పటి బీఆర్ఎస్ అప్పటి ఎమ్మెల్యే పుట్ట మధు సమాధానం చెప్పాలి.కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే రామగిరి ఖిల్లా ను పర్యాటక కేంద్రంలో గత ప్రభుత్వంలో వారు అధికార దర్పంతో కమిషన్ల కాసులకు కక్కుర్తిపడి మేడలు కట్టుకోవడం అభివృద్ధి కాదని గుర్తు చేశారు.కాంగ్రెస్ పార్టీఅధికారంలోకి వచ్చిన వెంటనే రామగిరి ఖిల్లా కు జాతీయస్థాయిలో గుర్తింపు పర్యాటక అభివృద్ధి కి గతంలోనే ఐదు కోట్లు కేటాయింపు రామగిరి ఖిల్లా అభివృద్ధికి ప్రత్యేక చొరవ విదేశీ పర్యాటకులను ఆకర్షించేలా తెలంగాణలో తొలిసారిగా రోప్ వే పర్యటనకు అవకాశం అందులో ప్రతిపాదిత రోప్ వే లోరామగిరి ఖిల్లా కు అవకాశం కల్పించి అభివృద్ధికి కృషి చేశారు.కాళేశ్వరంలో కమిషన్లు నొక్కిన ఘనత,ఇసుక లారీలతో ఎంతోమంది ప్రాణాలను పొట్టన పెట్టుకొని వారి శవాలపై సైతం పేలాలు ఏరుకున్నట్లుగా వారి ప్రాణాలకు వెలగట్టి అందులో సైతం కాసులకు కక్కుర్తి పడిన నీవ్వు మంథనిలో జరుగుతున్న అభివృద్ధిని చూసి ఓర్వలేక మతిభ్రమించిన నీ మాటలు ఎవరు నమ్మబోరని మంథని ప్రజలెవరూ ఇంకా మర్చిపోలేదు.మంథని ప్రజల అభివృద్దే లక్ష్యంగా అహర్నిశలు కృషి చేస్తూ మంథనికి కేటాయించిన నిధుల గురించి చెబుతా వినుకో.. మతి భ్రమించిన మధుకర్ చిన్న కాళేశ్వరానికి 2000 కోట్లకు పైగా ,మంథని పట్టణం రింగురోడ్డుకు 130 కోట్లు, మంథని గోదావరి నదిపై వంతెన నిర్మాణానికి 120 కోట్లు, కాళేశ్వరంలో పర్యాటక అభివృద్ధికి 115 కోట్లు,మంథని గంగాపురి నుండి ఓడేడు వరకు 60 కోట్లతో డబుల్ రోడ్డు ,50 కోట్లతో మంథనిలో అండర్ గ్రౌండ్ డ్రైనేజీ పనులు,ఓడేడు బ్రిడ్జికి 41 కోట్లు, ఖమ్మంపల్లి నుండి ఓడేడు వరకు 30 కోట్లు ,5 కోట్లతో మాస్టర్ ప్లాన్ తో రామగిరికి పర్యాటక సిరి, ఎల్ మడుగు ఎకో పార్క్ అభివృద్ధికి 2 కోట్లు, గోదావరి నది తీరంలో గౌతమేశ్వర ఘాట్ తీరానికి 2 కోట్లు, ఇంకా ఇలాగే చెప్పుకుంటూ పోతే మంథనికే మంజూరైన సీసీ రోడ్లు అంతర్గత రోడ్లకు మంజూరైన నిధుల వరదల లెక్క చెప్తే నీ తల ఎక్కడ పెట్టుకుంటావ్ ఇంకా ఇలా చెప్పుకుంటూ పోతే ఎన్నో నిధులను అహర్నిశలు మంథని ప్రజల కోసం తీసుకువచ్చే శ్రీధర్ బాబు పై పిచ్చి మాటలు మాట్లాడితే మతిభ్రమించిన నిన్ను మంథని ప్రజలు మరో మారు ఓటుతో తప్పక బుద్ధి చెప్పి,మంథని నుండి ప్రజలే తరిమి కొడతారని హెచ్చరించారు.వీటన్నింటినీ మంత్రి శ్రీధర్ బాబు తీసుకువచ్చిన నిధులు అంటారా... మరి ఏమంటారు.ఇన్ని రోజులుగా నీకు మతి మాత్రమే భ్రమించి మందబుద్ధి గల మధు వని మంథని ప్రజలు అనుకున్నారు.కానీ ఇన్ని నిధులు కేటాయించిన మీకు కనబడకపోవడం తో ఇప్పటినుండి నీకు కళ్ళు కనిపించని కబోదివని కూడా అర్థమవుతుందని అన్నారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ టౌన్ అధ్యక్షులు కాటం సత్యం, ఉమ్మడి కమాన్పూర్ మండలం మాజీ ఎంపీపీలు కోరుకుప్పుల నీరజా-తులసి రామ్ గౌడ్, ఆరెల్లిదేవక్క- కొమురయ్య గౌడ్, మాజీ జెడ్పిటిసిలు ఎల్లె శశిరేఖ- రామ్మూర్తి,ఉమ్మడి ముత్తారం మండలం జడ్పిటిసి సభ్యులు మైదం భారతి -వరప్రసాద్, సీనియర్ నాయకులు వనం రామచంద్రరావు,మాజీ ఎంపీటీసీ కొప్పుల గణపతి, మాజీ సర్పంచ్ లు తీగల సమ్మయ్య, ఎరుకల బాబురావు, దేవునూరి రజిత- శ్రీనివాస్, రామగిరి బీసీ సెల్ మండల అధ్యక్షుడు బండారి సదానందం, రైతు సంఘం నాయకులు ఉడుత శంకర్, మచ్చ కుర్తి శ్రీనివాసు, యూత్ కాంగ్రెస్ నాయకులు మట్ట రాజ్ కుమార్, భోగే ప్రకాష్, మోత్కూరి నవీన్, బంక్ మల్లేష్, గుగులోతుల ప్రవీణ్, రాంనగర్ చక్రి, బంకు సంపత్, బూడిద రాజేందర్, బుజ్జన్న నాయకులు,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# పారాయణంలో పాల్గొన్న మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు







**రామగిరి (ది క్రైం న్యూస్) :** పెద్దపల్లి జిల్లా మంథనిలోని శివకిరణ్ గార్డెన్ లో సామూహిక భగవద్గీత పారాయణం కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర ఐటీ పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు వారు పాల్గొని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన స్వామీజీలను ఘనంగా సత్కరించారు. భగవద్గీతలోని మూడు అధ్యాయాలు భక్తులు పారాయణం చేశారు.ఈ కార్యక్రమానికి రాష్ట్రవ్యాప్తంగా వివిధ ప్రాంతాల నుంచి భక్తులు తరలివచ్చారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఐటీ పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ళ శ్రీధర్ బాబు పాల్గొని భగవద్గీత విశిష్టత గురించి వివరించారు.తనను కూడా మంథని లో భగవద్గీత పారాయణం గత కొన్ని సంవత్సరాలుగా చేస్తూ చాలామందితో చేపిస్తున్న పార్వతీ టీచర్ రోజు ఒక భగవద్గీత శ్లోకాన్ని పాటించాలని సూచించారని తప్పకుండా సమయం చూసుకొని భగవద్గీత శ్లోకాన్ని పటిస్తానని తెలిపారు. సామూహిక భగవద్గీత పారాయణం 5000 మందితో నిర్వహించిన సనాతన ధర్మ ప్రచార సమితికి వండర్ బుక్ ఆఫ్ రికార్డ్ లభించడంతో మంత్రి శ్రీధర్ బాబు జ్ఞాపిక, ప్రశంసా పత్రాన్ని సనాతన ధర్మ ప్రచార కమిటీ సభ్యులకు అందజేశారు.మంథనిలో క్రమం తప్పకుండా 665 రోజుల నుండి భగవద్గీత పారాయణం చేస్తున్నా వారిని శాలువాలతో సన్మానించి మెమెంటోలు అందజేశారు.

# రాజకీయ ప్రస్థానం కరీంనగరే అయిన చేసిందేమీ లేదు

**-మంత్రి**
**పొన్నం ప్రభాకర్ గౌడ్**



**తిమ్మాపూర్, (ది క్రైం న్యూస్) :** కరీంనగర్ జిల్లా తిమ్మాపూర్ మండలకేంద్రంలోని రవాణా శాఖ కార్యాలయంలో చిల్డ్రన్స్ ట్రాఫిక్ అవేర్నెస్ పార్కు ప్రారంభోత్సవానికి ముఖ్యఅతిథిగా వచ్చిన మంత్రి పొన్న ప్రభాకర్ గౌడ్ ను బిఆర్ఎస్ పార్టీ కాంగ్రెస్ ప్రభుత్వం పై చేస్తున్న నిందారోపణలపై విలేకరులు అడిగిన ప్రశ్నలకు మంత్రి పొన్నం ప్రభాకర్ స్పందిస్తూ.....2006 లో కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉన్నప్పటికీ తెలంగాణ నినాదాన్ని బతికించడం కోసం ఉప ఎన్నికల్లో ప్రజలు చంద్రశేఖర రావును గెలిపిస్తే గడియారం సాక్షిగా కెసిఆర్ తన చర్మం వలిచి చెప్పులు కుట్టించిన పర్వాలేదన్నాడని కరీంనగర్ చుట్టూ ఉన్న ప్రాంతాలకు మెడికల్ కాలేజీ లను ఏర్పాటు చేసి కరీంనగర్ కు ఎందుకు ఇవ్వలేదని ప్రశ్నించారు. రంగనాయక సాగర్, కొండపోచమ్మ సాగర్ మల్లన్న సాగర్ ఎందుకు పూర్తి చేయలేదో సమాధానం చెప్పాలని, కరీంనగర్ -రామగుండం 8లైన్ల రహదారిని ఎందుకు వేయలేదని శాతవాహన యూనివర్సిటీలో ఇంజనీరింగ్ కళాశాల ఏర్పాటు చేయాలని తీర్మానం చేసిన మీ హయాంలో ఎందుకు పెట్టలేదు అని ప్రశ్నించారు. కరీంనగర్ ను లండన్ న్యూయార్కుగా చేస్తామని చేయలే దని, భూ ఆక్రమణ కేసులో పోలీసులు వేధిస్తున్నారని ప్రజలు చెప్పుకున్న ఎందుకు స్పందించలేదని, భూము లను అక్రమంగా రిజిస్ట్రేషన్ చేసుకున్న వారు ఎవరైనా చర్యలు తీసుకోవాలని ప్రభుత్వం కోరినప్పటికీ ఆక్రమణ దారులకు మీరు మద్దతు ఇస్తున్నట్లా అంటూ కేటీఆర్ ను ప్రశ్నించారు. కెసిఆర్ రాజకీయ ప్రస్థానం కరీంనగర్ నుండే అయిన కరీంనగర్ కు కేసిఆర్ చేసిందేమీ లేదని రాష్ట్ర ఆర్థిక సంక్షోభానికి బిఆర్ఎస్ ప్రభుత్వమే ప్రధాన కారణమని ఆరోపించారు. పది సంవత్సరాల కాలంలో రాష్ట్రానికి ఏమి అభివృద్ధి చేశారో చెప్పకుండా విజయోత్సవాలు చేసుకోవడం ఏంటని గత బి ఆర్ ఎస్ పరిపాలన విధానంపై విమర్శలు చేశారు.

# దక్షిణాది గొంతు నులుముతున్న డీ లిమిటేషన్

ఈస్టిండియా పాలకులు భారతదేశాన్ని నాడు తమ వలస (బానిస) దేశంగా రూపొందించుకున్నారు. అంటే పాలిచ్చే పాడి ఆవుగా తమ గాటన కట్టేసుకున్నారు. భారతీయులనే లేగదూడల గొంతు తడుపుతూ కడవల కొద్దీ పాలు పితికి తమ దేశానికి కబళించుకువెళ్లారు. నేడు దక్షిణ భారతాన్ని తమ పాడి పశువుగా రూపొందించుకొని 'ఒక దేశం -ఒకే భాష -ఒకే జీఎస్టీ -ఒకే ఎన్నిక -ఒకే జాతీయ విద్యా విధానం -డీ లిమిటేషన్' అనే లింకుల గొలుసుతో నార్త్ ఇండియా పాలకులు తమ గాటన కట్టేసుకోబోతున్నారని వాపోతున్నారు దక్షిణ భారతీయులు.'జనాభాను నియంత్రించండి! దేశాభివృద్ధికి తోడ్పడండి!' అన్న నాటి కేంద్ర ప్రభుత్వ ఆదేశానుసారం, కుటుంబ నియంత్రణను పాటించటమే కాదు, గణనీయ ఆర్థికాభివృద్ధినీ సాధించాయి దక్షిణ భారత రాష్ట్రాలు. కానీ, అవిద్య, అంధ విశ్వాసాలలో కూరుకుపోయి, జనాభా నియంత్రణను పాటించని కారణంగా అత్యధిక జనాభాకు, పేదరికానికి నిలయాలయ్యాయి ఉత్తర భారత రాష్ట్రాలు.నేడు 'ఆదాయం కొద్దీ జీఎస్టీ-జనాభా కొద్దీ ఆదాయం పంపిణీ' అంటూ%ొ% 1.రూపాయి జీఎస్టీని అందిస్తున్న దక్షిణాది రాష్ట్రాలకు అందులోనుంచి సగటున 0-30 పైసలు విదిల్చుతున్నారు. అదే రూపాయినందిస్తున్న ఉత్తరాది రా ష్ట్రాలకు వారిచ్చిన రూపాయికి అదనంగా 3 రూపాయలు కలిపి, సగటున 4 రూపాయలు కట్టబెడుతున్నారు నార్తిండియా పాలకులు. టి కేంద్ర ప్రభుత్వ ఆదేశాన్ని పాటించినందుకు, దక్షిణాది రాష్ట్రాలకు వారు విధిస్తున్న కఠి న శిక్ష అని వాపోతున్నాయి దక్షిణ భారత రాష్ట్ర లు. 2.ఒకే జాతీయ విద్యావిధానం పేరిట, హిందీ భాషా సంస్కృతులతో దక్షిణాది భాషా సంస్కృతులపై దాడి పూనుకోవటం మరో శిక్ష. 3.తమ చేతి రిమోట్ లాంటి గవర్నర్ల నియామకం ద్వారా దక్షిణ భారత రాష్ట్ర ప్రభుత్వాలను శాసించటం, ఇంకో శిక్ష. 4.రేపో, మాపో 'డీ లిమిటేషన్' అంటే, జనాభా ప్రాతిపదికన 'ఎంపీ' సీట్ల పెంపు పేరిట, అధిక జనాభా గల ఉత్తరాది హిందీ రాష్ట్రాలలో భారీగా ఎంపీ సీట్లను పెంచుకొని, తద్వారా ఎ.దక్షిణ భారత ఎంపీలతో పనిలేకుండానే అధికారాన్ని చేయటం. బీ.దక్షిణ భారత గొంతును




పార్లమెంట్‌లో వినపడకుండా చేయటం. సీ.దక్షిణ భారతాన్ని అణచివేసే చట్టాలను, సంఖ్యాబలం, లేమితో వాటిని అడ్డుకోలేని బలహీన రాష్ట్రాలుగా రూపొందించి, దక్షిణ భారతాన్ని తమ పాడి పశువుగా రూపొందించుకోవాలనుకోవటం అతి పెద్ద శిక్ష.ఇప్పటికే 1.కడివెడు జీఎస్టీని ఇస్తున్న దక్షిణాది రాష్ట్రాలకు ముంతెడు విదిల్చటమే కాదు, 2.దక్షిణ భారత జల వనరులు, ఖనిజాల మీద వారి అజమాయిషీయే. 3.దక్షిణ భారత సాగర తీర భూములను ఖనిజాలను నార్తిండియా పాలకులు తెగనమ్ముకునే చట్టాలూ చేశారు. 4.ఇంకా దయనీయమేమంటే, గంపెడు ఆదాయాన్నిస్తున్న దక్షిణ భారత రైల్వే జోన్‌కు బుట్టెడు నిధులు విదిల్చి %-% బుట్టెడు ఆదాయాన్నిస్తున్న ఉత్తర భారత రైల్వే జోన్‌కు గంపెడు నిధులు కుమ్మరించటం. 5.అంతేకాదు, 'నవరత్న' హోదాను, ప్రపంచఖ్యాతిని పొంది, వేలాది ఎకరాలలో విశాఖ సాగరతీరాన విస్తరించి ఉన్న అతిపెద్ద ప్రభుత్వరంగ సంస్థ విశాఖ ఉక్కు కర్మాగారం, దానికి గనులు కేటాయించకుండా, ఉద్దేశపూర్వకంగా అప్పుల్లోకి నెట్టి, దాన్ని ఆశ్రిత కార్పొరేట్లకు కట్టబెట్టజూస్తున్న అడ్డుకోలేని, కనీసం ప్రశ్నించలేని అసహాయులను చేశారు దక్షిణ భారతీయులను.దేశ ఆర్థికాభివృద్ధిలో కీలక పాత్ర పోషిస్తున్నప్పటికీ, జనాభా నియంత్రణ వల్ల ఎంపీ సీట్లు తగ్గి నార్తిండియా పాలకులను కనీసం ప్రశ్నించలేని, బలహీన స్థితిలో ఉన్నాయి దక్షిణాది రాష్ట్రాలు. డీ లిమిటేషన్‌తో ఉనికినే కోల్పోయే ప్రమాదం ముంచుకొస్తుందన్న వాస్తవాన్ని గుర్తించి, దక్షిణాది రాష్ట్ర ప్రభుత్వాలను, ప్రజలను ముందుగానే హెచ్చరించిన దీర్ఘదర్శి తమిళనాడు సీఎం స్టాలిన్.డీలిమిటేషన్ ప్రమాదం స్టాలిన్ ఊహ కాదు, ఈపాటికే నార్తిండియా పాలకులు రూపొందించుకున్న ప్రణాళిక అది! ఇప్పుడున్న 543 ఎంపీలకు అదనంగా 300 ఎంపీలను, ఉత్తరాది హిందీ రాష్ట్రాలలోనే పెంచుకోవాలన్నది వారి ప్రణాళిక. 'దక్షిణాది రాష్ట్రాల ఎంపీ సీట్లు తగ్గవు' అన్న అమిత్ షా ప్రకటనకు అర్థం పెరగవు అనే కదా! 888 ఎంపీలు కూర్చునేంత సువిశాల పార్లమెంట్ భవన నిర్మాణం, వారి ముందస్తు ప్రణాళికకు నిలువెత్తు నిదర్శనం అంటున్నారు రాజకీయ పరిశీలకులు.దక్షిణ భారతాన్ని కాంగ్రెస్ వాళ్లు రబ్బరు సుత్తితో మోదితే బీజేపీ వారు ఇనుప సుత్తితో మోదుతున్నారు. ఈ విషయంలో రెండు పార్టీలకు గల తేడా అంతే. ఇప్పటి నార్తిండియా పాలకుల ఎత్తుగడలు, ఒకప్పటి ఈస్టిండియా వారి ఎత్తుగడలను గుర్తుకుతెస్తున్నాయంటూ వాపోతున్నారు దక్షిణ భారతీయులు.ఈస్టిండియా పాలకుల ఎత్తుగడలు: 1.హిందూ, ముస్లిం రాజ్యాల మధ్య మత విద్వేష వ్యాప్తి ద్వారా, మెజారిటీ హిందూ రాజుల సమీకరణతో ముస్లిం రాజులను హతమార్చి వారి రాజ్యాలనాక్రమించారు. 2.హిందూ రాజులలో ఒకరికి మద్దతిస్తూ మరొకరిని హతమార్చుతూ అంతిమంగా హిందూ రాజ్యాలనూ దురాక్రమించారు. 3.ఆంగ్లభాష నేర్చినవారికీ ప్రభుత్వోద్యోగాలనూ -పదవులనూ కట్టబెడుతూ తమ భాషా, సంస్కృతులను విస్తరింపజేసుకున్నారు. 4.భారతదేశ ఖనిజ సంపదను తమ కార్పొరేట్లకు కట్టబెట్టుకున్నారు. 5.తమను ప్రశ్నించే పత్రికలను నిషేధించి, తాము చెప్పింది రాసే మీడియాను ప్రోత్సహించారు. ఆ ఎత్తుగడలతోనే భారతదేశాన్ని 200 ఏండ్ల పాటు తమ పాడి పశువుగా వాడుకున్నారు.నేటి నార్తిండియా పాలకులు గూడ 1.'హిందూత్వ' నినాదంతో మెజారిటీ హిందూ ఓటర్ల సమీకరణతో అధికారాన్ని దక్కించుకున్నారు. 2.'కాంగ్రెస్ ముక్త భారత్' నినాదంతో ప్రాంతీయ పార్టీలతో చేతులు కలిపి, మరో ప్రాంతీయ పార్టీని నిర్వీర్యం చేయటం ద్వారా 'ప్రాంతీయ పార్టీల ముక్త భారత్' లక్ష్యంతో దూసుకువెళ్తున్నారు. 4.హిందీ నేర్చిన వారికి ప్రవేశ పరీక్షల ద్వారా కేంద్ర ప్రభుత్వోద్యోగాలు ఇస్తూ తమ భాషా సంస్కృతులను విస్తరింపజేసుకుంటున్నారు. 5.తమను నిలదీసే మీడియాను, జర్నలిస్టులను అణచివేస్తూ, తమను ఆకాశానికెత్తే మీడియాను ప్రోత్సహిస్తున్నారు.అందుకే, నాటి ఈస్టిండియా పాలకుల లాగే నేటి నార్తిండియా పాలకులు గూడ దక్షిణ భారతాన్ని తమ పాడి పశువుగా చేసుకుంటారన్న భయాందోళనలో మునిగి తేలుతున్నారు దక్షిణ భారతీయులు. అందుకే కాంగ్రెస్, బీజేపీల నార్తిండియా పాలకులారా..ఇప్పటికైనా దయచేసి మీ విధానాలను మార్చుకొని, దక్షిణ భారతీయుల భయాన్ని తొలగించండి. ముఖంగా 'డీ లిమిటేషన్ ప్రక్రియను' జనాభా ప్రాతిపదికన కాకుండా, ప్రతి రాష్ట్రానికి మినిమం 20 ఎంపీలు మాగ్జిమమ్ 50 ఎంపీలుండేలా, అఖిల పక్షాల ఆమోదంతో రాజ్యాంగాన్ని సవరించండి.

తద్వారా, ప్రతి రాష్ట్రానికీ మేము భారతదేశ భాగస్వాములమేనన్న భరోసాను కల్పించండి. అలా జాతీయ సమైక్యతను కాపాడండి, లేకుంటే.. పాక్ పాలకుల నిరంకుశ, అణచివేత, దోపిడీ విధానాలకు విసిగి నాడు బంగ్లాదేశ్ విడిపోయింది. ఐనా సరే, పాక్ పాలకులు తమ విధానాలను మార్చుకోని కారణంగా నేడు 'బలూచిస్థాన్' విడిపోయేందుకు ఉద్యమించింది. పాక్ పరిణామాలను చూసైనా నార్తిండియా పాలకులు, తమ విధానాలను మార్చుకుంటారని, ఇటు దక్షిణ భారత, అటు ఈశాన్య రాష్ట్రాల ఉద్యమాలకు బీజాలు పడకుండా, భారత జాతీయ సమైక్యతను కాపాడుతారని దేశ ప్రజలు ఆకాంక్షిస్తున్నారు.

-పాతూరి వెంకటేశ్వరరావు
-98490 81889

# వీర కిశోరాలకు విప్లవ జోహార్లు

మిత్రులారా! ఈ రోజు భారతదేశ చరిత్రలో ఒక మరచిపోలేని చీకటి రోజు. నవ్వుతూ ఉరికంబాన్ని ఎక్కి ఉరి తాడును ముద్దాడి అమరులైన ముగ్గురు నూనుగు మీసాల విప్లవ వీరుల 94 వ వర్ధంతి రోజు. నిన్ననే నా యూట్యూబ్ లో ఒక వీడియో చేయాలను కున్నాను. కానీ ఆ వీర కిశోరాలను తలుచు కుంటే, ఆ చరిత్ర చదువుతుంటే కన్నీరు ఆగటం లేదు. నా శరీరం అంతా కంపించి పోయింది. ఆ వీరులను తలుచుకుంటుంటే మనసంతా కకావికల మవుతుంది.అందుకే వీడియో చేయలేక పోయాను. నా మిత్రుడు రేఖా చంద్రశేఖర రావు ఒక చిన్న వ్యాసమైనా రాయమని మెసేజ్ పెట్టాడు. రాయలేక పోతే ఈ వీరులపై గతంలో నేను రాసిన వ్యాసాన్ని అయినా తిరిగి పోస్ట్ చేయమని ఫోన్ లో చెప్పాడు. నేడు దేశం అత్యంత క్లిష్ట పరిస్థితులలో ఉంది. భగత్ సింగ్ కలలుగన్న రాజ్యం రాకపోగా ఆయన ఆశయాలకు లక్ష్యాలకు అడుగడుగున తూట్లు పొడుస్తూన్న వారే ఆయనను తమ వాడని పోగుడుతున్నారు. దెయ్యాలు వేదాలు వల్లిస్తున్నాయి. సైతానులు సోత్రాలు చదువుతున్నాయి అందుకే ఈ చిన్న వ్యాసం.

తెల్లవాడు నిన్ను నాడు టెర్రరిస్టు అన్నాడు-నల్లవాడు నిన్ను నేడు నక్సలైట్ అంటుండు నిన్నగాక మొన్న ఢిల్లీలో అధికారంలోకి వచ్చి ఢిల్లీ ముఖ్యమంత్రి ఆఫీస్ లో ఉన్న భగత్ సింగ్ అంబేద్కర్ ఫోటోలు తొలగించిన శక్తులే ఈరోజు తామూ భగత్ సింగ్ వారసులమంటున్నారు.భగత్ సింగ్, సుఖదేవ్, రాజ్‌గురు ల ఫోటోలకు దండలేసి దండం పెడుతున్నారు. కులాన్ని, మతాన్ని పెంచి పోషిస్తూ, ప్రజలను విడదీస్తూ మతోన్మాదాన్ని పెంచుతున్న ఈ శక్తులే నిజమైన దేశ భక్తులుగా ప్రకటించుకుంటున్నాయి. భగత్ సింగ్ పేరు చెప్పటానికి కూడా అర్హత లేని వారు భగత్ సింగ్ అమర్ హై అంటున్నారు. ప్రజల కోసం, దేశం కోసం, దోపిడి పీడనలు లేని రాజ్యం కోసం పోరాడుతున్న సాధారణ ప్రజలను టెర్రరిస్టులు అనే పేరుతో నాడు తెల్ల దొరల మాదిరి నేడు నల్ల దొరలు హత్యలు చేస్తున్నారు. ఈనాటి ప్రభుత్వాలు నాటి విప్లవ కారులకు జోహార్లు అర్పిస్తూ నేటి విప్లవ కారులను ఎన్‌కౌంటర్‌లు చేస్తున్నారు. ఇదే దేశభక్తి అంటున్నారు. అందుకే ఏ నినాదం వెనుక ఏ విధానం ఉంటుందో తెలుసుకోనంత కాలం ప్రజలు మోస పోతూనే ఉంటారు.

**భగత్ సింగ్ టెర్రరిస్టా**

భగత్‌సింగ్,రాజ్‌గురు,సుఖదేవ్ లు పార్లమెంటులో బాంబు వేసిన మాట నిజం. అందుకే కొంతమంది భగత్ సింగ్‌ను టెర్రరిస్ట్ అంటారు. కానీ భగత్ సింగ్ ఏమన్నాడో చూడండి."పైకి నేను టెర్రరిస్ట్ గా వ్యవహరించినట్లు కనిపిస్తాను. కానీ నేను టెర్రరిస్ట్ ను కాను.....నిర్దిష్ట భావాలు కలిగిన విప్లవ కారున్ని. నేను..... బాంబులు విసరడం అన్నది నిరుపయోగమే కాకుండా కొన్ని కొన్ని సందర్భాలలో హానికరం కూడా..... పార్టీ రాజకీయ కార్యక్రమ నిర్వహణకు అది అండగా ఉండాలి. అది స్వతంత్రంగా వ్యవహరించరాదు."

విప్లవం అంటే ఏమిటి?

1929 మే 7వ తేదీన భగత్ సింగ్, బటకేశ్వర్ దత్తులు కోర్టు హాల్లోకి ప్రవేశిస్తూ ,"విప్లవం వర్ధిల్లాలి" "కార్మిక వర్గం వర్ధిల్లాలి", "సామ్రాజ్యవాదం నశించాలి" అంటూ నినాదాలు చేశారు." విప్లవం అంటే హింసాత్మకంగానే ఉండ నక్కర్లేదు వ్యక్తిగత కక్షలకు కార్పాన్యాలకు స్థానం ఉండాల్సిన అవసరం కూడా లేదు. విప్లవం అంటే బాంబుల పట్ల, తుపాకుల పట్ల వెర్రి కాదు. మా అభిప్రాయం ప్రకారం అధర్మం పై ఆధారపడిన వ్యవస్థను మార్చేదే విప్లవం" అని కోర్టులో ప్రకటించారు.

దేవుడు పై భగత్ సింగ్

మీరు భగవంతుడిని సర్వశక్తి సంపన్నుడని చెబుతున్నారు. మరి ఆ దేవుడు సర్వ శక్తివంతుడై ఉండి కూడా అన్యాయం, అత్యాచారం, ఆకలి, పేదరికం, దోపిడీ, అసమానత్వం, బానిసత్వం, రోగాలు, యుద్ధాలు మొదలగు వాటిని ఎందుకు అంతం చేయడు ? అని ప్రశ్నిస్తాడు. మాయ, మిధ్య, తలరాత, భగవంతుడు ఇవన్నీ పాలక వర్గానికి చెందిన దోపిడి దారులు సామాన్య ప్రజలను మోసం చేయడానికి ఉపయోగించే విషపు భావాలు తప్ప వేరు కాదు అని భగత్ సింగ్ చెప్తాడు.

**మతం పై భగత్ సింగ్**

" ప్రపంచంలో ఇప్పటివరకు మతాధికారులు మతాల పేరట కొనసాగించినంత రక్తపాతం వేరే ఏ విషయంలోనూ సంభవించలేదు. నిజం చెప్పాలంటే మతాలు ఈ ఆనందాయకమైన ప్రపంచాన్ని ధ్వంసం చేశాయి. మనిషిని మనిషిని వేరు చేసే మతం, ప్రేమకు బదులుగా ఒకరు మరొకరిని ద్వేషించడం నేర్పే మతం, మూఢ విశ్వాసాలను ప్రోత్సహించి ప్రజల మానసి కోన్నతిని అడ్డుకునే మతం, ఆలోచనా విధానాన్ని సంకుచిత పరిచే మతం, ఎన్నటికీ నా మతం కానేరదు. మనిషిని ఒక్కొక్క అడుగు సుఖవంతుని చేసే సిద్ధాంతం, సమృద్ధి సౌభాతృత్వం మార్గంలో అతడిని తీసుకుపోయే సిద్ధాంతమే నా సిద్ధాంతం అంటాడు భగత్ సింగ్.



**ఉరి కంభం ఎక్కే ముందు**

23 మార్చి 1931 భగత్ సింగ్, రాజ్‌గురు, సుఖ్‌దేవ్ లకు ఆఖరి రోజు. జైలు వార్డెన్ చాతర్ సింగ్ వచ్చి ప్రార్థన చేసుకోమని తన చేతిలో ఉన్న పవిత్ర గ్రంధాన్ని అందించ బోయాడు. అందుకు భగత్ సింగ్ సున్నితంగా తిరస్కరిస్తూ "తాను నాస్తికుడుగా బతికానని, ఈ చివరి రోజు కూడా అలాగే ఉంటానని చెప్పాడు" సాయంత్రం ఏడు గంటల సమయంలో ఉరి దగ్గరికి తీసుకువెళ్లేందుకు జైలు అధికారి అతని దగ్గరికి వచ్చాడు. అప్పటికి లెనిన్ జీవిత చరిత్ర పుస్తకం చదవడం పూర్తి కాలేదు. అప్పుడు ఒక్క నిమిషం ఉండండి. "ఒక విప్లవకారుడు మరో విప్లవ కారుడుని కలుసుకుంటున్నాడు". అని అన్నాడు భగత్ సింగ్.

ఉరికంబం ఎక్కడానికి ముందు భగత్ సింగ్ అక్కడున్న ఒక ఆంగ్ల మెజిస్ట్రేట్ ను చూసి "మెజిస్ట్రేట్ సార్ ! మీరు నిజంగా చాలా అదృష్టవంతులు. ఒక భారతీయ విప్లవకారుడు తన మహత్తరమైన లక్ష్యసాధన కోసం నవ్వుతూ ఎలా ప్రాణాలర్పిస్తున్నాడో చూసే అవకాశం మీకు దొరికింది అని చెప్పాడు"

చివరిగా "సామ్రాజ్యవాదం నశించాలి" "విప్లవం వర్ధిల్లాలి" అంటూ ఉరికంభం ఎక్కి ఆ ముగ్గురు వీర కిశోరాలు అమరులయ్యారు. "మాతృభూమి పట్ల మాకున్న ప్రేమ మా మరణాంతరం కూడా మా హృదయాన్ని వదిలి పోదు. దాని సువాసన మా బూడిదలో సైతం ఉంటుందని" ఆ వీరులు ప్రకటించారు.

**మిత్రులారా!**

ఆ వీరులు కలలుగన్న స్వేచ్ఛ, సమానత్వం, సౌభాతృత్వం ఇంకా మనకు రాలేదు. సామ్రాజ్యవాదుల,పెట్టుబడి దారి కార్పొరేట్ శక్తుల గుప్పిట్లో భారతదేశం దోపిడికి గురి చేయబడుతుంది.దోపిడి వర్గాలకు వత్తాసు పలుకుతున్న పాలకవర్గాలు కుహనా దేశభక్తి, దేవుడు, మతము, కులము, ఆచారాలు, కట్టుబాట్ల పేరుతో ప్రజలను విడదీసి ఉన్మాదాన్ని పెంచి పోషిస్తున్నారు.

-జోహార్ అమరవీరులకు!
సాధిద్దాం అమరవీరుల ఆశయాలను!!
బొజ్జ బిక్షమయ్య

# వసంతం మళ్లీ చిగురిస్తుంది

**వసంతం మళ్లీ చిగురిస్తుంది**

అవని నీకు సకల సంపదలను ఇస్తుంది గాలి చల్లని అమ్మ చేతి స్పర్శల నిన్ను తాకుతుంది. మీరు నీలోని సర్వ కాలుష్యాలను కడిగి నిన్ను మనిషిగా పరిశుభ్రపరుస్తుంది పండించిన ఈ పంట పల సాయం నీకు శక్తిని ఇచ్చి చైతన్య పరుస్తుంది .ఈ ప్రకృతి అంతా నీ కక్కరకొచ్చే ఎన్ని సంపదలను సృష్టించి నీ చేతిలో పెడుతుంది .ఈ చెట్లు ఈ అరణ్యాలు ఎంత రక్షణ కళాశాలు ఈ చెట్లు ఒకనాడు నీకు దాచుకోవడానికి తోడ్పడిన రక్షణ వస్త్రాలు నేడు నాగవికుడవై మనిషిగా మనిషిగా మసల్లడం నేర్చుకున్నావు. బట్ట కట్టడం చక్కటి మాట మాట్లాడడం పదిమందికి



సందేశం అందించే వ్యక్తిగా మారడం నేడు మనిషి మారిపోయి సర్వ శక్తులను కైవసం చేసుకున్న ప్రకృతి తన రహస్య పరిధిలో ఎన్నో దాచుకుంది. ప్రకృతిపై విజయ పతాకాల ఎన్ని ఎగరవేసిన మనిషి సాధించాల్సినవి ఇంకా ఎన్నో ఉన్నాయని నిరంతరం తనకు గుర్తు చేస్తూ ఉంది మానవ ఘనవిజయాలు ఎప్పటికీ ఇంకా మిగిలే ఉన్నాయి అందుకే వసంతం హేమంతం శిశిరం వరుసరులతో ఆరు ఋతువులతో అవగాహన పెంచుకొని ఎండ వాన చలికాలాలతో కాలం తన ప్రయాణం సాగిస్తూనే ఉంది మానవుని యొక్క జాగ్రత్త చర్యలను అందిస్తూనే ఉండు హెచ్చరికలు చేస్తూనే ఉంది....

-డాక్టర్ అంజనాశ్రీ
ఖమ్మం బోనగిరి కోట 7702537453

## ప్రభుత్వేతర సంస్థల సహకారంతో

# యువతకు ఉపాధి అవకాశాలు కల్పిస్తా





**హనుమకొండ (ది క్రైం న్యూస్):** హనుమకొండ జిల్లా నిరుద్యోగ యువతి,యువకులకు ఉపాధి అవకాశాలు కల్పించేందుకు ప్రత్యేకంగా కృషి చేస్తానని వరంగల్ పశ్చిమ నియోజకవర్గ శాసన సభ్యులు నాయిని రాజేందర్ రెడ్డి అన్నారు.ఆదివారం రోజున హనుమకొండ వాగ్దేవి కాలేజ్ ఆవరణలో "నాయిని విశాల్ రెడ్డి ట్రస్ట్ "ఆధ్వర్యంలో ప్రముఖ దిగ్గజ సంస్థ ఫాక్స్ కాన్ నేతృత్వంలో నిర్వహించిన మెగా జాబ్ మేళాను ముఖ్య అతిథులుగా పాల్గొని ప్రారంభించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే నాయిని మాట్లాడుతూ మహిళలకు ప్రజా ప్రభుత్వంలో పెద్దపీట వేయడం జరిగిందని,ప్రభుత్వం ఏర్పడిన తరువాత ప్రభుత్వం ఉద్యోగాలు భర్తీ చేస్తుందన్నారు.కొత్త ఉద్యోగాల కల్పనకు ప్రవేశ పరీక్షలు నిర్వహిస్తుందని వెల్లడించారు.ప్రభుత్వేతర ఉద్యోగాల భర్తీకి స్థానిక యువతకు ఉద్యోగ కల్పన అవకాశాలు కల్పించేందుకు విశాల్ రెడ్డి ట్రస్ట్ ద్వారా నాన్ ఐటీ ఉద్యోగాల భర్తీకి హైదరాబాద్ లోని ప్రముఖ మ్యానుఫ్యాక్చర్ సంస్థతో మొదలు మహిళా నిరుద్యోగ యువతులకు ఉపాధి కల్పన లక్ష్యంగా ఈ కార్యక్రమం చేపట్టామని తెలిపారు.రానున్న రోజుల్లో ఐటీ, ఫార్మా, ఎలక్ట్రానిక్స్ రంగాల్లో ఉపాధి అవకాశాల కల్పనపై దృష్టి సారించి ప్రముఖ కంపెనీలతో జాబ్ మేళలను ఏర్పాటు చేస్తామని ఎమ్మెల్యే తెలిపారు.హనుమకొండలోని యువతులకు మొదటగా ఈ కార్యక్రమం నిర్వహించేందుకు ప్రత్యేక ప్రణాళిక రూపొందించిన డాక్టర్ నాయిని గోదారెడ్డి విష్ణువర్ధన్ రెడ్డి, బృందాన్ని ఎమ్మెల్యే నాయిని అభినందించారు.వరంగల్ పరిసర ప్రాంతాల యువతులకుఉద్యోగ అవకాశాలు కల్పించడం కోసం ముందుకు వచ్చిన ఫాక్స్ కాన్ సంస్థ ప్రతినిధి బృందాన్ని ప్రత్యేకంగా హనుమకొండ,వరంగల్ జిల్లా నిరుద్యోగుల తరపున శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ జాబ్ మేళా ద్వారా ఉద్యోగ కల్పనలు జరగాలని ఎమ్మెల్యే నాయిని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో ఫాక్స్కన్ సంస్థ ప్రతినిధి ఆనందం కుమార్,పరమేష్,పార్వతి వాగ్దేవి కాలేజ్ అధినేత దేవేందర్ రెడ్డి, యువతులు పాల్గొన్నారు.

# కొండంత త్యాగాన్ని కౌగిలించుకుందాం

(కామ్రేడ్ భగత్ సింగ్, రాజ్ గురు సుఖదేవ్‌ల వర్ధంతి సందర్భంగా)
బండారు రమేష్, ఖమ్మం

ఉన్మాదం మీసం మెలి తిప్పి
పాలన కొనసాగిస్తున్న వేళ
ఒళ్ళు మరిచి అహంకారం
అధికారం చెలాయిస్తున్న వేళ

పొద్దు పొడుస్తున్న ప్రశ్నలను
వెంటాడి మరీ నిశీధి మింగేస్తున్న
వేళ
నడి వీధిలో సహనం దహనమయ్యి
హననం పురుడు పోసుకుంటున్న
వేళ

మనల్ని నడిపిస్తున్న చైతన్యాన్ని
మళ్ళొక్కమారు స్మరించుకుందాం
....!
పాతికేళ్ళయినా నిండకుండానే
ఒరిగిపోయి...త్యాగ శిఖరాన
వెలిగిపోతున్న క్రాంతి జ్యోతిని
దర్శించుకుందాం....!!

అమ్మడం కొనడం తప్ప
కలవడాన్ని....కలిసి అడగడాన్ని
నిషేధించిన వేళ
నీరు...కన్నీరు...జాతి వనరు
కార్పొరేటు ఇంట పన్నీరుగ
మారుతున్న వేళ

బేడీలు ఈడీలు....కేడీలకు
ఆయుధాలవుతున్న వేళ
వలలు విసరడాలు..వెలలు
కట్టడాలు
రాజకీయ విలువలై వెలిగి పోతున్న
వేళ

మాట మూగబోతున్న వేళ
పాట ఆగమైపోతున్న వేళ
పెచ్చులూడుతున్న జైలు గోడల
సందుల్లో
'ప్రశ్న' బంధీ అవుతున్న వేళ
ఉచ్చు బిగుసుకుంటున్న ఉరి తాడు
కొసల్లో
'నిరసన' చావుకు దగ్గరవుతున్న
వేళ
మళ్ళొక్కమారు ఈ వేళ
షహీద్ భగత్ స్మరణతో...
కొండంత త్యాగాన్ని
కౌగిలించుకుందాం
ఆరిపోతున్న ఆశల్ని
వెలిగించుకుందాం
విర్రవీగుతున్న మత ఛాందసానికి
కర్రు కాల్చి వాత పెడదాం

-బండారు రమేష్, ఖమ్మం.

## ఆర్టీసీ కార్మికుల సమస్యలను

# అసెంబ్లీలో ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లాలి

## జగదీశ్ రెడ్డికి వినతిపత్రం అందజేసిన ఆర్టీసీ జేఏసీ నాయకులు



**సూర్యాపేట టౌన్, మార్చి 23 (ది క్రైం న్యూస్):** ఆర్టీసీ ఉద్యోగులు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించే విధంగా అసెంబ్లీలో ప్రస్తావించి ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లాలని కోరుతూ మాజీ మంత్రి సూర్యాపేట ఎమ్మెల్యే జగదీష్ రెడ్డికి జిల్లా కేంద్రంలో ఆదివారం క్యాంపు కార్యాలయంలో ఆర్టీసీ జేఏసీ నాయకులు సుంకరి శ్రీనివాస్ ఆధ్వర్యంలో వినతి పత్రం అందజేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ టిజి ఆర్టీసీని ప్రభుత్వంలో విలీనం చేసి ఆర్టీసీ ఉద్యోగులను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలని కోరారు. రద్దు చేసిన ట్రేడ్ యూనియన్ లను పునరుద్ధరించాలని, ఆర్టీసీ ఉద్యోగుల 2017 వేతన సవరణ బకాయి బిల్లును చెల్లించాలని, ఖాళీ గా ఉన్న ఉద్యోగాలను భర్తీ చేయాలని,ఉద్యోగుల పని భారాన్ని తగ్గించాలని తెలిపారు.జి.ఏకాంబ్రం, బెల్లి నరసయ్య, జక్కుల వెంకటేశ్వర్లు, జీ.వెంకన్న, పాల్గొన్నారు.

# ప్రకృతి మనకు నేర్పుతున్న పాఠాలు

అవని నీకు సకల సంపదలను ఇస్తుంది గాలి చల్లని అమ్మ చేతి స్పర్శల నిన్ను తాకుతుంది మీరు నీలోని సర్వ కాలుష్యాలను కడిగి నిన్ను మనిషిగా పరిశుభ్రపరుస్తుంది పండించిన ఈ పంట పల సాయం నీకు శక్తిని ఇచ్చి చైతన్య పరుస్తుంది ఈ ప్రకృతి అంతా నీ కక్కరకొచ్చే ఎన్ని సంపదలను సృష్టించి నీ చేతిలో పెడుతుంది ఈ చెట్లు ఈ అరణ్యాలు ఎంత రక్షణ కళాశాలు ఈ చెట్లు ఒకనాడు నీకు దాచుకోవడానికి తోడ్పడిన రక్షణ వస్త్రాలు నేడు నాగవికుడవై మనిషిగా మనిషిగా మసల్లడం నేర్చుకున్నావు. బట్ట కట్టడం చక్కటి మాట మాట్లాడడం పదిమందికి సందేశం అందించే వ్యక్తిగా మారడం నేడు మనిషి మారిపోయి సర్వ శక్తులను కైవసం చేసుకున్న ప్రకృతి తన రహస్య పరిధిలో ఎన్నో దాచుకుంది. ప్రకృతిపై విజయ పతాకాల ఎన్ని ఎగరవేసిన మనిషి సాధించాల్సినవి ఇంకా ఎన్నో ఉన్నాయని నిరంతరం తనకు గుర్తు చేస్తూ ఉంది మానవ ఘనవిజయాలు



ఎప్పటికీ ఇంకా మిగిలే ఉన్నాయి .అందుకే వసంతం హేమంతం శిశిరం వరుసరులతో ఆరు ఋతువులతో అవగాహన పెంచుకొని ఎండ వాన చలికాలాలతో కాలం తన ప్రయాణం సాగిస్తూనే ఉంది మానవుని యొక్క జాగ్రత్త చర్యలను అందిస్తూనే ఉండు హెచ్చరికలు చేస్తూనే ఉంది.

-డాక్టర్ అంజనాశ్రీ
ఖమ్మం బోనగిరి కోట 7702537453

# సంపాదకీయం

## దక్షిణాధిపత్య రాజకీయం!

దక్షిణ రాష్ట్రాల్లో పాగా వేయలన్నది బిజెపి ఆశ..దాన్ని డ్డుకోవాలన్నది డిఎంకె తదిర ప్రాంతీయ పార్టీల వ్యూహం. అందుకే తొలుత హిందీ వ్యతిరేకతతో మొదలైన యుద్ధం ఇప్పుడు డీ లిమిటేషన్ వ్యవహారం తెరపైరకి తెచ్చారు. నిజానికి డీ లిమిటేషన్ వల్ల ప్రజలకు ఒరిగేదేమీ లేదు. అయితే రాజకీయం కనుక రచ్చ చేయాలన్నదే రాకీయ పార్టీల లక్ష్యం. మొన్న పార్లమెంట్ ఎన్నిల్లో బిజెపి కోరుకున్న 400 మార్కును దాటలేక పోయారు. దీంతో కొత్త వ్యూహాలను అమలు చేసేందుకు సిద్దం అవుతారని అందరికీ తెలుసు. బిజెపిని అధికారం నుంచి తొలగించకుండా పక్కాగా ప్లాన్ చేయడమెలా అన్నది మోడీ ద్వయానికి బాగా తెలుసు. అందుకే వారు దక్షిణాది వ్యూహాన్ని అమలు చేస్తున్నారు. ఉత్తరాదిలో రాముడు రక్షిస్తాడన్న ధీమా వచ్చేసింది. రామనామం ఉత్తరాదిలో ఊపేస్తోంది. అనన్య సాధ్యమైన అయోధ్య సాకారం అయ్యింది. దీంతో ఉత్తరాదిలో బిజెపికి తిరుగులేదన్న విధంగా పరిస్థితులు ఉన్నాయి. కానీ దక్షిణాది పరిస్థితి వేరు. కర్నాటక కూడా చేజారిపోయింది. తెలంగాణలో వచ్చిన అవకాశాన్ని చేజేతులా జారవిడుచుకున్నారు. తెలంగాణలో 17 సీట్ల కోసం పోటీపడి 8సీట్లు సాధించారు. ఇదే తరహాలో మిగతా రాష్ట్రాల్లోనూ గెలవాల్సి ఉంది. ఒడిషాలో అధికారం చేపట్టారు. అందుకే తమిళనాడు, కర్నాటక, కేరళ, తెలంగాణల్లో పట్టు సాధించేంవదుకు వ్యూహాత్మకంగా అడుగులు వేస్తున్నారు. దక్షిణాదిని గుప్పిట పెట్టుకోవాలని పట్టుదలగా ఉన్నారని కనిపిస్తోంది. తాజాగా కాంగ్రెస్ ఎంపి శశిథరూర్ దారికొచ్చారు. మోడీని, ఆయన విదేశాంగ విధానాన్ని సమర్థిస్తున్నారు. ఇలా కొందరు నేతలతో బిజెపిని పొగిడించుకోవడం కూడా ఓ ఎత్తుగడే. తమిళనాట అన్నాడిఎంకె దూరమైనా చిన్నాచితక పార్టీలతో జతకట్టారు. గవర్నర్‌గా ఉన్న తమిళసై మళ్లీ రాజకీయ అరంగేట్రం చేసినా ఫలితం దక్కలేదు. అయితే అన్నామలై అక్కడ గట్టిగానే పోరాడుతున్నారు. బిజెపిని ముందునుంచి ప్రజలు ఉత్తరాది పార్టీగానే గుర్తిస్తూ వచ్చారు. అయితే దానిని తిరగరాస్తూ కర్నాటకలో కాలుమోపారు. కానీ స్థానిక నాయకత్వం నిర్లక్ష్యం, అవినీతి కారణంగా గత అసెంబ్లీ మూల్యం చెల్లించుకోక తప్పలేదు. బిజెపి జాతీయవాదానికి దేశవ్యాప్త ఆమోదం కోసం యత్నిస్తోంది. భారతదేశంలో బిజెపి అంతటా విస్తరించిందని చెప్పుకోవడం కూడా అవసరం. అందుకే విజయం కోసం భారతీయ జనతాపార్టీ తీవ్రంగా యత్నిస్తోంది. గత పదేళ్ల బిజెపి పాలనా కాలం తీసుకుంటే అన్ని రాష్ట్రాల్లో విస్తరించేందుకు చేయని ప్రయత్నం లేదు. కేవలం నినాదాలకే పరిమితం కాకుండా అభివృద్ధి, సెంటిమెంట్ ఎజెండాలను కలుపుకుని ప్రయత్నాలు ముమ్మరం చేసింది. ఈశాన్యంలో గతంలో ఎన్నడూ లేనివిధంగా అభివృద్ధికి పెద్దపీట వేసింది. బెంగాల్ లోను, దక్షిణ రాష్ట్రాల్లో గెలుపు కోసం బూత్‌లెవల్ కార్యాచరణను అమలు చేస్తోంది. క్షేత్రస్థాయి నుంచి పనిచేసుకుంటూ పథకం ప్రకారం బలాన్ని పెంచుకోగలిగిన శక్తిని బీజేపీ ప్రదర్శిస్తోంది. కార్యశీలురైన నాయకులు, కార్యకర్తలు దండిగా ఉన్నారు. ఫలితాలు ఎట్లా ఉన్నా, వారు అలుపెరగకుండా ప్రయత్నాలన్నీ చేస్తూనే ఉన్నారు. కర్ణాటక అపజయం బీజేపీకి కొత్తేమీ కాదు. పొత్తులతోనో, ఫిరాయింపులతోనో బీజేపీ కర్ణాటకలో ఒకటి రెండుసార్లు అధికారంలోకి వచ్చింది. ఆంధ్రప్రదేశ్‌లో ఇప్పుడు ఒక మైనర్ భాగస్వామిగా అయినా ప్రభుత్వంలో ఉన్నది. తెలంగాణలో తగినంత ఉనికితో ఎప్పటి నుంచో సత్తా చాటుతోంది. గత పార్లమెంటు ఎన్నికలలో 8 స్థానాలతో, సుమారు 20 శాతం ఓట్లతో తన ఉనికిని విస్తరించుకోగలిగింది. కేరళలో 2016లో ఒక ఎమ్మెల్యేను గెలిపించుకున్న బీజేపీ, 2021లో 11 శాతానికి పైగా ఓట్లను సంపాదించింది. అక్కడక్కడా ఉనికిలో ఉన్నప్పటికీ దక్షిణాది ఇంకా పట్టుబడలేదన్న లోటు మాత్రం బీజేపీకి ఉన్నది. దక్షిణాదిలో విస్తరించాలన్న ఆకాంక్ష బీజేపీకి, మోదీకి అంతిమలక్ష్యంగా మారింది. అందుకే దక్షిణాదిపై ఎక్కువగా దృష్టి సారించారు. తమిళనాట చెలరేగుతున్న నిరసలు, ఉద్యమాలను తమకు అనుకూలంగా మలచుకుంటున్నారు. హిందీ వ్యతిరేకతను ప్రజలే ఛీత్కరించుకునేలా చేస్తున్నారు. డీలిమిటేషన్ కారణంగా ఉత్తరాదిలో మరిన్ని సీట్లు పెరిగే అవకాశమున్నట్లు డిఎంకు తదితర పార్టీలు ఆందోళన చెందుతున్నాయి. తమిళనాడు, కేరళల్లో ప్రస్తుతానికి పరిస్థితి ఆశాజనకంగా ఉంది. మోడీ వ్యక్తిగత ఛరిష్మా కూడా పనిచేస్తోంది. ఆ రెండు రాష్ట్రాల్లో గతం కంటే ఓట్లు, సీట్లు పెంచుకోవడమే లక్ష్యంగా పనిచేస్తున్నారు. కర్ణాటకలో ఇప్పటికే కాంగ్రెస్ పాలన మీద విముఖత కలిగిందన్న ప్రచారం మొదలయ్యింది. గతంలో ఉన్న బలాన్ని నిలుపుకోవడం కోసం ప్రయత్నాలు ముమ్మరం చేసారు. ఆంధ్రప్రదేశ్‌లో చంద్రబాబు, జనసేన, బీజేపీ కూటమి ఏర్పాటు కావడంతో అక్కడ విజయం సాధించడం ద్వారా కొంత పట్టు నిలుపుకుంది. పవన్ కళ్యాణ్ పేరుకు జనసేనానిగా ఉన్నా, ఆయన ఆశలు,ఆశయాలు బిజెపితో పెనవేసుకుంటున్నాయి. ఆయన వీరికి తురుపుముక్కగా ఉంటారనడం లో సందేహం లేదు. ఈ కలయిక దీర్ఘకాలికంగా బీజేపీ విస్తరణ ప్రయత్నాలకు తోడ్పడగలదు. మొన్నటి అసెంబ్లీ ఎన్నికల్లో తెలంగాణలో బీజేపీ ప్రభావం గణనీయంగానే పెరిగింది. ఇప్పుడది ఆ పార్టీకి కీలకమయిన విజయం అవుతుందని భావిస్తోంది. తెలంగాణలో అధికప్రభావం చూపగలిగితే కనుక, బీజేపీ వెంటనే రెండో స్థానానికి, అతి త్వరలో అధికారస్థానానికి చేరుకోగలుగుతుంది. దక్షిణ భారతదేశంలో తమిళనాడుతో పాటు మూడు కేంద్రపాలిత ప్రాంతాల్లో పాగా కోసం బిజెపి అహరహరం అందుకే కృషి చేస్తోంది. డిఎంకె ఎత్తులకు పైఎత్తులు వేస్తోంది. వారు చేసే డీలిమిటేషన్, హిందీవ్యతిరేక ఆందోళనలను తనకు అనుకూలంగా మలచుకుంటోంది. తమిళనాడులో గత బీజేపీకి ప్రస్తుత బీజేపీకి పూర్తిగా తేడా కనిపిస్తోంది. రాష్ట్ర అధ్యక్షుడిగా అన్నామలై బాధ్యతలు స్వీకరించినప్పటి నుంచి క్షేత్రస్థాయిలో పార్టీ బలపడుతూ వస్తోంది. పాదయాత్రలతో పాటు.. డీఎంకే అవినీతిపై ఆయన ఆరోపణలు చేస్తూ.. ఆధారాలు విడుదల చేశారు. దీంతో డీఎంకే సైతం బీజేపీని టార్గెట్ చేయడం మొదలుపెట్టింది. దీంతో డీఎంకే, అన్నాడీఎంకే మధ్య పోరు.. డీఎంకే, బీజేపీగా అన్నామలై మార్చేశారు. ప్రధాని మోదీ సైతం తమిళనాడుపై స్పెషల్ ఫోకస్ పెట్టారు. ఇలా కేరళలోనూ ప్రయత్నాలు సాగుతున్నాయి. ఈ క్రమంలో బిజెపికి కేంద్రంలో అధికారంలో ఉండడం కలసి వస్తోంది.

# నేడు చెన్నైలో జాయింట్ యాక్షన్ కమిటీ భేటీ



**డీలిమిటేషన్‌పై కార్యాచరణపై చర్చ**

**సమావేశానాకి సంబంధించి స్టాలిన్ వీడియో విడుదల**

చెన్నై : లోక్‌సభ నియోజకవర్గాల పునర్విభజనపై కేంద్రంలోని భాజపాకు, పలు రాష్ట్రాల ప్రభుత్వాలకు మధ్య వివాదం కొనసాగుతున్న వేళ తమిళనాడు సిఎం స్టాలిన్ అధ్యక్షతన శనివారం చెన్నైలో అఖలపక్ష నేతల భేటీని ఏర్పాటు చేశారు. దీనిపై చర్చించేందుకు పలు రాష్ట్రాల నాయకులతో తమిళనాడు ముఖ్యమంత్రి ఎంకే స్టాలిన్ జాయింట్ యాక్షన్ కమిటీ సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ఈ సమావేశానికి ముందు స్టాలిన్ ఓ వీడియోను విడుదల చేశారు. అందులో జనాభా ప్రాతిపదికన విభజన జరిగితే రాష్ట్రాల హక్కులకు భంగం వాటిల్లుతుందని ఆయన ఆరోపించారు. శుక్రవారం ఎక్స్ వేదికగా ఓ వీడియోను పంచుకున్నారు. జాయింట్ యాక్షన్ కమిటీ- సమావేశానికి హాజరువుతున్న ఆంధ్రప్రదేశ్ , తెలంగాణ , కేరళ, కర్ణాటక, ఒడిశా, పశ్చిమ బెంగాల్, పంజాబ్ నాయకులకు నా హృదయపూర్వక స్వాగతం. మార్చి 5న జరిగిన అఖిలపక్ష సమావేశం ఒక మైలురాయి. 2026 ఏడాదిలో జరిగే పునర్విభజన జనాభా ప్రాతిపదికన జరిగితే పార్లమెంటులో మన ప్రాతినిధ్యం తీవ్రంగా దెబ్బతింటుంది. ఇది కేవలం ఎంపీల సంఖ్య గురించి మాత్రమే కాదు.. రాష్ట్ర హక్కుల భంగం గురించి. అందుకే దీనిపై భాజపా తప్ప మిగిలిన పార్టీలన్నీ ఏకమయ్యాయి. తమిళనాడులోని 58 పార్టీలు సైతం విభేదాలను పక్కనపెట్టి సముచితమైన పునర్విభజనకు ఒక్కటయ్యాయి. జనాభా ప్రాతిపదికన పునర్విభజన ను తొలుత తమిళనాడు వ్యతిరేకించింది. దీనికి అన్ని రాష్ట్రాలు చేతులు కలపడంతో ప్రస్తుతం ఇది ఒక జాతీయ ఉద్యమంగా మారింది' అని స్టాలిన్ పేర్కొన్నారు. ఈసందర్భంగా శనివారం జరిగే సమావేశం దేశ భవిష్యత్తును రూపొందించే ఉద్యమానికి నాంది అని ఆయన అభివర్ణించారు. ఈనెల 5న స్టాలిన్ నేతృత్వంలో చెన్నైలో అఖిలపక్ష సమావేశం జరిగింది. అందులో పునర్విభజనను ఏకగ్రీవంగా వ్యతిరేకిస్తున్నట్లు అఖిలపక్ష సమావేశం తీర్మానించింది. పార్లమెంటు సభ్యుల సంఖ్యను పెంచే పక్షంలో 1971 జనాభా లెక్కల ఆధారంగా ఇరు సభల్లో రాష్ట్రాల మధ్య ప్రస్తుతమున్న నిష్పత్తి మేరకు నియోజకవర్గాల సంఖ్యను పెంచడానికి అవసరమైన రాజ్యాంగ సవరణలు చేపట్టాలని కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేసింది. ఈక్రమంలో పునర్విభజన వల్ల జరిగే నష్టాలు, తీసుకోవాల్సిన నిర్ణయాలపై చర్చించేందుకు కలిసి రావాలని ఏడు రాష్ట్రాల సీఎంలకు స్టాలిన్ లేఖలు రాశారు. ఈనెల 22న చెన్నైలో నిర్వహించే సమావేశానికి ప్రతినిధులను పంపాలని ఆయన అందులో కోరారు. దీనికోసం తెలంగాణ నుంచి సిఎం రేవంత్ రెడ్డి హాజరవుతున్నారు.

## హనీట్రాప్‌పై రాజకీయ దుమారం

**సిబిఐ విచారణకు బిజెపి పట్టు**

**విచారణలో దోషులను వదలోమన్న సిఎం**

బెంగళూరు : కర్ణాటకలో మంత్రులు సహా అనేకమందిపై 'హనీ ట్రాప్' వ్యవహారం అక్కడి రాజకీయాల్లో తీవ్ర దుమారం రేపుతున్నది. ఈ విషయాన్ని అసెంబ్లీ సమావేశాల్లో ప్రతిపక్ష భాజపా నేతలు లేవనెత్తడంతో గందరగోళం నెలకొంది. దీనిపై సీబీఐ దర్యాప్తు చేయాలని వారు డిమాండ్ చేశారు. హనీ ట్రాప్‌పై విచారణను పక్కనపెట్టి ప్రభుత్వం ముస్లిం కోటా బిల్లును పాస్ చేయడాన్ని విమర్శిస్తూ.. స్పీకర్ చుట్టూ చేరి నిరసన తెలిపారు. భాజపా నేతల తీరుపై రాష్ట్ర ముఖ్యమంత్రి సిద్ధరామయ్య ఆగ్రహం వ్యక్తంచేశారు. ఒకసారి కేసు నమోదై.. దర్యాప్తు ప్రారంభం అయితే హనీట్రాప్‌లో ఎవరి ప్రమేయం ఉన్నట్లు- తేలినా వారిపై కఠినచర్యలు తీసుకుంటామని పేర్కొన్నారు. తమ ప్రభుత్వానికి ఎవరినీ రక్షించే ఉద్దేశం లేదని.. చట్టప్రకారం దోషులకు తప్పక శిక్ష పడుతుందని వ్యాఖ్యానించారు. ఉన్నతస్థాయి కమిటీ-తో విచారణ జరిపిస్తామని హోంమంత్రి జి.పరమేశ్వర హామీ ఇచ్చినప్పటికీ అసెంబ్లీలో భాజపా నేతలు అనవసర రాద్ధాంతం చేస్తున్నారని సీఎం విమర్శించారు. దీంతో 15 నిమిషాల పాటు సభ వాయిదా పడినట్లు తెలుస్తోంది.రాష్ట్రానికి చెందిన అనేకమంది రాజకీయ నేతలు హనీ ట్రాప్‌లో చిక్కుకుపోయారని కర్ణాటక సహకార శాఖ మంత్రి కేఎన్ రాజన్న ఇటీ-వల అసెంబ్లీలో పేర్కొనడం తీవ్ర చర్చనీయాంశమైంది. తనకు తెలిసినంతవరకు కనీసం 48 మంది ఇందులో బాధితులుగా ఉన్నారని మంత్రి పేర్కొన్నారు. సీడీలు, పెన్‌డ్రైవ్‌లలో వారి అసభ్య వీడియోలు ఉన్నాయన్నారు. ఇది ఏ ఒక్క పార్టీకో పరిమితమైన విషయం కాదన్నారు. అధికారపక్షం సహా విపక్షానికి చెందినవారు ఈ బాధితుల్లో ఉన్నారన్నారు. అంతకుముందు ఇదే అంశంపై మంత్రి సతీశ్ జార్కిహోళీ మాట్లాడుతూ.. ఒక మంత్రిపై రెండుసార్లు హనీ ట్రాప్ యత్నం జరిగిన విషయం వాస్తవమేనన్నారు. అయితే, ఇది రాష్ట్రానికి కొత్త కాదని, రాజకీయ ప్రయోజనాల కోసం కొంతమంది వీటిని వాడుకుంటు-న్నారని పేర్కొన్నారు.

## సూడాన్‌లో రాజకీయ అనిశ్చితి

**అధ్యక్షభవనాన్ని స్వాధీనం చేసుకున్న సైన్యం**

న్యూఢిల్లీ : దాదాపు రెండేళ్ల తర్వాత సూడాన్ సైన్యం ఖార్టూమ్‌లోని అధ్యక్ష భవనాన్ని ర్యాపిడ్ సపోర్ట్ ఫోర్స్ నుంచి తిరిగి స్వాధీనం చేసుకొంది. దీనికి సంబంధించిన వీడియోలు వైరల్‌గా మారాయి. దీనిపై ఆర్‌ఎస్‌ఎఫ్ వర్గాలు ఎటువంటి వ్యాఖ్యలు చేయలేదు. దాదాపు రెండేళ్ల క్రితం రాజధాని ఖార్టూమ్‌లో భయంకరమైన అంతర్యుద్ధం మొదలైంది. దీంతో ఆ నగరంలోని చాలా ప్రాంతాలను ఆర్‌ఎస్‌ఎఫ్ అధీనంలోకి తీసుకొంది. తాజాగా ఈ ప్రదేశంపై పట్టు- సాధించడం సైన్యానికి అతిపెద్ద విజయమనే చెప్పొచ్చు. ఇటీ-వల ఆర్మీ మధ్య సూడాన్‌లోని ప్రాంతాల్లో వరుసగా విజయాలు సాధిస్తోంది. గురువారం రిపబ్లికన్ ప్యాలెస్ వద్ద డ్రోన్లు, యుద్ధ విమానాలు దాడులు చేశాయి. సూడాన్‌లోని పారామిలిటరీ రాపిడ్ సపోర్ట్ ఫోర్స్ దళాన్ని సైన్యంలో విలీనం చేసేందుకు రూపొందించిన ప్రతిపాదన.. రెండు బలగాల మధ్య ఘర్షణలకు దారితీసింది. ఈవిషయమై సైన్యాధినేత అబ్దుల్ ఫతాఅల్ బుర్హాన్, పారామిలిటరీ కమాండర్ మహ్మద్ హందాన్ డగ్లో మధ్య కొన్ని వారాలుగా నెలకొన్న విభేదాలు.. తీవ్రస్థాయికి చేరడంతో అంతర్యుద్ధం మొదలైంది. ఆ తర్వాత అధ్యక్ష భవనం, అంతర్జాతీయ విమానాశ్రయం వంటి వాటిని ఆర్‌ఎస్‌ఎఫ్ అధీనంలోకి తీసుకొంది. ఇక ఈ యుద్ధాన్ని ఆపేందుకు యత్నించిన ఐరాస సంస్థలను కూడా దేశం వీడేలా చేశారు.

## ఇద్దరు మైనర్ బాలికలు అదృశ్యం


హైదరాబాద్ : అల్వాల్ పోలీస్ స్టేషన్ పరిధిలో మచ్చబోల్లారంకు చెందిన ఇద్దరు మైనర్ బాలికలు అదృశ్యం అయ్యారు. తమ కుమార్తెలు రెండు రోజుల నుంచి కనబడడం లేదని బాలికల తల్లిదండ్రులు పోలీస్ స్టేషన్‌లో పిర్యాదు చేశారు. బాలికల పేరెంట్స్ పిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు. ఇన్ స్టా గ్రామ్‌లో పరిచయమైన ఇద్దరు యువకులు బాలికలిద్దరితో కలసి ఓయో రూమ్‌లో గడిపినట్లు పోలీసులు గుర్తించారు. ఒకరు ఈసీఐఎల్, మరొకరు దమ్మాయి గూడకు చెందిన వారిగా సమాచారం. కిడ్నాప్, పోక్సో కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు వెల్లడించారు. మరోవైపు ఈ నెల 11న హైదరాబాద్‌కు చెందిన 17 ఏళ్ల బాలిక తనకు పరిచయమున్న 45 ఏళ్ల వయస్సు ఉన్న వ్యక్తితో కలిసి ఇంటి నుంచి వెళ్లిపోయింది. దీంతో ఆమె తల్లిదండ్రులు పోలీసులకు ఫిర్యాదు చేయగా కొద్ది రోజులకు పోలీసులు వెతికి పట్టుకున్నారు. భరోసా సెంటర్?కు తరలించి విచారించడంతో బాలిక ప్రెగ్నెంట్ అని తేలింది. నిందితుడిపై పోక్సో (ప్రొటెక్షన్ ఆఫ్ చిల్డ్రన్ ఫ్రమ్ సెక్సువల్ అఫెన్‌సెస్) కేసు నమోదు చేసి రిమాండ్?కు తరలించారు. అనంతరం బాలికకు కౌన్సెలింగ్ ఇచ్చి తల్లిదండ్రులకు అప్పగించారు. ఈ తరహా కేసులు గణనీయంగా పెరుగుతుండడం ప్రస్తుతం ఆందోళన కలిగిస్తోంది.

## ఒక ప్రశ్నా పత్రానికి బదులు.. మరో పశ్నా పత్రం

**పదో తరగతి విద్యార్థులు షాక్.. రెండుగంటల సమయం వృథా**

**విచారణకు ఆదేశించిన కలెక్టర్**

హైదరాబాద్ : అధికారుల నిర్లక్ష్యంతో మెయిన్ పరీక్షల్లో కొన్నిసార్లు ఇబ్బందులకు గురవుతున్నారు. ఈక్రమంలో పదోతరగతి పరీక్షలు ప్రారంభమైన తొలిరోజే అధికారుల నిర్లక్ష్యం బయటపడింది. ఎగ్జామ్‌సెంటర్ పరీక్ష రాయటానికి కూర్చున్న విద్యార్థులకు ఒక ప్రశ్నా పత్రానికి బదులు మరో ప్రశ్నాపత్రాన్ని ఇవ్వడంతో విద్యార్థులు షాక్‌కు గురయ్యారు. మంచిర్యాల జిల్లాలో ఈ ఘటన చోటు చేసుకుంది. జిల్లా కేంద్రంలోని జెడ్పీ బాయ్స్ హైస్కూల్ పరీక్ష కేంద్రంలో దాదాపు రెండు గంటలు ఆలస్యంగా పదో తరగతి పరీక్షలు మొదలయ్యాయి. ఉదయం విద్యార్థులంతా పరీక్షా కేంద్రాలకు చేరుకున్నారు. పరీక్ష హాల్లో తమకు కేటాయించిన సీట్లలో కూర్చుకున్నారు. పరీక్షలు రాసేందుకు సిద్ధమయ్యాయి. అక్కడి ఇన్విజిలేటర్లు ప్రశ్నాపత్రాన్ని విద్యార్థులకు ఇచ్చారు. అయితే ఆ ప్రశ్నాపత్రాన్ని చూసి విద్యార్థులంతా అవాక్కయ్యారు. ఏంటిది అంటూ ఒకింత భయాందోళనకు గురయ్యారు. ఒక ప్రశ్నాపత్రానికి బదులుగా మరో పేపర్‌ను అధికారులు పంపిణీ చేశారు. విద్యార్థులు దాన్ని గుర్తించి చెప్పడంతో అధికారులు హైరానా పడ్డారు. హడావుడిగా మరో పేపర్ తెప్పించడంతో దాదాపు రెండు గంటలు ఆలస్యంగా విద్యార్థులు పరీక్ష రాశారు. అయితే ప్రశ్నాపత్రం తారుమారైన విషయం కలెక్టర్ దృష్టికి వెళ్లింది. దీంతో ప్రశ్నాపత్రాల విషయంలో సిబ్బంది నిర్లక్ష్యం, పరీక్ష ఆలస్యంపై కలెక్టర్ సీరియస్ అయ్యారు. ఒక ప్రశ్నాపత్రం బదులు మరో పేపర్ రావడంతో వెంటనే విచారణ జరిపి నివేదిక అందించాల్సిందిగా డీఈవోకు కలెక్టర్ ఆదేశాలు జారీ చేశారు. పదో తరగతి పరీక్షల ప్రశ్నాపత్రాల విషయంలో అధికారుల నిర్లక్ష్యం పట్ల సర్వత్రా విమర్శలు వ్యక్తమవుతున్నాయి.



## సత్యానికి ఓటమి తాత్కాలికమే !

తిరుమల : సత్యానికి తాత్కాలిక ఓటమి ఉంటుంది. అయితే శాశ్వత కీర్తిని మాత్రం పొందుతుంది. మన పురాణాలు, ఇతిహాసాలు, వేదాలు ఇదే చెబుతున్నాయి. సత్యం మరచిన వారు సమాజంలో అరచకాలకు పాల్పడతారు. సత్యం,ధర్మాలను మనం ఆచరిస్తే అవి మనలను కాపాడుతాయి. అందుకే ఈ రెంటినీ విడవకుండా జీవనం సాగించాలి. మహాభారతంలోని ఉద్యోగ పర్వంలోసత్యం, ధర్మం తెలిసి కూడా ఆచరణలో పెట్టలేని కౌరవులకు మళ్లి ఒకసారి గుర్తు చేయడానికే కూర్చబడినట్టు పండితులు చెబుతారు. కృష్ణపరమాత్మ కౌరవ పాండవుల మధ్య సంధి చేయ కౌరవ సభకు వచ్చి యుద్ధం నివారింప బడాలని చెబుతూ పాండవులు అయిదుగురికి ఐదు ఊర్లు ఇచ్చినా సంతృప్తిపడ తారని కౌరవులకు నచ్చజెప్ప ప్రయత్నించాడు. అయినా కౌరవులు పరమాత్ముని వచనాలు పెడచెవిన బెట్టడమేగాక కృష్ణ భగవాణున్ని సామాన్యునిగా భావించి బంధించ ప్రయత్నించారు. అసత్యపరులు అహంకారులు తనను తెలుసుకోలేని అజ్ఞానులని భావించిన భగవానుడు తన విశ్వ రూపాన్ని ప్రదర్శించి తనెవరో తెలియజేసాడు. ప్రస్తుత కాలంలో విజ్ఞానపరంగా మనం ఎంతో అభివృద్ధిని సాధించాం. సాధిస్తున్నాం కూడా! కానీ సత్యం, న్యాయం, ధర్మం వంటి వాటిపై శ్రద్ధ చూపడం లేదనేది ముమ్మాటికి నిజం. సత్య ధర్మాలపై అశ్రద్ధ కారణంగానే మనం ప్రకృతి వైపరీత్యా లకు గురవుతున్నాం. ప్రాణాలను పణంగా పెట్టుకుంటున్నాం. ఇకనైనా మనం మేలుకొని సత్యంతో కూడిన ఆలోచనలు, ఆచర ణలు ఆచరించ ప్రయత్నిద్దాం. సత్యంలోనే భగవంతుడున్నాడని నమ్మడంతో పాటు ఆచరణలోకి తేవాలి. అప్పుడే మనిషి సుఖశాంతులతో జీవించగలడు.



ఆధ్యాత్మికం

# వడగండ్ల వానతో నష్టపోయిన అన్నదాతలను ఆదుకోవాలి

**- బిజెపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి దుగ్యాల ప్రదీప్ కుమార్**



**పెద్దపల్లి ప్రతినిధి (ది క్రైమ్ న్యూస్):** అకాల వడగండ్ల వర్షం వలన పంట నష్టపోయిన ప్రతి రైతును ప్రభుత్వం వెంటనే ఆదుకోవాలని బిజెపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి దుగ్యాల ప్రదీప్ కుమార్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.గత రెండు రోజుల క్రితం, శుక్రవారం సాయంత్రం ఆకస్మాత్తుగా కురిసిన వడగండ్ల వానకు పెద్దపల్లి అసెంబ్లీ పరిధిలోని జూలపల్లి, పెద్దపల్లి, ఎలిగేడు, సుల్తానాబాద్, ఓదెల, కాల్వ శ్రీరాంపూర్, మండలాలలో మొక్కజొన్న మరియు వరి పూర్తిగా దెబ్బతిని రైతులకు దుఃఖాన్ని మిగిల్చిందని, వేల ఎకరాలు మొక్కజొన్న గాలివానకు పూర్తిగా పడిపోయి అక్కరకు రాకుండా పోయిందన్నారు. రాళ్ల వర్షం పడడంతో వరి పొలాల్లో వరి గొలుసులకు ఒక్క వరి గింజ లేకుండా రాలిపోయిందని, రైతులు ఆరు కాలం కష్టపడి అధికంగా పెట్టుబడి పెట్టి వరి సాగు చేస్తే,పంట చేతికి అందే సమయానికి అనుకోకుండా అకాల వడగండ్ల వాన రావడం వల్ల పూర్తిగా పంట నష్టపోయి, దిక్కుతోచని స్థితిలో రైతాంగం ఆర్థిక సాయం కోసం ఎదురు చూస్తున్నారని, ఈ వడగండ్ల వాన వల్ల నష్టపోయిన రైతులకు మొక్కజొన్న,మరియు వరికి,ప్రతి ఎకరాకు 50 వేల చొప్పున నష్టపరిహారం చెల్లించాలని డిమాండ్ చేశారు. రాష్ట్ర ప్రభుత్వం వెంటనే వ్యవసాయ అధికారులతో సర్వే చేయించి నష్టపోయిన ప్రతి రైతుకు ప్రతి గుంట భూమితో సహా మొత్తం పరిశీలన చేయించిన నివేదికల ప్రకారం రైతాంగానికి తక్షణమే నష్టపరిహారం చెల్లించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు లేనియెడల రైతుల పక్షాన ప్రభుత్వం మెడలు వంచైనా నష్టపరిహారం ఇచ్చేవరకు పోరాటం చేస్తామని హెచ్చరించారు.

## మెదక్ ఎం పి రఘునందన్‌కు జన్మదిన శుభాకాంక్షలు బైండ్ల కుమార్



**సంగారెడ్డి, (ది క్రైమ్ న్యూస్):**మెదక్ పార్లమెంట్ సభ్యుడు ఏం రఘునందన్ రావు పుట్టినరోజు సందర్భంగా ఇంటిదగ్గర ఆయనను కలిసి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేసిన బైండ్ల కుమార్ ఈ సందర్భంగా మాట్లాడుతూ మెదక్ పార్లమెంట్ సభ్యుడిగా గెలుపొందిన తర్వాత ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేరుస్తూ ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యల కోసం అనునిత్యం పోరాడుతానని చెప్పిన మాటను ఒకటి ఒకటిగా నెరవేరుస్తున్నారని అందులోనే భాగంగా మెట్రో రైలు సాధించడం, విద్యార్థుల కోసం నవోదయ విద్యాలయాలు, ప్రజా సమస్యలను పరిష్కరిస్తూ ముందుకు సాగుతున్న రఘునందన్ రావు నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలు, అష్ట ఐశ్వర్యాలతో తులతూగుతూ, బంధు, మిత్రులతో కలిసి ఆనందంగా జీవించాలని, జీవితంలో తిరుగులేని నాయకుడిగా వెలుగొందాలని, మరిన్ని ఉన్నత పదవులు పొంది ప్రజాసేవకు మారుపేరుగా నిలువాలని కోరుకుంటున్నాము అని అన్నారు. ఈ కార్యక్రమంలో గిరిజన మోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు అంగడి బాలరాజు రామచంద్రపురం పట్టణ అధ్యక్షులు నర్సింగ్ గౌడ్ దిశా కమిటీ మెంబర్స్ సుజాత న్యాయవాది రామ్మోహన్ బిజెపి సీనియర్ నాయకులు మురళీధర్ రెడ్డి పవన్ ముదిరాజ్ జంగమ్మ తదితరులు పాల్గొన్నారు.

## బీఎస్పీ నియోజకవర్గ అధ్యక్షుడి ఎన్నిక

- పదవికి తగిన న్యాయం చేస్తాను
- ఎల్లవేళలా ప్రజల సమస్యల పరిష్కారానికై పాటుపడతాను
- బీఎస్పీ నియోజకవర్గ అధ్యక్షుడు నారాయణ గౌడ్



**లక్షెట్టిపేట, మార్చి 23, (ది క్రైమ్ న్యూస్):** బహుజన సమాజ్ పార్టీ (బీఎస్పీ) మంచిర్యాల నియోజకవర్గ అధ్యక్షుడుగా మోత్కూరి నారాయణ గౌడ్ ను సెంట్రల్ కమిటీ కో ఆర్డినేటర్ నసాని రాంచందర్, జోనల్ ఇంచార్జ్ కాదసి రవీందర్ ల సమక్షంలో బిఎస్పీ పార్టీ కండువా కప్పి ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఆదివారం పట్టణంలోని స్థానిక చార్వాక మీటింగ్ హాల్ నిర్వహించిన సమావేశంలో జాతీయ కమిటీ కో ఆర్డినేటర్ రాంజీ గౌతమ్ ఆదేశాలతో ఎన్నుకోన్నారు. ఈ సందర్భంగా సెంట్రల్ కో ఆర్డినేటర్ నాసాని రాంచందర్ మాట్లాడుతూ బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనారిటీ బహుజన సమాజం కోసం పాటు పడే ఏకైక పార్టీ బిఎస్పీ పార్టీ మాత్రమే అన్నారు. బహుజనుల రాజ్యాధికారమే ధ్యేయమని అన్నారు.సమాజంలోని అన్ని వర్గాలను ఆదరించే ఏకైక పార్టీ బీ ఎస్పీ అని వివరించారు. అనంతరం నారాయణ గౌడ్ మాట్లాడుతూ నాపై నమ్మకం ఉంచి తనకు ఇచ్చిన పదవికి తగిన న్యాయం చేస్తానని, ఎల్లవేళలా ప్రజల సమస్యల పరిష్కారానికి పాటుమపడతానని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఆసిఫాబాద్ జిల్లా అధ్యక్షుడు భూక్యా రాజు, ఎలక్షన్ కమిటీ మెంబర్ సిరాజోద్దీన్, నాయకులు ముల్కల రాజేంద్ర ప్రసాద్, దాగం శ్రీనివాస్,జగన్,కిషన్ రావు,కృష్ణ చైతన్య, తుకారాం,హుస్సేన్, సుందిల్ల అశోక్,చెన్నూరి రాజు,తిప్పరపు రమేష్, విజేయందర్, మహేష్,రాజ్ బాబు తదితరులు పాల్గొన్నారు.

## బీఎస్పీ పార్టీ జోనల్ కోఆర్డినేటర్‌గా మారపెల్లి మొగిలయ్య



**జమ్మికుంట మార్చి 23 (ది క్రైమ్ న్యూస్):** జమ్మికుంటకు చెందిన మారపల్లి మొగిలయ్య కు బహుజన సమాజ్ పార్టీ జోనల్ కోఆర్డినేటర్ గా పదవి బాధ్యతలు అప్పగించిన బిఎస్పీ రాష్ట్ర అధ్యక్షులు, మంద ప్రభాకర్, ఇందుకు సహకరించిన సెంట్రల్ కోఆర్డినేటర్ అడ్వకేట్ నిశాని రామచంద్రానికి మారపల్లి మొగిలయ్య కృతజ్ఞతలు తెలియజేశారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గతంలో ఉపాధ్యాయునిగా పదవి విరమణ చెంది ఎమ్మెల్యే ఎంపి అభ్యర్థి అయిన నాపై నమ్మకంతో కీలక బాధ్యతలు అప్పగించినందుకు చాలా సంతోషంగా ఉందని ఎల్లప్పుడూ పార్టీకి వెన్నంటి ఉంటానని నా వంతు సహాయంగా పార్టీని ముందుండి నడిపిస్తానని మారపల్లి మొగిలయ్య అన్నారు.

# అన్నదాతలు అధైర్య పడవద్దు ప్రభుత్వం అండగా ఉంటుంది

- వడగండ్ల వానతో నష్టపోయిన రైతులను ఆదుకుంటాం
- పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయరమణ రావు







**పెద్దపల్లి ప్రతినిధి (ది క్రైమ్ న్యూస్):** అన్నదాతలు అధర్యపడవద్దని రాష్ట్ర ప్రభుత్వం అండగా ఉంటుందని అకాల వర్షాలతో పంట నష్టపోయిన అన్నదాతలను ఆదుకుంటామని స్థానిక ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు అన్నారు. ఆదివారం పెద్దపల్లి నియోజకవర్గం ఎలిగేడు మండలంలోని ధూళికట్ట గ్రామంలో, జూలపల్లి మండలంలో కొనరావుపేట, జూలపల్లి గ్రామాలల్లో పెద్దపల్లి మండలంలోని చీకురాయి, బొజన్నపేట హనుమంతునిపేట గ్రామాల్లో పర్యటించి ఆకాల వర్షాల కారణంగా నష్టపోయిన పంటలను అధికారులతో స్థానిక నాయకులతో, రైతులతో కలిసి స్థానిక ఎమ్మెల్యే చింతకుంట విజయరమణా రావు పరిశీలించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే విజయరమణ రావు మాట్లాడుతూ అకాల వర్షం ద్వారా పెద్దపల్లి నియోజకవర్గంలోని జూలపల్లి మండలంలోని కోనరావుపేట, జూలపల్లి గ్రామాలల్లో, ఎలిగేడు మండలంలోని దూళికట్ట గ్రామంలో, పెద్దపల్లి మండలంలోని బోజన్నపేట, చీకురాయి, హనుమంతునిపేట గ్రామాల రైతుల వరి, మొక్కజొన్న పంటకు నష్టం జరిగిందని తక్షణమే నష్టపోయిన రైతుల పంట పొలాలతో పాటు మొక్కజొన్నను అంచనా వేయాలని అధికారులకు ఆదేశాలు జారీ చేశామని తెలిపారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారికి, వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర రావు గారితో పాటు వ్యవసాయ శాఖ కమిషనర్ రామ కృష్ణా రావు తో పాటు జిల్లా కలెక్టర్ తో మాట్లాడి నష్టపోయిన రైతులను ఆదుకునేందుకు కృషి చేస్తామన్నారు. గత పది సంవత్సరాలు అధికారంలో ఉన్న వారు రైతులు ఎప్పుడు నష్టపోయిన పట్టించుకున్న పాపాన పోలేదని ప్రస్తుతం తాము రైతుల పక్షాన నిలబడి వారిని నష్టపోకుండా కృషి చేస్తున్నామన్నారు. రైతులందరికీ చివరి ఆయకట్టు వరకు నీరు అందేలా చర్యలు తీసుకున్నామని ప్రతి రైతు గుంట భూమి కూడా ఎండిపోకుండా నీరు అందించేందుకు తాను కృషి చేస్తానని ఎట్టి పరిస్థితిలో రైతులు తూములు కాలువ గట్లను ధ్వంసం చేసి నీరును వృథా చేయవద్దని అలా చేస్తే క్రిమినల్ కేసులు నమోదవుతాయని తప్పకుండా ప్రతి రైతుకు నీరును అందించేందుకు సహకరిస్తానని అన్నారు.ఈ కార్యక్రమంలో వ్యవసాయ శాఖ అధికారులు, రైతులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## భగత్ సింగ్‌కు నివాళులర్పించిన ముమ్మారెడ్డి ప్రేమ కుమార్




**కూకట్ పల్లి మార్చ్ 23 (ది క్రైమ్ న్యూస్):** భారత స్వాతంత్ర్య సంగ్రామంలో తన 23 ఏళ్ల వయసులోనే ఉరి కొయ్యను ముద్దాడిన వీరుడు భగత్ సింగ్ అని జనసేన నాయకుడు ప్రేమకుమార్ అన్నారు. ఆదివారం భగత్ సింగ్ వర్ధంతి సందర్భంగా కెపిహెచ్బి కాలనీ 5వ ఫేస్ జనసేన పార్టీ కార్యాలయం వద్ద కూకట్ పల్లి నియోజకవర్గ కంటెస్టెడ్ ఎమ్మెల్యే ముమ్మారెడ్డి ప్రేమ కుమార్ భగత్ సింగ్ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ప్రేమకుమార్ మాట్లాడుతూ బ్రిటిష్ పాలకుల పై తిరుగుబాటు చేశారని హుస్సేన్ వాలా జైల్లో 23 ఏళ్లు గల భగత్ సింగ్ ని, సుఖదేవ్, రాజ్ గురువు లను ఆ నాడు ఇదే రోజున రాత్రి 7:30 గంటలకు ఉరితీసారని, వారు భారతదేశం కోసం ప్రాణం త్యాగం చేసిన యువకులని, బ్రిటిష్ పాలకులు మనుషులను చంపగలిగారు కానీ వారి ఆదర్శాలు కాదని అన్నారు. ప్రస్తుతం యువత చెడు వ్యసనాలు అలవాటు చేసుకోకుండా దేశభక్తితో ఉండాలని, భారతదేశం ప్రపంచ దేశాలకు ఆదర్శ దేశంగా ఉండాలంటే యువతే దేశానికి వెన్నుముకై నిలవాలని జనసేన పార్టీ అధినేత పవన్ కళ్యాణ్ కూడా కోరుకుంటున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో కూకట్ పల్లి జనసేన నాయకులు వేముల మహేష్, కొల్లా శంకర్, కలిగినీడీ ప్రసాద్, కొల్లా హనుమంతరావు, విశ్వేశ్వరరావు, సూర్య, క్రాంతి శేఖర్, నాగేశ్వరరావు, చిన్నం దేవ సహాయం, పులగం సుబ్బు తదితరులు పాల్గొన్నారు.

## ఆటలు అంటేనే గెలుపు ఓటములను ఎలా ఎదుర్కోవాలో నేర్చుకోవడం

- కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు సంగనబట్ల దినేష్



**ధర్మపురి, మార్చి 23, (ది క్రైమ్ న్యూస్):** ఆటలు అంటేనే గెలుపు ఓటములను ఎలా ఎదుర్కోవాలో నేర్చుకోవడం అని ధర్మపురి కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు సంగనబట్ల దినేష్ అన్నారు. ఆదివారం ధర్మపురి మండలంలోని దోనూర్ గ్రామంలో జిల్లాస్థాయి క్రికెట్ టోర్నమెంట్ ను దోనూర్ ప్రీమియం లీగ్ (డీపీఎల్) వారి ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు సంగనబట్ల దినేష్ ప్రారంభించారు. ఈ కార్యక్రమం సందర్భంగా ఆయన మాట్లాడుతూ క్రికెట్ అనేది మొత్తం ఫిట్‌నెస్, స్టామినా మరియు చేతి కంటి సమన్వయాన్ని పెంపొందించడానికి ఇదొక మంచి క్రీడ అని తెలిపారు. బృంద నైపుణ్యాలు పెంపొందించడం, క్రీడాకారుల మధ్య సహకారం, కమ్యూనికేషన్ మరియు గెలుపు ఓటములను ఎలా ఎదుర్కోవాలో నేర్చుకోవడం వంటి సామాజిక నైపుణ్యాలు. సామాజిక పరస్పర చర్య అని ఆయన వివరించారు. కొత్త వ్యక్తులను కలవడానికి మరియు కొత్త స్నేహితులను సంపాదిం చడానికి ఇది ఒక గొప్ప మార్గం అని దినేష్ తెలియజేశారు. అలాగే ధర్మపురి మార్కెట్ కమిటీ చైర్మన్ చిలుముల లావణ్య లక్ష్మణ్ మాట్లాడుతూ ప్రపంచంలో అతి ముఖ్యమైన క్రీడల్లో క్రికెట్ ఒకటని, క్రికెట్ ఆడటం వల్ల క్రీడాకారుల మధ్య ఓర్పు, సమతుల్యత, మరియు సమన్వయం చేసుకుంటూ ఉంటారని వారు తెలిపారు. అలాగే శారీరక దృఢత్వం పెంపొందిం చుకోవచ్చు అని వారు మాట్లాడారు. ఈ కార్యక్రమంలో ధర్మపురి మండల కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు వేముల రాజేష్, వైస్ చైర్మన్ సంగ నర్సింహులు, తాజా మాజీ సర్పంచ్ కొండపల్లి సువర్ణ ప్రకాష్ రావు, మాజీ ఉపసర్పంచ్ జంగిలి మధుకర్, మాజీ ఎంపీటీసీ సభ్యులు చిరుత మల్లేశం, ధర్మపురి లక్ష్మీ నరసింహ స్వామి దేవస్థానం మాజీ డైరెక్టర్ దాసరి పురుషోత్తం, టిఆర్ఎస్ గ్రామ శాఖ అధ్యక్షులు తోట లక్ష్మణ్, రామడుగు జగన్, కండ్లే రవి, లెక్కల శ్రీకాంత్, జాలిగామ రాజేశం, ముత్యం సంతోష్, పోడేటి తిరుపతి, చిరుత ప్రభాకర్ మరియు క్రికెట్ టోర్నమెంట్ నిర్వాహకులు కొత్తపల్లి రవికుమార్, గోల్లెన పరమేష్, దాసండ్ల శ్రావణ్, మారంపల్లి శ్రీకాంత్, చిరుత రాజేష్, గొట్టం అనుదీప్, దాసరి మహేష్, దాసరి రాము తదితరులు పాల్గొన్నారు.

## సహాయక చర్యలు చేపడుతున్న వాటికి ఓటీ ఇవ్వాలి

**- సింగరేణికి హెచ్.ఎం.ఎస్ డిమాండ్**



**యైటింక్లయిన్ కాలనీ. (ది క్రైమ్ న్యూస్):** ఎస్.ఎల్.బి.సి టన్నెల్ లో సహాయక చర్యలు నిర్వహిస్తున్న ఉద్యోగులకు ఓవర్ టైం కట్టివ్వాలని, హెచ్.ఎం.ఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రియాజ్ హమ్మద్ ఆదివారం ఒక ప్రకటనలో సింగరేణి యాజమాన్యాన్ని కోరారు. గత కొన్ని రోజులుగా టన్నెల్ ల్లో చిక్కుకున్న వారిని వెలికి తెచ్చేందుకు, యాజమాన్యం సింగరేణి రెస్క్యూ సిబ్బంది తో పాటు మరి కొందరు ఉద్యోగులను పంపించిందని ఆయన తెలిపారు. భార్యాపిల్లలను వదిలి వెళ్లి నిరంతర సహాయక చర్యలు చేపడుతున్న కంపనీ ఉద్యోగులకు ఓవర్ టైం కట్టిస్తూ, అదనపు పని గంటల వేతనాలు చెల్లించాల్సి ఉందని ఆయన అభిప్రాయపడ్డారు. ఇప్పటికైనా సహాయక చర్యల్లో నిమగ్నమై ఉన్న కంపనీ ఉద్యోగులకు డ్యూటీ పనిగంటలతో పాటు అదనంగా, ఓవర్ టైం వేతనాలను చెల్లించాలని ఆయన ఆ ప్రకటనలో యాజమాన్యాన్ని డిమాండ్ చేశారు.

## షాపింగ్ కాంప్లెక్స్ వేలం...

**జమ్మికుంట మార్చి 23 (ది క్రైమ్ న్యూస్):** జమ్మికుంట మండలంలోని కోరపల్లి గ్రామంలో షాపింగ్ కాంప్లెక్స్ వేలం ఈ నెల 27న ఉదయం 11 గంటలకు నిర్వహించనున్నట్లు పంచాయతీ కార్యదర్శి కే తారకరామారావు తెలిపారు. దీనికి సంబంధించి ఈ నెల 27న ఉదయం 10 గంటల వరకు చిన్న షెటర్ కు 5000 రూపాయలు పెద్ద షెటర్ కు 10000 రూపాయలు డిపాజిట్ చెల్లించిన వారు వేలంలో పాల్గొనడానికి అర్హులని పేర్కొన్నారు. వివరాలకు గ్రామ పంచాయతీ కార్యాలయంలో లేదా 9177333771 ఫోన్ నెంబర్ కు సంప్రదించలని సూచించారు.



# రైతుల సంక్షేమానికి కాంగ్రెస్ ప్రభుత్వం పెద్దపీట

**సుల్తానాబాద్, మార్చి 23( ది క్రైమ్ న్యూస్):** పెద్దపల్లి జిల్లా సుల్తానాబాద్ మండలంలోని చిన్నకల్వల ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన 130 వ మహాజనసభకు ముఖ్యఅతిథిగా పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...రూ.2 లక్షల లోపు రుణమాఫీ చేసి దేశానికే రాష్ట్రం ఆదర్శంగా నిలిచిందన్నారు. సన్నవడ్ల కు రూ.5 వందల బోనస్ చెల్లించి రైతాంగాన్ని ఆదుకుంటుందన్నారు. రైతు భరోసా కింద రైతులకు నగదు సహాయాన్ని కూడా పెంచడం జరిగిందని చెప్పారు. ఇటీవల కురిసిన వడగళ్ల వానకు నష్టపోయిన రైతులను ఆదుకుం టామని స్పష్టం చేశారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వం లోని పెద్దలు అక్రమ అర్జనకే అధిక ప్రాధాన్యత ఇచ్చి రైతులను, ప్రజా సంక్షేమాన్ని విస్మరించారని ఎమ్మెల్యే అన్నారు. ఎన్నికల ముందు తాము ప్రజలకు ఇచ్చిన అన్ని హామీలను దశలవారీగా నెరవేర్చుకుంటూ వస్తున్నామని చెప్పారు. చిన్నకల్వల సొసైటీ రైతులకు సేవలు అందించడంలో ముందుంటుందని, ఇతర సొసైటీలకు ఆదర్శంగా చైర్మన్, పాలకవర్గం, అధికారులు సిబ్బంది సేవలు అభినందనీయమని ఎమ్మెల్యే గారు అన్నారు.అనంతరం సొసైటీ పరిధిలోని రైతులకు రూ. 18 లక్షల దీర్ఘకాలిక రుణాలను ఆయన పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో పీఏసీఎస్ చైర్మన్ దేవరనేని మోహన్ రావు, మార్కెట్ చైర్మన్ ప్రకాష్ రావు, సీఈవో వి. రమేష్, ఏరుకొండ తిరుపతి, డైరెక్టర్లు మరియు అన్నమనేని మాధవరావు, సాయిరి మహేందర్, అన్నమనేని



కొండలరావు సాగర్ రావు, దేవేందర్ రావు, ఏరుకొండ రమేష్, తిరుపతి, సుగుణాకర్ రావు, భూషణవేణి రాజా గౌడ్ తో పాటు సంఘం కమిటీ సభ్యులు మరియు కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు , రైతులు పలువురు పాల్గొన్నారు.

# లక్షేటిపేట పేరుకే మున్సిపాలిటీ అభివృద్ధి శూన్యం

## • పన్నులు వసులు చేయడంలో ఉన్న శ్రద్ధ అభివృద్ధి చేయడం లేదు... • 14సంవత్సరాలుగా రోడ్లు, డ్రైనేజి, త్రాగునీరు లేక ప్రజల ఇక్కట్లు... • ఎమ్మెల్యేకు వినతి పత్రం అందజేసిన కాలనీవాసులు...

**లక్షేటిపేట, మార్చి23, (ది క్రైమ్ న్యూస్):** లక్షేటిపేట మున్సిపాలిటీలోని 15వ వార్డు (అంకతి వాడ)లో నెలకొన్న పలు సమస్యలను పరిష్కారించాలని కోరుతు ఆదివారం రోజు మంచిర్యాల ఎమ్మెల్యే కొక్కిరాల ప్రేమ్ సాగర్ రావును కలిసి వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా కాలనీవాసులు మాట్లాడుతూ లక్షేటిపేట మున్సిపాలిటి ఏర్పడి ఎనిమిది సంవత్సరాలు గడుస్తున్న అభివృద్ధి మాత్రం శూన్యమని, అధికారులకు పన్నులు వసులు చేయండం పై ఉన్న శ్రద్ధ అభివృద్ధి చేయడంలో లేదని అన్నారు. గత పాలకులు సైతం అభివృద్ధి చేశామని మాటలు చెప్పుకోవడం తప్ప వారు తమ కాలానికి చేసిందేమీ లేదని అన్నారు. తమ కాలనీలలో ఇప్పటివరకు మౌలిక సదుపాయాలైన రోడ్లు, డ్రైనేజీ వ్యవస్థ, త్రాగునీరు లేక 14సంవత్సరాల నుండి అనేక ఇబ్బందులు పడుతున్నామని తెలిపారు. తమ కాలనీలో డ్రైనేజీ వ్యవస్థ లేకపోవడంతో దోమల బెడద అధికంగా ఉందని, అలాగే రోడ్డు వ్యవస్థ కూడా బాగుపరచాలని గతంలో అనేక సార్లు మున్సిపల్ అధికారులకు, నాయకులకు విన్నవించుకున్న తమను పట్టించుకునే నాథుడే లేరనీ ఆవేదన వ్యక్తం చేశారు. తమ కాలనీలో 30 కుటుంబాల వరకు ఉంటాయని వారంతా ఇదే సమస్యతో బాధపడుతున్నారని తెలిపారు. దీనికి సానుకూలంగా స్పందించిన ఎమ్మెల్యే ప్రేమ్ సాగర్ రావు ఏప్రిల్ మొదటి వారంలోనే పనులు ప్రారంభించి తమ సమస్య



పరిష్కారానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో బండ శ్రీనివాస్, పింగిలి వేణుగోపాల్, కాంద్రపు శ్రీనివాస్, ఇండ్ల మల్లేష్, నస్పూరి తిరుపతి, పనాస లచ్చన్న, పెట్టెం సత్యం, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

# పద్మశాలీ న్యాయవాదులు ఆత్మీయ సమ్మేళనం

**సుల్తానాబాద్, మార్చి 23( ది క్రైమ్ న్యూస్):** తెలంగాణ బార్ కౌన్సిల్ తోపాటు వివిధ బార్ అసోసియేషన్ ఎన్నికలలో పద్మశాలి న్యాయవాదులు తమ సత్తా చాటాలని తెలంగాణ బార్ కౌన్సిల్ మెంబర్ దుస్స జనార్ధన్ అన్నారు. ఆదివారం మండలంలోని చిన్నకల్వల గ్రామ పరిధిలోని బి.కె. రిసార్ట్ లో గోదావరిఖని సీనియర్ న్యాయవాది మేరుగు మల్లేశం ఆధ్వర్యంలో పెద్దపల్లి జిల్లా పద్మశాలీ న్యాయవాదులు ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు. ఈ సందర్భంగా జనార్ధన్ మాట్లాడుతూ పద్మశాలీలు అన్ని రంగాల్లో ముందుండాలని, పద్మశాలీ న్యాయవాదులు ఐక్యంగా ముందుకు సాగుతూ బార్ కౌన్సిల్ తో పాటు అన్ని బార్ అసోసియేషన్ లలో ప్రాతినిధ్యం వహించాలని పిలుపునిచ్చారు. అనంతరం దుస్స జనార్ధన్ ను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో పద్మశాలీ అడ్వకేట్స్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు గంజి గణేష్, మాజీ అధ్యక్షులు కొండబత్తుల రమేష్, మెరుగు సుభాష్, గోదావరిఖని బార్ అసోసియేషన్ అధ్యక్షుడు తౌటం సతీష్, బూర్ల లక్ష్మీనారాయణ, కట్ల మల్లేశం, పులి అశోక్ కుమార్, సుల్తానాబాద్ ఏజిపి దూడం ఆంజనేయులు, బొట్ల లక్ష్మినారాయణ, సామల



రాజేంద్ర ప్రసాద్, పెగడ శ్యాం సుందర్, బూర్ల వంశీ కృష్ణ, కొండబత్తుల ఆంజనేయులు, రాగిణి, రజని, సువర్ణ, సంకీర్తన లతోపాటు జిల్లా లోని పద్మశాలీ న్యాయవాదుల కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

## గౌడ సంఘం ఆధ్వర్యంలో పోచమ్మ తల్లి బోనాలు



**సుల్తానాబాద్, మార్చి 23(ది క్రైమ్ న్యూస్):** గౌడ సంఘం ఆధ్వర్యంలో గ్రామ దేవత పోచమ్మ తల్లి బోనాలు ఆదివారం ఘనంగా నిర్వహిం చారు. సుల్తానా బాద్ మండల కేంద్రంలోని గౌడ సంఘం ఆధ్వర్యం లో ప్రతి ఇంటి నుండి కుటుంబ సభ్యులతో మహిళలు బోనాన్ని ఎత్తుకొని డప్పు చప్పు లతో, శివశత్తులపూనకాలతో పురవీధుల్లో తిరుగుతూ అమ్మవారి ఆలయానికి చేరుకున్నారు. అనం తరం భక్తిశ్రద్ధలతో అమ్మవారికి నైవే ద్యాన్ని సమర్పించి, అమ్మవారి దీవెనలు అందుకున్నారు. ఈ కార్యక్ర మానికి ముఖ్య అతిథులుగా జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ అంతటి అన్నయ్య గౌడ్, వ్యవసాయ మార్కె ట్ చైర్మన్ మినుపాల ప్రకాష్ రావు లు హాజరై, పోచమ్మ బోనాలు ఎత్తు కున్నారు. అనంతరం అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించి, వర్షా లు బాగా కురిపించి ప్రజలంతా సు ఖ సంతో షాలతో వర్ధిల్లేలా చూడాల ని కోరారు. ఈ కార్యక్రమంలో మంద శ్రీనివాస్ గౌడ్, పొన్నం తిరుపతి గౌడ్, కొయ్యడ శ్రీనివాస్ గౌడ్, పొడేటి వెంకటేష్ గౌడ్, అంతటి సాగర్ గౌడ్, కెక్కెర్ల శ్రీనివాస్ గౌడ్,అనపురం శ్రీనివాస్ గౌడ్, కొయ్యడ రమేష్ గౌడ్, పొన్నం శ్రీనివాస్ గౌడ్, బాలసాని కరుణాకర్ గౌడ్, అణపురం సతీష్ గౌడ్ , కొయ్యడ ఎల్లయ్య గౌడ్,వేముల శ్రీకాంత్ గౌడ్ , అంతటి చిరంజీవి గౌడ్, మంద రంజిత్ గౌడ్,మంద శివ గౌడ్ తోపాటు గౌడ సంఘం నాయకులు, మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## ఉగాది ఉత్సవాలకు మంత్రి శ్రీధర్ బాబుకు ఆహ్వానం

**రామగిరి(ది క్రైమ్ న్యూస్)మార్చి 23:** కమాన్ పూర్ మండల కేంద్రంలో ప్రతి ఉగాదికి నిర్వహించే ఉత్సవాలకు రాష్ట్ర ఐటీ పరిశ్రమల శాఖ మంత్రి దుదెల్ల శ్రీధర్ బాబుకు ఆలయ ఈవో కాంతరెడ్డి ఆహ్వాన పత్రం ఆదివారం అందజేశారు. ఈనెల 30న ఆదివారం రోజున విశ్వా వసు నామ సంవత్సర తెలుగు వారి నూతన సంవత్సరం వేడుకలు ఆదివారం స్వామి ప్రాంగణంలో జరగనున్నాయి. నిత్యారాధన అభిషేకం, అదేరోజు ఉగాది ప్రసాద వితరణ, ఉదయం 11 గంటలకు పంచాంగ శ్రవణం నిర్వహించబడుతుందని ఈవో కాంత రెడ్డి, ఆలయ ప్రధాన అర్చకులు కలకుంట్ల వరప్రసాదాచార్యులు తెలిపారు. ఇవి వేడుకల్లో పాల్గొనేందుకు తప్పనిసరిగా హాజరు కావాలని మంత్రి శ్రీధర్ బాబును వారు కోరారు.



## ఉగాది పురస్కారానికి శంకర్ గౌడ్ ఎంపిక



**రామగిరి(ది క్రైమ్ న్యూస్)మార్చి 23:** రామగిరి మండలం బేగంపేట గ్రామానికి చెందిన బుర్ర శంకర్ గౌడ్ ను బిట్ బిట్ డాన్స్ అకాడమీ ఉగాది పురస్కారానికి ఎంపిక చేసినట్లు తెలిపారు. ఉత్తమ గాయకుడిగా అనేక అవార్డులు అందుకున్న తనను ఉగాది పురస్కారానికి ఎంపిక చేయడం పట్ల బిట్ బిట్ డాన్స్ అకాడమీ సంస్థకు కృతజ్ఞతలు తెలియజేశారు. గత 30 సంవత్సరాల నుండి కళా రంగంలో ఉంటూ పరిసరాల పరిశుభ్రత, ఎయిడ్స్, అక్షర ఉజ్వల, సారా నిషేధం, ప్రభుత్వం ప్రవేశపెడుతున్న సంక్షేమ పథకాలపై అవగాహన కల్పిస్తూ కళరంగంలో అందిస్తున్న సేవలను గుర్తించి ఉగాది పురస్కారానికి ఎంపిక చేసి ఉత్తమ గాయకుడు అవార్డు అందిస్తున్నందుకు బిట్ బిట్ డ్యాన్స్ అకాడమీ వారికి కృతజ్ఞతలు తెలియజేశారు.

## నష్టపోయిన రైతులను ఆదుకునేందుకు ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తా: ప్రభుత్వ విప్ అడ్లూరి





**ధర్మపురి, మార్చి 23, (ది క్రైమ్ న్యూస్):** గత రెండు రోజుల క్రితం కురిసిన వడగండ్ల వానతో నష్టపోయిన రైతులను ఆదుకునేందుకు ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తానని ప్రభుత్వ విప్ అడ్లూరి లక్ష్మణ్ కుమార్ అన్నారు. ధర్మపురి మండలం రాయపట్నం గ్రామంలో గత రెండు రోజుల క్రితం రాళ్లతో కూడిన వర్షాల వలన వరిపంట సుమారు 14 వందల ఎకరాలకు పైగా నష్టం జరగగా విషయం తెలుసుకున్న ప్రభుత్వ విప్ ధర్మపురి శాసనసభ్యులు అడ్లూరి లక్ష్మణ్ కుమార్ ఆదివారం రైతులతో కలిసి పంట పొలాలను పరిశీలించారు. అనంతరం జిల్లా అధికారులతో మాట్లాడి ఇట్టి పంట నష్టం అంశాన్ని ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి ప్రభుత్వ పరంగా రైతులకు నష్టపరిహారం అందించి రైతులను ఆదుకుంటామని రైతులు ఆందోళనా చెందవద్దని వారికి హామీ ఇచ్చారు.

## ఆశావర్కర్లు, మధ్యాహ్న భోజన కార్మికుల అరెస్టు



**లక్షెట్టిపేట, మార్చి23, (ది క్రైమ్ న్యూస్):** లక్షెట్టిపేట మండల పరిధిలో పనిచేస్తున్న ఆశా వర్కర్లను, మధ్యాహ్న భోజన కార్మికులను పోలీసులు ముందస్తుగా అరెస్టు చేశారు. తమకు కనీస వేతనాలు అమలు చేయాలని డిమాండ్ చేస్తూ ఆశావర్కర్లు, మధ్యాహ్న భోజన కార్మికులు సోమవారం చలో హైదరాబాద్ కు పిలుపునిచ్చారు. ఈ నేపథ్యంలో వారు హైదరాబాద్ కు వెళ్లకుండా లక్షెట్టిపేట, జన్నారం మండలాల్లో ఆశావర్కర్లను, మధ్యాహ్న భోజన కార్మికులను పోలీసులు అరెస్టు చేశారు.

## గాయత్రి బ్రాహ్మణ సంఘం నూతన అధ్యక్ష, కార్యదర్శుల ఎన్నిక..



**హుజురాబాద్ మార్చి 23 (ది క్రైమ్ న్యూస్):** హుజురాబాద్ గాయత్రి బ్రాహ్మణ సంఘం ఆధ్వర్యంలో నూతన కమిటీకి అధ్యక్షుల, కార్యదర్శి పదవికి ఎన్నికలు ఆదివారం పట్టణంలోని శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి దేవాలయం, వాసవి కళ్యాణ మండపంలో ఎన్నికలు నిర్వహించారు. ఈ సంఘంలో మొత్తం 245 మంది సభ్యులకు గాను, 175 మంది సభ్యులు ఈ ఎన్నికలలో పాల్గొన్నారు. అధ్యక్ష పదవికి చెన్నూరు సురేష్ కుమార్ మరియు ఎలాబాక కృష్ణకుమార్ పోటీ పడగా చెన్నూరు సురేష్ కుమార్ కి 103, ఎలబాక కృష్ణకుమార్ కి 67, చెల్లుబడి కాకుండా 5 ఓట్లు నమోదు అయ్యాయి. కార్యదర్శి పదవికి అనురాగ్ రోహిత్ దామెర మరియు చిట్టెంపల్లి ఉపేందర్ రావు పోటీ పడగా అనురాగ్ రోహిత్ దామెరకి 117, చిట్టెంపెల్లి ఉపేందర్ కి 53 ఓట్లు రాగా 5 ఓట్లు చెల్లుబాటు కాకుండా పోయాయి. దీంతో అధ్యక్షులుగా చెన్నూరు సురేష్ కుమార్, కార్యదర్శులుగా అనురాగ రోహిత్ దామెరలు ఎన్నిక అయినట్లుగా ఎన్నికల అధికారులు తెలిపారు. అలాగే కోశాధికారిగా భాగవతుల శ్రీకాంత్ శర్మ, ఉపాధ్యక్ష పదవికి కొదుమగుళ్ల నందకిషోర్ చార్యులు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారని ఎన్నికల అధికారి ఎర్రం శ్రీనివాస్, వెలగందుల సాగర్, నెల్లి లక్ష్మీపతి మరియు జయపాల్ రెడ్డిలు తెలిపారు. గెలుపొందిన వారికి ధ్రువీకరించి ఎన్నిక కాబడినట్లు వారికి ధ్రువీకరణ పత్రాలు అందజేశారు. నూతనంగా ఎన్నికైన అధ్యక్ష కార్యదర్శులు మిగతా సభ్యులకు గాయత్రి బ్రాహ్మణ సంఘం నాయకులు, సభ్యులు శుభాకాంక్షలు తెలిపారు.

## మొరం టిప్పర్ ఢీకొని వ్యక్తికి తీవ్ర గాయాలు



**జమ్మికుంట మార్చి 23 (ది క్రైమ్ న్యూస్):** టీవీఎస్ ఎక్సెల్ ద్విచక్ర వాహనాన్ని, మొరం టిప్పర్ ఢీకొనడంతో ఓ వ్యక్తికి కాలు విరిగిన సంఘటన జమ్మికుంట మున్సిపాలిటీ పరిధిలో చోటుచేసుకుంది. చెల్పూరు గ్రామానికి చెందిన కదిరే పద్మయ్య (45) జమ్మికుంట నుంచి పెద్దంపల్లికి టీవీఎస్ ఎక్సెల్ పై వెళ్తుండగా ఆబాది జమ్మికుంట బస్టాండ్ కూడలిలో ఎదురుగా వస్తున్న టిప్పర్ ఢీకొంది. దీంతో పద్మయ్య కాలు విరిగినట్లు స్థానికులు తెలిపారు. వైద్య చికిత్స నిమిత్తం 108లో జమ్మికుంట ప్రభుత్వాసుపత్రికి తరలించారు.

## గౌడ కులస్తుల అభ్యున్నతికి గండి రంజిత్ సేవలు అభినందనీయం..

### - మాజీ మున్సిపల్ చైర్మన్ తక్కలపల్లి రాజేశ్వరరావు



**జమ్మికుంట మార్చి 23 (ది క్రైమ్ న్యూస్):** గౌడ హక్కుల సంక్షేమమే ధ్యేయంగా పనిచేస్తూ గౌడ కులస్తుల అభ్యున్నతికి పాటుపడుతున్న గౌడ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు గండి రంజిత్ కుమార్ సేవలు ప్రశంసనీయమని జమ్మికుంట మాజీ మున్సిపల్ చైర్మన్ తక్కలపల్లి రాజేశ్వరరావు అన్నారు.తెలంగాణ రాష్ట్ర సర్వాయి పాపన్న మోకు దెబ్బ గౌడ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడిగా బాధ్యతలు చేపట్టిన గండి రంజిత్ కుమార్ గౌడ్‌ను జమ్మికుంట మాజీ మున్సిపల్ చైర్మన్ తక్కలపల్లి రాజేశ్వరరావు, సహకార సంఘం అధ్యక్షులు పొన్నగంటి సంపత్‌లు శాలువా పూలమాలతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ చిన్న వయసులోనే ఉపాధ్యక్ష పదవి బాధ్యతలు చేపట్టి గౌడ కులస్తులకు ఏ ఆపద వచ్చినా నేనున్నానంటూ సహాయ సహకారాలు అందించడమే కాకుండా గౌడ కులస్తుల సంక్షేమం కోసంకృషిచేస్తున్నరంజిత్‌సేవలు అభినందనీయమని వారు కొనియాడారు. రానున్న రోజుల్లో మరిన్ని అద్భుతమైన పదవులు చేపట్టాలని వారు ఆకాంక్షించారు. ఈ సందర్భంగా గండి రంజిత్ కుమార్ గౌడ్ వారికి కృతజ్ఞతలు తెలిపారు.

# మృతురాలి కుటుంబానికి నిత్యవసర సరుకులు అందజేత



**రామగిరి(ది క్రైమ్ న్యూస్)మార్చి 23:** రామగిరి మండలం నాగపల్లి నల్ల పోచమ్మ ఆలయ పూజారి మట్ట లక్ష్మి ఇటీవల అనారోగ్యంతో మృతి చెందగా మృతురాలి సోదరి కొమరక్కకు నెలకు సరిపడా నిత్యవసర సరుకులను గ్రామానికి చెందిన రామిని గోపాలకృష్ణ ఆదివారం అందజేశారు. గోపాలకృష్ణ సోదరుడు రమేష్ స్మారకార్థం ఒంటరిగా ఉంటున్న నిరుపేదరాలైన కొమురక్కకు నిత్యవసర సరుకులను అందజేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో పొన్నం మణిదీప్ గౌడ్, గొల్లపల్లి నరేష్, మట్ట కుమార్, గొల్లపల్లి శ్రావణ్, సందీప్ తదితరులు పాల్గొన్నారు.

## కళాకారులను గుర్తించడం హర్షణీయం



**రామగిరి, (ది క్రైమ్ న్యూస్), మార్చి23:** ప్రముఖ డాన్స్ అకాడమీ బిట్ బిట్ డ్యాన్స్ అకాడమీ వారు నూతన కళాకారులను వెలికి తీయడం హర్షనీయమని నేషనల్ లిస్టు కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మేకల శ్రీధర్ అన్నారు. ఆదివారం గోదావరిఖనిలోని రాజ్యలక్ష్మి ఫంక్షన్ హాల్లో డాన్స్ అకాడమీ దేవ కళాబృందం వారు రాష్ట్ర స్థాయి ఉగాది పురస్కారాలు 2025 అందజేయడం జరిగింది. కాగా ఈ కార్యక్రమంలో చిన్నారులు మరియు డ్యాన్సులు పాటలు పలువురిని అలరించాయి. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రతి సంవత్సరం దేవా కళాబృందం వారు గ్రామీణ ప్రాంతాల్లోని కళాకారులను ప్రోత్సహించి వారి ప్రతిభను గుర్తించి వారికి బహుమతులు ప్రధానం చేయడం హర్షినియమని అన్నారు. దేవా శిక్షణలో నృత్యం నేర్చుకున్న వారు డ్యాన్స్ నేర్చుకున్న వారు నేడు ఉన్నత శిఖరాలను అధిరోహించి టీవీల్లో సినిమాల్లో చేయడం జరుగుతుందని అన్నారు. ఎందన్నో మట్టిలో మాణిక్యాలను తీసిన ఘనత పులిపాక దేవాద్య మిగిలిందని అన్నారు. ఈ కార్యక్రమంలో అతిథులు మేకల శ్రీధర్ యాదవ్, నిర్వాహకులు దాసరి రామస్వామి ,జబ్బర్ ఖాన్, అంబటి కనకయ్య, వీర్ల ప్రశాంత్, మాతంగి శ్రీనివాస్, పులిపాక లత, కళాకారులు వర్షిని ఉద్యమ కళాకారుడు అంతడుపుల నాగరాజు, తదితరులు పాల్గొన్నారు.

## కరీంనగర్‌కు తరలి వెళ్లిన బిఆర్ఎస్ నాయకులు



**కమాన్ పూర్, (ది క్రైమ్ న్యూస్)మార్చి 23:** కరీంనగర్‌కు బి ఆర్ ఎస్ కమాన్ పూర్ మండల నాయకులు ఆదివారం తరలి వెళ్లారు. కరీంనగర్ జిల్లా కేంద్రంలో కేటీఆర్ నిర్వహించే సభకు తరలి వెళ్లారు. తరలి వెళ్లిన వారిలో మండల బిఆర్ ఎస్ కన్వీనర్ తాటికొండ శంకర్, బి ఆర్ ఎస్ మండల యువత అధ్యక్షుడు బొమ్మ గాని అనిల్ గౌడ్, గుర్రం లక్ష్మీ మల్లు కొట్టే భూమయ్య కొండా వెంకటేష్, పోల్ దాసరి సాయి, జాబు సతీష్, తోట వీరయ్య, నీలం శ్రీనివాస్, చిన్న రాయుడు, తోట రాజ్ కుమార్, కుందారపు సత్యం, తదితరులు తల్లి వెళ్లారు.

## కమాన్ పూర్‌లో ఆటో బోల్తా..



**కమాన్ పూర్, (ది క్రైమ్ న్యూస్)మార్చి 23:** కమాన్ పూర్ గ్రామపంచాయతీ పరిధిలోని పిల్లి పల్లె-గుండారం వెళ్లే రహదారిలో గల కే. ఎన్ ఫంక్షన్ హాల్ సమీపంలో రహదారి ప్రక్కన గల కెనాల్ లో ఆదివారం ఆటో బోల్తా పడింది. ఈ సంఘటనకు సంబందించిన వివరాలు ఇలా ఉన్నాయి. జూలపల్లి నుండి కమాన్ పూర్ మండల కేంద్రంలోని పిల్లిపల్లె లో గల రేణుక ఎల్లమ్మ గుడికి ఆటో లో డ్రైవర్ తో పాటు వారి కుటుంబ సభ్యులు వెళుతున్నారు. కే. ఎన్ ఫంక్షన్ హాల్ వద్ద రహదారి పై ఆకస్మాత్తుగా కుక్క అడ్డురావడంతో సడెన్ బ్రేక్ వేయడంతో ఆటో అదుపు తప్పి రహదారి ప్రక్కన ఉన్న కాలువలో పడిపోయింది. ఇందులో ప్రయానిస్తున్న వారు స్వల్ప గాయాలతో సురక్షితంగా బయటపడ్డట్లు తెలిసింది. ఈ ఆటో జూలపల్లికి చెందిన అరుణ్ కు చెందిన ఆటోగా తెలిసింది. కాగా అక్కడే ఉన్న కాంగ్రెస్ సీనియర్ నాయకుడు యూసుఫ్ (లల్లు), నల్లెల్లి శంకర్ వారికి సహాయ సహకారాలు అందించారు.

## ప్రమాదవశాత్తు గోదావరిలో పడి వ్యక్తి మృతి

**ఎండపల్లి, మార్చి 23(ది క్రైం న్యూస్ ):** జగిత్యాల జిల్లా వెల్గటూర్ మండలం కోటిలింగాల గోదావరి నదిలో కరీంనగర్‌కు చెందిన శ్రీమంతుల విఘ్నేష్ (26) మృతి చెందారు. మృతుని భార్య శ్రీలత పిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నామని వెల్గటూర్ ఎస్సై ఉమాసాగర్ తెలిపారు.



# చట్టసభల్లో బి సి రిజర్వేషన్‌ల పెంపు ఎస్సి బిల్లు ఆమోదంతో అబినందన సభ

**● ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, మంత్రి మండలికి కృతజ్ఞతాబినందన సభ ● పాల్గొన్నా తెలంగాణ విప్ అడ్లూరి లక్ష్మణ్ కుమార్**



**ఎండపల్లి,మార్చి23(ది క్రైమ్ న్యూస్ ):** బీసీలకు 42శాతం రిజర్వేషన్ పెంపు, ఎస్సీ వర్గకరణను చట్ట సభల్లో ఆమోదించిన సంధర్భంగా జగిత్యాల జిల్లా ఎండపల్లి మండలం రాజారాంపల్లి గ్రామంలోని స్థానిక ఎస్ ఆర్ గార్డెన్ లో రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి, పీసీసీ నాయకులకు,రాష్ట్ర మంత్రులకు ఏర్పాటు చేసిన కృతజ్ఞతా భినందన సభలో ముఖ్య అతిథిగా ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే అడ్లూరి లక్ష్మణ్ కుమార్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా మొదటగా ధర్మపురి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ నాయకులు, యూత్ కాంగ్రెస్ నాయకులు పత్తిపాక ఎక్స్ రోడ్డు వద్ద ప్రభుత్వ విప్ లక్ష్మణ్ కుమార్ కి ఘనంగా స్వాగతం పలికారు. అనంతరం ఎక్స్ రోడ్ నుండి రాజారంపల్లి ఎస్ ఆర్ గార్డెన్ వరకు భారీ బైక్ ర్యాలీ నిర్వహించారు. అనంతరం అడ్లూరి మాట్లాడుతూ... తెలంగాణ రాష్ట్రంలోని బీసీలకు 42% రిజర్వేషన్ పెంపు మరియు ఎస్సీ వర్గకరణను చట్ట సభల్లో ఆమోదించిన సందర్భంగా రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు రేవంత్ రెడ్డి కి ధన్యవాదాలు తెలియజే స్తున్నామని, గత 30 సంవత్సరాలుగా ఎస్సి వర్గీకరణ కోసం మందకృష్ణ మాదిగ ఎం ఆర్పీ ఎస్ ను ఏర్పాటు చేసి పోరాటం చేయడం జరిగిందని, అట్టి వర్గీకరణను సాధ్యం చేసే విధంగా రాష్ట్ర ప్రభుత్వం చట్ట సభల్లో ప్రవేశపెట్టి ఆమోదించడం జరిగిందని, బి.సి లకు 42శాతం రిజర్వేషన్లను కల్పించే విధంగా బిల్లును ప్రవేశపెట్టి ఆమోదించడం జరిగిందని, తెలంగాణ రాష్ట్రంలోని అన్ని వర్గాల ప్రజలకు మేలు జరుగుతుందంటే అది కేవలం కాంగ్రెస్ ప్రభుత్వంతోనే సాధ్యమని అన్నారు. 150 కుటుంబాలకు ఒక్కో అధికారి చొప్పున కేటాయించి సిఎం రేవంత్ రెడ్డి పక్కగా సర్వే చేయించడం జరిగిందని పేర్కొన్నారు. 30 సంవత్సరాల దళిత సోదరుల కల ఎస్సి వర్గీకరణను చేసి కాంగ్రెస్ ప్రభుత్వం దళిత సోదరులకు అండగా ఉంటుందని చెప్పడం జరిగిందని, తాను ఓడిన గెలిచిన ఎల్లప్పుడూ ప్రజల మధ్యనే ఉన్నానని, రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ భిక్ష కారణగానే ఎమ్మెల్యేగా గెలిచి ప్రభుత్వ విప్ గా ఈ రోజు అసెంబ్లీలో మాట్లడగలుగుతున్నని అసెంబ్లీలో చెప్పినప్పుడు సిఎం రేవంత్ రెడ్డి నన్ను అభినందించడం జరిగిందని అన్నారు. దళితులు పడుతున్న కష్టాలు నాకు తెలుసు కాబట్టే మాదిగ ఉప కులాల వర్గీకరణపై అసెంబ్లీలో 30 నుండి 35నిమిషాలు మాట్లాడగలిగానని, చేవెళ్లలో ఏర్పాటు చేసిన ఎస్సి, ఎస్టీ డిక్లరేషన్ లో ఏఐసీసీ అధ్యక్షులు మల్లికార్జున ఖర్గే, ఎస్సి వర్గీకరణకు తమ పూర్తి మద్దతు ఉంటుందని ప్రకటించడం జరిగిందని పేర్కొన్నారు. అధికారంలోకి వచ్చిన వెంటనే సిఎం వర్దీకరణ అంశంపైన అందరి



అభిప్రాయాలను తీసుకొని నిర్ణయానికి రావడం జరిగిందని, నేనే రాజు, నేనే మంత్రి, అన్ని మేమే అని 10సంవత్సరాలు రాజ్యం ఏలిన గత బిఆర్ఎస్ పాలకులు ఎందుకు ఎస్సి వర్గీకరణను చెయ్యలేదో సమాధానం చెప్పాలని ఆరోపించారు. ధర్మపురి నియోజకవర్గ అభివృద్ధికి నేను ఎల్లవేళలా కట్టుబడి ఉన్నానని, గ్రామాల్లో రోడ్లు డ్రైనేజీలను ఏర్పాటు చేస్తున్నామని, ఎన్నో సంవత్సరాలుగా పెండింగ్ లో ఉన్న చెగ్యం ముంపు బాధితులకు 18కోట్ల రూపాయల పరిహారాన్ని అందించడం, తిరిగి పునఃప్రారంభం సాధ్యం కాదు అన్న ధర్మపురిలోని నైట్ కాలేజ్ ను తిరిగి పునఃప్రారంభం చేసుకోవడం, ఇంటిగ్రేటెడ్ హాస్టల్ ఏర్పాటు వంటి ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలను చేపట్టడం జరిగిందని, ఇంత పెద్ద ఎత్తున జరిగిన కార్యక్రమంలో పాల్గొన్నందుకు చాలా సంతోషంగా ఉందని ఈ సంధర్భంగా తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# కమాన్ పూర్‌లో అంబేద్కర్ జ్ఞాన మాల కార్యక్రమం

**రామగిరి(ది క్రైమ్ న్యూస్)మార్చి 23:** కమాన్ పూర్ మండల కేంద్రంలో ఆదివారం బాబా సాహెబ్ అంబేద్కర్ విగ్రహం వద్ద జ్ఞానమాల కార్యక్రమాన్ని అంబేద్కర్ సంగం మండల అధ్యక్షుడు అంబటి కనకయ్య ఆధ్వర్యంలో నిర్వహించారు. డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహం వద్ద మహాత్మ జ్యోతిరావు పూలే మరియు బిఆర్ అంబేద్కర్ 18వ వారం జ్ఞానమాల కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా బీసీ సంఘం నాయకుడు మాజీ సిద్ది పల్లె సర్పంచ్ తాటికొండ శంకర్ ఆలిండియా అంబేద్కర్ యువజన సంఘం గౌరవ అధ్యక్షుడు భూపాల మల్లేష్ అంబేద్కర్ సంఘం సీనియర్ నాయకుడు గుర్రం లక్ష్మీ మల్లు హాజరయ్యారు. ఇటి కార్యక్రమంలో ముఖ్య అతిధులు మాట్లాడుతూ భారత రాజ్యాంగం 75 సంవత్సరాలు పూర్తి చేసుకుని 76 వసంతంలో అడుగుపెడుతున్న తరుణంలో మహాత్మ జ్యోతిరావు పూలే ఆశయాలను కొనసాగించాలని జ్యోతిరావు పూలే గొప్ప విద్యావేత్త సాంఘిక సంస్కరణ కర్త అని అలాగే డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ భారత రాజ్యాంగాన్ని రచించారని ఇది అతి పెద్ద లిఖితపూర్వ రాజ్యాంగం అని దీన్ని కాపాడుకునే బాధ్యత మనందరికీ ఉండాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పొన్నం నవీన్, తోట రాజ్ కుమార్, పోలేటి రమేష్, మట్ట శంకర్, గన్నేవరపు రాయమల్లు, జాబు సతీష్, ఆరెల్లి శంకర్, కొమ్ము సమ్మయ్య తదితరులు పాల్గొన్నారు.



## పూర్వ విద్యార్థులు ఆత్మీయ సమ్మేళనం

**- ఆనాటి జ్ఞాపకాలు గుర్తుకొస్తున్నాయంటూ..**





**శామీర్ పేట, మార్చ్ 23 (ది క్రైమ్ న్యూస్):** ఆనాటి జ్ఞాపకాలతో విద్యార్థులందరూ కలిసి ఉపాధ్యాయులను ఆశీస్సులతో ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు. ఆదివారం ఈ అపూర్వ సమ్మేళనానికి తూంకుంట పరిధిలోని సమ్మర్ గ్రీన్ రిసార్ట్ వేదిక అయింది. శామీర్ పేట మండల పరిధిలోని అలియాబాద్ గ్రామంలో గల ఉన్నత పాఠశాలలో 10వ తరగతి చదువుకున్న 2004 - 05 పూర్వ విద్యార్థులు ఆత్మీయ సమ్మేళనం జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో పూర్వ విద్యార్థులతో పాటు ఆనాడు పాఠాలు బోధించిన అధ్యాపక బృందం పాల్గొన్నారు. అనంతరం పూర్వ విద్యార్థులు అందరూ కలిసి ఉపాధ్యాయులను పూలమాలలు, మెమోంటో, శాలువాలతో ఘనంగా సత్కరించారు. భావి తరాల భవిష్యత్ కోసం బాటలు వేస్తూ ఎంతో మందిని ఉన్నత శిఖరాలకు చేరుకునేలా ప్రోత్సహించిన అధ్యాపక బృందాన్ని గౌరవించి ఘన సన్మానం చేశారు. ఉపాధ్యాయులు తమకు పాఠాలు బోధించి, వారు చూపిన బాటలో పయనించి తాము ఇప్పుడు ఈ స్థితిలో ఉన్నామని పలువురు విద్యార్థులు పేర్కొన్నారు. ప్రతి విద్యార్థి ఒక గొప్ప స్థానంలో చూడాలన్నదే అటు తల్లిదండ్రులు, ఇటు ఉపాధ్యాయుల కల అని వారన్నారు. అయితే వారి బంగారు భవిష్యత్తును తీర్చి దిద్దడం కోసం ఒక్కోసారి ఉపాధ్యాయులు కఠినంగా వ్యవహరించాల్సి వస్తుందని ఆనాటి అధ్యాపకులు తమ మనసులోని మాటలను విద్యార్థులకు వివరించారు. అయితే ప్రస్తుతం విద్యార్థులందరినీ చూస్తుంటే ఎంతో గర్వంగా ఉందని పలువురు సంతోషం వ్యక్తంచేశారు. కాగా ప్రతి సంవత్సరం కూడా ఏదో ఒక సందర్భంలో కలుసుకోవాలని పూర్వ విద్యార్థులంత కూడా నిర్ణయం తీసుకున్నారు. ఈ కార్యక్రమంలో ప్రాధోపాధ్యాయులు కృష్ణారెడ్డి, ఉపాధ్యాయులు విజయ్ కుమార్, వెంకటేశ్వర్లు, ప్రసన్న లక్ష్మీ, ప్రసన్న దేవి, లాలయ్య, సత్యనారాయణ, మల్లేష్, ఉదయ్ కుమార్, విజయలక్ష్మీ, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు

## బ్రాహ్మణ సంఘం తరపున లోక కళ్యాణార్థం



**శామీర్ పేట, మార్చ్ 23 (ది క్రైమ్ న్యూస్):** శ్రీ వైష్ణవి బ్రాహ్మణ అభ్యుదయ పరిషత్ ఉమ్మడి ఆదివారం శామీర్ పేట మండలం బ్రాహ్మణ సంఘం తరపున లోక కళ్యాణార్థం జగన్ గూడా నగరేశ్వర స్వామి వారి సన్నిధిలో రుద్రాభిషేకం మహన్యాస పూర్వకంగా చేశాము తదనంతరం నూతన కార్యవర్గం ఎన్నుకోబడింది వైష్ణవి బ్రాహ్మణ అభ్యుదయ పరిషత్ నూతన అధ్యక్షులుగా నందగిరి ఉపేందర్ రావ్ శర్మ లక్ష్మాపూర్ గారు ఏకగ్రీవంగా ఎన్నుకోబడ్డారు ప్రధాన కార్యదర్శిగా కొల్తూరు ఉపేందర్ రావు శర్మ ఉపాధ్యక్షులుగా పారునంది దిలీప్ శర్మ సహాయ కార్యదర్శిగా రాజనాల శ్రీధర్ శర్మ కోశాధికారిగా గణపతి శివకుమార్ శర్మ కార్యవర్గ సభ్యులుగా గట్టు మృత్యుంజయ శర్మ త్రిగుళ్ళ సంతోష్ శర్మ గడియారం రామకృష్ణ శర్మ రామరాజు శ్రీకాంత్ శర్మ వేదాటి పని కుమార్ శర్మ ఏకగ్రీవంగా ఎన్నుకోబడ్డారు బ్రాహ్మణ అభ్యుదయానికి అహర్నిశలు కృషి చేస్తానని తెలిపారు. అధ్యక్షుడు ఉపేందర్ శర్మగారు.

## తపస్ ఎమ్మెల్సీకి ఘనంగా సన్మానం



**తొర్రూరు, (ది క్రైమ్ న్యూస్):** కరీంనగర్‌లో జరిగిన తెలంగాణ ప్రాంత ఉపాధ్యాయ సంఘం రాష్ట్ర కార్యనిర్వాహకవర్గ సమావేశంలో ఇటీవల జరిగిన ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఉమ్మడి కరీంనగర్, ఆదిలాబాద్, నిజామాబాద్, మెదక్ ఎమ్మెల్సీ అభ్యర్థిగా గెలుపొందిన మల్కా కొమురయ్య ని తపస్ మానుకోట జిల్లా బాధ్యులు ఘనంగా సన్మానించడం జరిగింది. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ మల్కా కొమురయ్య మాట్లాడుతూ ఉపాధ్యాయుల సమస్యల కోసం నిరంతరం కృషి చేస్తానని ఈ సందర్భంగా తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు జంజిరాల నాగరాజు, ప్రధాన కార్యదర్శి గుడిబోయిన గోపికృష్ణ మరియు వడ్లాల రాజశేఖర్, సాయిని రాజేశ్వర్, మహేందర్ మొదలగు వారు పాల్గొన్నారు.

# మాజీ ఎమ్మెల్యే రసమయిపై సిపి గౌస్ ఆలంకు ఫిర్యాదు

**తిమ్మాపూర్(ది క్రైమ్ న్యూస్):** కరీంనగర్ జిల్లా తిమ్మాపూర్ మండలకేంద్రంలో ఈనెల16న ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో జమ్మికుంట, భూపాలపల్లి ప్రాంతాల్లోని సురక్షా ఆసుపత్రి, హైదరాబాద్‌లోని అంకిత్ మల్టీ స్పెషాలిటీ ఆసుపత్రుపై తప్పుడు ఆరోపణలు చేశారంటూ మాజీ ఎమ్మెల్యే రసమయి బాలకిషన్ పై చర్యలు తీసుకోవాలని కోరుతూ ఆసుపత్రుల ఎండీ లు హరి ప్రసాద్ రెడ్డి, డాక్టర్ కవ్వంపల్లి అనూరాధ ఆదివారం కరీంనగర్ జిల్లా కేంద్రంలోని కమీషనరేట్ కార్యాలయంలో పోలీస్ కమిషనర్ గౌస్ ఆలం కు ఫిర్యాదు చేశారు.

ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ తమ ఆసుపత్రుల ద్వారా అక్రమంగా ఎల్.ఓ.సీలు ఇప్పించి ఆర్థిక ప్రయోజనం పొందారని ఎలాంటి నిర్ధారిత ఆదారాలు లేకుండా రసమయి అభియోగాలు మోపారని, ప్రభుత్వం నిమ్స్ కు మాత్రమే ఎల్ఓసీలు మంజూరు చేస్తూ ఏ ఇతర ప్రైవేట్ ఆస్పత్రులకు ఎల్ఓసీలు ఇవ్వడం లేదని ఫిర్యాదులో పేర్కొన్నారు. సురక్షా హాస్పిటల్, అంకిత్ ఆసుపత్రుల్లో ఏ ఒక్క రోగికి ఎల్ఓసిల ద్వారా చికిత్సలు అందించి ప్రభుత్వ ఖజానా నుండి ఎలాంటి డబ్బులు తీసుకోలేదని పేర్కొన్నారు. కానీ రసమయి బాలకిషన్ ఉద్దేశపూర్వకం గా తప్పుడు ఆరోపణలు చేసి తమ ఆస్పత్రుల ప్రతిష్టను దిగజార్చారని ఆవేదన వ్యక్తం చేశారు. ఆసుపత్రులపై చేసిన ఆరోపణలకు సంబంధించి ఆధారాలు చూపాలని బహిరంగ లేక విడుదల చేసినప్పటికీ రసమయి బాలకిషన్ అందించలేదని, తాము ప్రకటించిన విధంగా కరీంనగర్ లోని అక్షయ మీటింగ్ హాల్ లో వేచి ఉన్నప్పటికీ రసమయి గానీ ఆయన తరఫున ఎవరూ అక్కడికి రాకపోవడంతోనే రసమయిపై ఫిర్యాదు చేస్తున్నట్టు హరి ప్రసాద్ రెడ్డి కవ్వంపల్లి అనూరాధ సిపి గౌస్ ఆలంకు తెలిపారు.



# మైనార్టీల అభ్యున్నతి కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యం

**• ఇఫ్తార్ విందులు సోదర భావాన్ని పెంపొందిస్తాయి • మైనార్టీలకు 4% శాతం రిజర్వేషన్ కల్పించింది కాంగ్రెస్ ప్రభుత్వమే • పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయరమణ రావు**

**పెద్దపల్లి ప్రతినిధి (ది క్రైమ్ న్యూస్):** పవిత్ర రంజాన్ మాసం సందర్భంగా ఉపవాస దీక్షలు చేపట్టిన ముస్లిం సోదరులకు స్థానిక ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు పెద్దపల్లి పట్టణంలోని ఎం.బి గార్డెన్స్ లో ఇఫ్తార్ విందును ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే విజయరమణ రావు మాట్లాడుతూ తెలంగాణలో మైనార్టీల అభివృద్ధి కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యమని, మైనారిటీలకు నాలుగు శాతం రిజర్వేషన్ కల్పించి వారికి చదువు, ఉద్యోగాలలో పురోగతిని కల్పించింది కాంగ్రెస్ ప్రభుత్వమేనని, రానున్న రోజుల్లో యువ వికాసం ద్వారా మైనార్టీ యువకుల ఆర్థిక అభివృద్ధికి తోడ్పాటునందిస్తామని, ఇఫ్తార్ విందులు సోదర భావాన్ని పెంపొందిస్తాయని ఎమ్మెల్యే చింతకుంట విజయరమణ రావు అన్నారు. ఆదివారం రోజున పవిత్ర రంజాన్ పురస్కరించుకొని స్థానిక ఎంబీ గార్డెన్లో ముస్లిం సోదరులకు ఘనంగా ఇఫ్తార్ విందు నిర్వహించడం జరిగిందని నియోజకవర్గంలో ముస్లింల అభ్యున్నతికి కాంగ్రెస్ పార్టీ కృషి చేస్తుందని, ఎమ్మెల్యే గా గెలుపొంది నపట్టినుండి పెద్దపల్లి పట్టణంలో ముస్లింల స్మశాన వాటికకు (ఖాబ్రిస్తాన్) పెద్దపల్లి మండలంలోని రాఘువాపూర్ సమీపంలో రెండు ఎకరాల స్థలం కేటాయించి దాని అభివృద్ధికి నిధులు కేటాయించడం జరిగిందని, పేద ముస్లిం సోదరుల కోసం రాజీవ్ యువ వికాసం ద్వారా వారి ఆర్థిక అభివృద్ధికి తోడ్పాటు జరుగుతుందని తెలిపారు. నియోజకవర్గంలో ఇండ్లు లేని నిరుపేద కుటుంబాలకు ఇందిరమ్మ ఇండ్లు కేటాయిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ముస్లిం మత పెద్దలు, కాంగ్రెస్ మైనార్టీ నాయకులు, కాంగ్రెస్ నాయకులు అధిక సంఖ్యలో ముస్లిం యువత పాల్గొన్నారు.



# ప్రజలకు ఇచ్చిన మాట నిలబెట్టుకున్నాం..

**• ప్రభుత్వ విప్ అడ్లూరి లక్ష్మణ్ కుమార్‌కు ఘన స్వాగతం**

**ధర్మారం, మార్చి23 (ది క్రైమ్ న్యూస్ ):** ప్రజలకు ఇచ్చిన మాట కోసం బీసీ రిజర్వేషన్ ఎస్సీ వర్గీకరణ ఆమోదం తెలిపిన కాంగ్రెస్ పార్టీ అని అన్నారు ప్రభుత్వ విప్ అడ్లూరి లక్ష్మణ్ కుమార్ బీసీ రిజర్వేషన్ 42 శాతం ఎస్సీ వర్గీకరణ ఆమోదం పొంది మొదటి సారి ధర్మపురి నియోజకవర్గంలో అడుగు పెడుతున్న సందర్భంగా ధర్మారం మండలంలోని మల్లాపూర్ ఎక్స్ రోడ్ వద్ద ప్రభుత్వ విప్ అడ్లూరి లక్ష్మణ్ కుమార్ కు ఘన స్వాగతం పలికిన కాంగ్రెస్ శ్రేణులు, తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా బిసి కులగణన చేపట్టి 42 శాతం రిజర్వేషన్ తో పాటు ఎస్సీ కుల వర్గీకరణ ఆమోదం కోసం చట్ట సభల్లో ఆమోదం పొందిన సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మరియు మంత్రులకు అభినందనలు తెలుపుటకు విజయోత్సవ కార్యక్రమానికి వస్తున్న ప్రభుత్వ విప్ అడ్లూరి లక్ష్మణ్ కుమార్ కు అభిమానులు కాంగ్రెస్ పార్టీ శ్రేణులు ఘన స్వాగతం పలికారు. అనంతరం బైక్ ర్యాలీ నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా ప్రభుత్వ విప్ అడ్లూరి మాట్లాడుతూ.. కాంగ్రెస్ పార్టీ మేనిఫెస్టోలో పెట్టిన ప్రజలకు ఇచ్చిన మాట కోసం 30 సంవత్సరాల నుండి అమలు కానీ బీసీ ఎస్సీ బిల్లు అసెంబ్లీలో ఆమోదం పొందినదుకు రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రాహుల్ గాంధీ ఉప ముఖ్యమంత్రి బట్టి విక్రమార్క మంత్రులు ఉత్తం కుమార్ రెడ్డి రాజనర్సింహా పొన్నం ప్రభాకర్ మరియు మిగితా మంత్రులకు ఉమ్మడి కరీంనగర్ జిల్లా ధర్మపురి నియోజకవర్గ ప్రజల తరపున అభినందన కృతజ్ఞతలు తెలుపుతున్నామని అన్నారు. ఇంత పెద్ద ఎత్తున తరలి వచ్చిన అభిమానులకు పార్టీ కార్యకర్తలకు ధన్యవాదాలు తెలిపారు





# పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం




**ముత్తారం.మార్చి.23.(ది క్రైమ్ న్యూస్):** ముత్తారం మండలం అడవిశ్రీరాంపూర్ జడ్పీహెచ్ఎస్ పాఠశాలలో 1988-89లో పదవ తరగతి వరకు చదివిన పూర్వ విద్యార్థులు ఆదివారం ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు.ఈ సందర్భంగా ఎక్కడెక్కడో వివిధ రంగాలలో స్థిరపడిన వారందరూ సుమారు 40 మందికి పైగా స్నేహితులంతా పాఠశాలకు చేరుకొని వారి గత జ్ఞాపకాలను గుర్తు చేసుకొని ఆనందంగా గడిపారు. 36 సంవత్సరాల తర్వాత కలుసుకున్న వారంతా ఒకరినొకరు పలకరించుకొని వారి జీవన స్థితిగతులను పంచుకొని రోజంతా గురువులతో ఆనందంగా గడిపారు. గురువులకు పూలమాలలు, శాలువాలతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో గురువులు ఐలయ్య, కేదార్, రాజయ్య, లక్ష్మీనారాయణ,రవీందర్, పూర్వపు విద్యార్థులు పాల్గొన్నారు.

## ఉద్యమ అమరుల త్యాగాల సాక్షిగా వర్గీకరణ సాధించాం

**- ఎస్సీ వర్గీకరణకు చట్టబద్ధతపై నాగేపల్లిలో సంబురాలు**

**రామగిరి(ది క్రైమ్ న్యూస్)మార్చి 23:** సుదీర్ఘ పోరాట ఫలితంగా ఎస్సీ వర్గీకరణ సాధ్యం కావడంతో ఆదివారం రామగిరి మండలం నాగేపల్లి గ్రామంలో ఎమ్మార్పీఎస్ అనుబంధ విభాగాల ఆధ్వర్యంలో ఎమ్మార్పీఎస్ శ్రేణులు సంబురాలు జరుపుకున్నారు. నాగేపల్లి లో ఎమ్మార్పీఎస్ అనుబంధ విభాగాల ఆధ్వర్యంలో మాదిగ అమరుల త్యాగ ఫలంగా వారి త్యాగాలను తలుచుకుంటూ ఉద్యమనేత ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపకుడు మందకృష్ణ మాదిగ చిత్రపటానికి క్షీరాభిషేకం నిర్వహిచారు.ఈ సందర్భగా ఎమ్మార్పీఎస్ నాయకులు మాట్లాడుతూ.. వర్గీకరణ కోసం ఎంతోమంది త్యాగాలు చేసినట్లు చెప్పారు. వర్గీకరణకు మద్దతు పలికిన రాజకీయ పక్షాలకు కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో మాదిగ శక్త మంథని నియోజకవర్గ అధ్యక్షులు మడిపల్లి మొగిలి, రామగిరి మండల అధ్యక్షులు గద్దల కుమార్, గొల్లపల్లి రమేష్, శనిగరం వెంకటేష్, రామిండ్ల రవి, శనిగరం శంకర్ తదితరులు పాల్గొన్నారు.



## భగత్ సింగ్ చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు

**- కాంగ్రెస్ నాయకులు మహ్మద్ అఫ్జల్ ఖాన్**



**శామీర్ పేట, మార్చ్ 23 (ది క్రైమ్ న్యూస్):** భగత్ సింగ్ దేశం కోసం ప్రాణాలర్పించిన యోధుడని అఫ్జల్ ఖాన్ అన్నారు. ఆదివారం శామీర్ పేట్ లో భగత్ సింగ్ వర్ధంతి సందర్భంగా సీనియర్ ఉద్యమ కారులు కాంగ్రెస్ నాయకులు మహ్మద్ అఫ్జల్ ఖాన్ భగత్ సింగ్ చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా అఫ్జల్ ఖాన్ మాట్లాడుతు భగత్ సింగ్ దేశ భక్తి అపారమైనదని, ఆయన తన పోరాట పటిమ తో ఆంగ్లేయుల కు చెమటలు పట్టించారని తెలిపారు. దేశ స్వాతంత్ర్యం కోసం అహర్నిశలు ఉద్యమించి, ఆంగ్లేయుల ను గడగడ లాడించి, ఉక్కిరిబిక్కిరి చేశారని, చివరకు భారత మాత కోసం నవ్వుతు ఉరి కుంభం ఎక్కారని ఆయన త్యాగాన్ని దేశ ప్రజలు ఎప్పటికి మరవరని అఫ్జల్ ఖాన్ అన్నారు. భగత్ సింగ్ ఆశయాలు మరువరాదని అఫ్జల్ ఖాన్ యువతకు సూచించారు. ఈ కార్యక్రమంలో మహ్మద్ అఫ్జల్ ఖాన్ తో పాటు నాయకులు పి నర్సింహా రెడ్డి, అబ్దుల్ రహీం,అజీం ,అనిల్, కిరణ్ ,అయాన్ తదితరులు పాల్గొన్నారు.

## మత సామరస్యాలకు ప్రతీక ఇఫ్తార్ విందు కార్యక్రమం

**- జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ, శాసనసభ్యులు గండ్ర సత్యనారాయణ రావు**



**భూపాలపల్లి, మార్చి - 23:(ది క్రైమ్ న్యూస్):** ఆదివారం భూపాలపల్లి భారత్ ఫంక్షన్ హాలులో రాష్ట్ర ప్రభుత్వం తరుపున ఏర్పాటు చేసిన ఇఫ్తార్ విందు కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ, భూపాలపల్లి శాసన సభ్యులు గండ్ర సత్యనారాయణ రావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పవిత్ర రంజాన్ మాసంలో ఉపవాస దీక్షలో ఉండే ముస్లిం సోదరుల కోసం ఏర్పాటు చేసే ఇఫ్తార్ విందు మతసామరస్యానికి ప్రతీకగా నిలుస్తుందని అన్నారు. ముస్లింలు రంజాన్ మాశాన్ని భక్తిశ్రద్ధలతో కఠోర ఉపవాసాలతో నిర్వహిస్తారన్నారు. పవిత్ర రంజాన్ మాసంలో ఆచరించే ఉపవాస దీక్షలు ముస్లిం సోదరులకు ఇచ్చే ఇఫ్తార్ విందు లాంటి కార్యక్రమాలు ప్రజలలో సోదర భావాన్ని పెంపొందిస్తాయని ఈ సందర్భంగా రంజాన్ మాస విశిష్టతను కొనియాడారు. అన్ని మతాల సారాంశం ప్రజలందరూ సోదర భావంతో జీవించాలని అన్నారు. సామూహిక నమాజ్ అనంతరం ఉపవాస దీక్ష చేపట్టిన ముస్లింలకు ఫలహారాలు తినిపించి ఉపవాస దీక్ష విడిపించారు. ఈ కార్యక్రమంలో ముస్లింలు తదితరులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## మానకొండూర్‌లో సాదారణ వాహన తనిఖీలు



**మానకొండూర్ (ది క్రైమ్ న్యూస్):** కరీంనగర్ జిల్లా మానకొండూర్ మండలకేంద్రంలో శనివారం ఉదయం స్థానిక పోలీసులు సాదారణ వాహన తనిఖీలు నిర్వహించారు.ద్విచక్ర వాహనాలను, ఆటోలను ఆపి వాహన ధృవపత్రాలను పరిశీలించారు.రహదారి పన్ను, వాహన ఇన్సురెన్స్ లేని వాహనాలకు ఫైన్ విధించారు. ద్విచక్ర వాహనదారులు తప్పకుండా హెల్మెట్ దరించాలని వాహనదారులకు సూచించారు. ఏఎస్ఐ జమాలుద్దిన్, కానిస్టేబుళ్లు రాజయ్య, శంకర్, శ్రీనివాస్ వాహన తనిఖీలో పాల్గొన్నారు.

## చేతి పంపులకు మరమ్మతులు కరువు

**- ప్రజలకు, ప్రయాణికులకు తప్పని త్రాగునీటి ఇబ్బందులు**



**ముత్తారం.మార్చి.23.(ది క్రైమ్ న్యూస్):** ముత్తారం మండలం హరిపురం గ్రామంలో చేతిపంపు పాడై 6 నెలలు అయినా పట్టించుకునే అధికారులు కరువైనట్లు కనిపిస్తుంది.ఇట్టి విషయంపై జిపి కార్యదర్శికి గ్రామస్తులు తెలుపగా పంచాయతీలో నిధులు లేవనే సమాధానం ఇచ్చినట్లు గ్రామంలో జోరుగానే ప్రచారం జరుగుతుంది. దీంతో స్థానిక ప్రజలు, ప్రయాణికులు నీటి కోసం ఇబ్బందులు పడుతున్నారని అదికూడా గ్రామంలోని ప్రధాన చౌరస్తా (బస్టాండ్) వద్ద ఉన్న చేతిపంపు పాడై..ఆరు నెలలవుతున్న కూడా పట్టించుకున్న నాథుడు లేక తుప్పు పట్టిపోయే పరిస్థితి కనిపిస్తుంది.నిత్యం ప్రయాణికులు ప్రయాణించే రహదారి అయినందున వాహనదారులు కొద్దిపాటి సేద తీర్చుకోవడం కోసం స్థానిక బస్టాండ్లో ఉండేందుకు ప్రయత్నిస్తున్న తరుణంలో పక్కనే ఉన్న చేతిపంపు త్రాగు నీరు రాక అనేక ఇబ్బందులు పడుతున్నారు. అంతేకాకుండా గ్రామ పంచాయతీలో గత ఆరు నెలలుగా 2 నుండి 3 చేతి పంపులు పని చేయడం లేదు.ఇట్టి విషయం పైన గ్రామ పంచాయతీ కార్యదర్శిని అడుగుతే గ్రామ పంచాయతీలో నిధులు లేక మరమ్మతులు చేపట్టడం లేదు అనే సమాధానం తెలియడంతో ప్రజలు ఎవరికి చెప్పుకోవాలో తెలియక తాగునీటి ఇబ్బందులు ఎదుర్కొం టున్నామని గ్రామస్తులు తెలిపారు. గ్రామంలో ప్రతి ఇంటి నుండి ఇంటి పన్ను,నీటి పన్ను వసూలు చేసి డబ్బులను ఏం చేశారనే విషయం గ్రామంలో ప్రశ్నార్థకంగా మారింది. ప్రజలతో పన్నులను కట్టించుకుని ఆ డబ్బులతో పారిశుద్ధ్య కార్మికులకు జీతాలను విడుదల చేశారా లేక గ్రామ సమస్యలకు ఖర్చు పెట్టారా అనే సమాచారం తెలియడం లేదనే ప్రచారం జోరుగానే సాగుతుంది. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి తక్షణమే చర్యలు తీసుకోవాలని గ్రామస్తులు కోరుతున్నారు.

# తాజ్‌పూర్‌లో 'రంజాన్ తోఫా' పంపిణీ చేసిన ర్యాకల శ్రీనివాస్



**భువనగిరి, మార్చి23 (ది క్రైం న్యూస్):** భువనగిరి మండలంలోని తాజ్‌పూర్ గ్రామంలో పేద ముస్లిం కుటుంబాలకు ఆదివారం ఆర్ ఎస్ కే ఫౌండేషన్ అధినేత, సామాజికవేత్త, బీఆర్ఎస్ జిల్లా నాయకుడు డాక్టర్ ర్యాకల శ్రీనివాస్ రంజాన్ తోఫాను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. పవిత్ర రంజాన్ మాసంలో కఠిన ఉపవాస దీక్షలు పాటిస్తున్న ఆయా పేద ముస్లిం కుటుంబాలు సంతోషంగా పండుగ జరుపుకోవాలనే ఉద్దేశంతోనే తాజ్‌పూర్ గ్రామంలోని మజీద్- ఏ- అబ్దుల్లా వద్ద సుమారు 110 కుటుంబాలకు తన సొంత నిధులతో నిత్యావసర సరుకులు కొనుగోలు చేసి పంపిణీ చేయడం జరిగిందన్నారు. యాదాద్రి భువనగిరి జిల్లా వ్యాప్తంగా కుల మతాలకతీతంగా హిందూ ముస్లింలు అన్నదమ్ముల వలె కలిసిమెలిసి ఉంటు సంతోషంగా రంజాన్ వేడుకలు జరుపు కోవాలని శ్రీనివాస్ ఈ సందర్భంగా విజ్ఞప్తి చేశారు. బీఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు జనగం పాండు మాట్లాడుతూ.. సామాజిక సేవా కార్యక్రమాలే మాత్రమే కాకుండా ఒక రాజకీయ నాయకుడుగా పేదలకు నిత్యం అండగా ఉంటూ పలుసేవ కార్యక్రమాలు చేపడుతున్న డాక్టర్ ర్యాకల శ్రీనివాస్‌ను అభి నందించారు. భవిష్యత్తులో ఇలాంటి సేవా కార్యక్రమాలు మరిన్ని చేపట్టాలని ఆయన శ్రీనివాస్‌కు సూచించారు. ఈ కార్యక్రమంలో మాజీ సింగిల్ విండో చైర్మన్ ఎడ్ల సత్తి రెడ్డి, మాజీ జెడ్పీటీసీలు సుబ్బురి బీరు మల్లయ్య, సందెల సుధాకర్, మాజీ ఎంపీపీలు కేశపట్నం రమేష్, అతికం లక్ష్మీనారాయణ, బీఆర్ఎస్ పార్టీ ప్రధాన కార్యదర్శి నీలం ఓం ప్రకాష్ గౌడ్, భువనగిరి పట్టణ అధ్యక్షుడు ఎవి కిరణ్ కుమార్, ప్రధాన కార్యదర్శి రచ్చ శ్రీనివాస్ రెడ్డి, మదర్ డైరీ డైరెక్టర్ కస్తూరి పాండు, మాజీ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ అబ్బ గాని వెంకట్ గౌడ్, తాజ్ పూర్ మాజీ సర్పంచ్ బొమ్మారం సురేష్, అనంతా రం మాజీ సర్పంచ్ చిందం మల్లికార్జున్, బీఆర్ఎస్ పార్టీ నాయకుడు ఒరగంటి రమేష్ గౌడ్, కుతాటి సురేష్, వల్లపు విజయ్ కుమార్, పల్లెపాటి రవి కుమార్, బాత్కా అశోక్ తోపాటుముస్లిం వార్డు సభ్యులు, బీఆర్ఎస్ పార్టీ యువజన నాయకులు, ముస్లిం మైనార్టీ సోదరులు గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

## బత్తిని రాజుగౌడ్‌కు
# గౌరవ డాక్టరేట్ ప్రదానం



**మోత్కూరు, మార్చి 23 (ది క్రైం న్యూస్):** సామాజిక సేవకుడు బత్తిని రాజు గౌడ్ సేవలను అంతర్జాతీయ పీస్ విశ్వవిద్యాలయం గుర్తించి పాండిచ్చేరి తమిళనాడు పట్టణంలో ఆదివారం గౌరవ డాక్టరేట్ అందజేసింది. విశ్వవిద్యాలయ ఇంచార్జి ప్రతినిధులు, ప్రొఫెసర్ డాక్టర్ ఎస్ వల్లాధి, వైస్ ఛాన్సలర్ డాక్టర్ ఏ ప్రభోధ్ రాజేంద్రన్, చీఫ్ డైరెక్టర్ సౌత్ ఇండియా యుఎస్ఐపీసీ డాక్టర్ డి లక్ష్మీ కాంతం, చైర్మన్ ఎస్ఎఫ్ఎఆర్డీసీ డాక్టర్ వల్లభోడి వెంకటరత్నం, డైరెక్టర్ ఎన్ఆర్ఓలు బత్తిని రాజు గౌడ్ కి పట్టాని అందజేశారు. బత్తిని రాజు గౌడ్ చేపడుతున్న పేదలకు సాయం, విద్యార్థులకు చేయూత, వృద్ధులకు ఆసరా తదితర పనులను పరిశీలించి గౌరవ డాక్టరేట్ అందించాలని ఎంపిక చేశారు. సమాజ అభివృద్ధికి సహకరించిన రాజు గౌడ్ పనితీరు అభినందనీయమని అతిథులు అభినందించారు. ఈ సందర్భంగా డా రాజు గౌడ్ మాట్లాడుతూ.. అవార్డులు ఆభరణం కాదని, అవి మరింత బాధ్యతను పెంచుతాయన్నారు. ఈ అవార్డు అందించినందుకు విశ్వవిద్యాలయ ప్రతినిధులకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. తోటివారికి సాయమందించడమే తన లక్ష్యమన్నారు. మానవ సేవయే మాధవ సేవ అని అన్నారు.

# స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించాలి



**మోత్కూరు, మార్చి 23 (ది క్రైం న్యూస్):** కాంగ్రెస్ ప్రభుత్వం తక్షణమే స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించాలని బీజేపీ జిల్లా కౌన్సిల్ మెంబర్ ఎడ్ల రాము ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఆదివారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ.. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి 14 నెలలు పూర్తవుతున్నా ఇంకా స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించకపోవడం ఏమిటని ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. అలాగే రాష్ట్రంలో ఇప్పటికీ మంత్రివర్గ విస్తరణ చేయకపోవడం ఏంటని ప్రశ్నించారు. రాష్ట్రంలో రేషన్ కార్డులు ఇస్తామని, ఇందిరమ్మ ఇల్లు ఇస్తామని, మహిళలకు రూ. 2500 ఇస్తామని, తులం బంగారం ఇస్తామని అమలు చేయలేని హామీలు ఇచ్చిన కాంగ్రెస్ పార్టీకి స్థానిక సంస్థల ఎన్నికలలో ప్రజలే బుద్ధి చెప్తారని అన్నారు. తెలంగాణలో బీజేపీ అధికారంలోకి రావడం ఖాయమన్నారు.

## రాష్ట్ర బడ్జెట్‌లో చేతి వృత్తిదారుల
## సంక్షేమానికి 25 వేల కోట్లు కేటాయించాలి



**మోత్కూరు, మార్చి 23 (ది క్రైం న్యూస్):** చేతి వృత్తుల సంక్షేమానికి బడ్జెట్లో 25 వేల కోట్ల రూపాయలు రాష్ట్ర ప్రభుత్వం కేటాయించాలని తెలంగాణ చేతి వృత్తిదారుల సమన్వయ కమిటీ జిల్లా కన్వీనర్ బోలగాని జయరాములు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఆదివారం మోత్కూరులోని గెస్ట్ హౌస్లో చేనేత కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి గుండు వెంకట నర్సు అధ్యక్షతన జరిగిన సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. రాష్ట్రంలో 25 లక్షల మంది చేతివృత్తులు చేస్తు జీవనం సాగిస్తున్నారని తెలిపారు. రాష్ట్రంలో వృత్తులు, కులాల ప్రాతిపదికన 20 సహకార సంస్థలు కల్లుగీత, రజక, నాయి బ్రాహ్మణ, వడ్డెర, మేదర, విశ్వబ్రాహ్మణ, కుమ్మరి, ఉప్పర కృష్ణబలిజ, వాల్మీకి బోయ, బట్రాజ, పెరిక ముదిరాజ్, యాదవ, మున్నూరు కాపు, పద్మశాలి, మేర, గంగపుత్ర, లింగాయత్, ఈ బీసీ సహకార సంస్థలు ఉన్నాయని చెప్పారు. రాష్ట్ర బడ్జెట్లో 3,04,965 కోట్లలో కల్లుగీత సహకార సంస్థ కు 68 కోట్లు, మిగతా 19 సహకార సంస్థలకు 50 కోట్లు చొప్పున కేవలం 1018 కోట్లు, ఎంబీసీ కార్పొరేషన్ కు 400 కోట్లు మాత్రమే కేటాయించారని అన్నారు. సమావేశంలో తెలంగాణ గొర్రెల, మేకల పెంపకం దారుల సంఘం జిల్లా కార్యదర్శి మద్దెపురం రాజు, తెలంగాణ రజక వృత్తిదారుల సంఘం జిల్లా కార్యదర్శి వడ్డెబోయిన వెంకటేష్, తెలంగాణ క్షౌర వృత్తిదారుల సంఘం జిల్లా కన్వీనర్ వేముల బిక్షం, తెలంగాణ మత్స్య కార్మిక సంఘం జిల్లా కన్వీనర్ పోతరబోయిన సత్యనారాయణ, కల్లుగీత కార్మిక సంఘం రాష్ట్ర కమిటీ సభ్యుడు బత్తిని బిక్షం, మహిళా నాయకురాలు రాచకొండ రాములమ్మ, గుండు లక్ష్మి, రజక వృత్తిదారుల సంఘం జిల్లా నాయకుడు మెతుకు అంజయ్య, కుర్మేటి యాదయ్య తదితరులు పాల్గొన్నారు.

## వంట కార్మికుల సమస్యల పరిష్కారం
# కోసం ఈ నెల 26న ఛలో ఇందిరా పార్క్

**- ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎండీ ఇమ్రాన్ పిలుపు**



**భువనగిరి, మార్చి23 (ది క్రైం న్యూస్):** మధ్యాహ్న భోజన వంట కార్మికులకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఎన్నికల సందర్భంగా ఇచ్చిన హామీలను అమలు చేయాలని డిమాండ్ చేస్తూ ఏఐటీయూసీ ఆధ్వర్యంలో ఈ నెల 26 న హైదరాబాద్‌లోని ఇందిరా పార్క్ వద్ద జరిగే ధర్నాకు జిల్లా వ్యప్తంగా ఉన్న మధ్యాహ్న భోజన వంట కార్మికులు అధిక సంఖ్యలో హాజరై జయప్రదం చెయాలని ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎండీ ఇమ్రాన్ పిలుపునిచ్చారు. ఆదివారం ఛలో ఇందిరా పార్క్ కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని భువనగిరిలో నిర్వహించిన వంట కార్మికుల ముఖ్య నాయకుల సమావేశానికి ఇమ్రాన్ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఇమ్రాన్ మాట్లాడుతూ.. కోడి గుడ్లు, వంట గ్యాస్ ప్రభుత్వమే సరఫరా చేయాలని, మార్కెట్ ధరలకు అనుగుణంగా మెనూ ఛార్జీలు పెంచాలని, రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల మేనిఫెస్టోలో పెట్టిన విధంగా మధ్యాహ్న భోజనం కార్మికులకు నెలకు రూ. 10 వేలు వెంటనే ఇచ్చి తమ హామీలను నిలబెట్టుకోవాలని డిమాండ్ చేశారు. తమ డిమాండ్ల సాధనకై ఈ నెల 26వ తేదీన ఇంద్రపార్క్ వద్ద జరిగే రాష్ట్ర వ్యాప్త ధర్నాకు యాదాద్రి భువనగిరి జిల్లా వ్యప్తంగా ఉన్న మధ్యాహ్న భోజన వంట కార్మికులు అధిక సంఖ్యలో హాజరై జయప్రదం చేయాలనీ పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయుసీ జిల్లా కార్యవర్గ సభ్యుడు సామల శోభన్ బాబు, మధ్యాహ్న భోజన పథకం వర్కర్స్ యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి ముంతాజ్ బేగం, నాయకురాలు నిర్మల, సంధ్య, మమత, రమ, వరలక్ష్మి, రత్న, జాన్సీ, రూప, మున్ని, లక్ష్మి, రేణుక, వెంకటమ్మ, పారిజాత, పుష్ప, గంగమ్మ, తదితరులు పాల్గొన్నారు.

# కృషి ఐటీఐ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం



**భువనగిరి, మార్చి23(ది క్రైం న్యూస్):** కృషి ఐటీఐ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం రేణుక ఎల్లమ్మ తల్లి టెంపుల్ ఎస్వీ కన్వెన్షన్ హాల్లో ఆత్మీయ సమ్మేళనం చాలా ఘనంగా జరుపుకున్నారు. 2010-2012 బ్యాచ్ విద్యార్థులు రీ యూనియన్ ప్రోగ్రాంను ఎంతో ఉత్సాహంగా ఉల్లాసంగా ఆత్మీయంగా పుష్కరకాలంగా కోర్సు పూర్తి చేసి జీవితంలో సక్సెస్ సాధించిన విద్యార్థులను ఉద్దేశించి కృషి ఐటిఐ కరస్పాండెంట్ దరిపల్లి ప్రవీణ్ కుమార్ మాట్లాడుతూ.. జేఎల్ఎం, డిఫెన్స్ ఆర్మీ, నావిలలో సెల్ఫ్ ఫైనాన్స్ సంస్థలలో, దేశ విదేశాలలో కృషి ఐటీఐలో కోర్సు పూర్తి చేసిన వెంటనే ఎంతో విజయవంతంగా గవర్నమెంట్ సంస్థలలో విధులు నిర్వహిస్తున్న విద్యార్థులకు శుభాకాంక్షలు తెలియజేశారు. కృషి ఐటిఐ చైర్మన్ దరిపల్లి నవీన్ కుమార్ మాట్లాడుతూ.. పౌండర్ దరిపల్లి అనంతరాములు స్థాపించిన సంవత్సరం నుండి ఎదుర్కొన్న ఒడిదుడుకులను వివరించారు. కృషి ఐటిఐ స్థాపించి 1981 నుండి 2025 వరకు ఎంతో మందికి గవర్నమెంట్ ప్రైవేట్ సంస్థలలో దేశ విదేశాలలో ఉద్యోగాలు సాధిస్తున్నందుకు ఎంతో ఆనందంగా ఉందని అన్నారు. ఈ కార్యక్రమానికి పూర్వ అధ్యాపకులు మోహన్ రెడ్డి, పాండురంగం, అశోక్, దేవేందర్ పాల్గొని విద్యార్థులకు దిశా నిర్దేశం చేశారు. తదనంతరం విద్యార్థుల ఆట పాటలతో రోజంతా ఎంతో ఉత్సాహంగా గడిపారు. ఇలాంటి రోజులు మళ్లీ రావని పుష్కరకాలంగా కలిసి మెలిసి చదువుకున్న వారి యొక్క అనుభవాలను. నెమరు వేసుకున్నారు. తదనంతరం విద్యార్థుల సంస్కృతి కార్యక్రమాలు ఎంతో అలరించాయి. ఇలాంటి వేడుకలను ప్రతి సంవత్సరం జరుపుకోవాలని కరస్పాండెంట్ దరిపల్లి ప్రవీణ్ కుమార్ అన్నారు. ఈ కార్యక్రమంను విజయవంతంగా పూర్తి చేయుటకు కృషి ఐటిఐ పూర్వ విద్యార్థులు 2010-12 విద్యా సంవత్సరం విద్యార్థులు హరీష్, జ్ఞానేశ్వర్ బాబు, వినయ్ కష్టం ఎంతో ఉందని కృషి ఐటిఐ కరస్పాండెంట్ దరిపల్లి ప్రవీణ్ కుమార్ అన్నారు. తదనంతరం విద్యార్థులు ఉదయం నుండి రాత్రి వరకు వారి యొక్క అనుభవాలను పంచుకుంటూ రోజంతా ఎంతో ఉత్సాహంగా గడిపారు.

## ఘనంగా రాష్ట్ర ఎస్సీ కార్పొరేషన్
# చైర్మన్ ప్రీతం జన్మదిన వేడుకలు



**భువనగిరి టౌన్, మార్చి 23 (ది క్రైం న్యూస్):** రాష్ట్ర ఎస్సీ కార్పోరేషన్ చైర్మన్ రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ ఎస్సీ విభాగం అధ్యక్షుడు నాగరిగారి ప్రీతం జన్మదినం సందర్భంగా జిల్లా కాంగ్రెస్ పార్టీ ఎస్సీ విభాగం ఆధ్వర్యంలో ఆదివారం పట్టణంలోని గ్రేస్ చిల్డ్రన్ హోమ్‌లో విద్యార్థుల నడుమ కేక్ కట్ చేసి వేడుకలు జన్మదిన ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కాంగ్రెస్ పార్టీ ఎస్సి విభాగం అధ్యక్షు దర్గాయి హరి ప్రసాద్ మాట్లాడుతూ.. విద్యార్థి దశ నుంచి పార్టీలో సమాజ సేవలో కష్ట పడుతూ జాతీయస్థాయిలో గుర్తింపు తెచ్చుకొని కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడానికి ముఖ్య భూమిక పోషించిన తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ ఎస్సీ విభాగం అధ్యక్షుడు ప్రస్తుత రాష్ట్ర ఎస్సీ కార్పోరేషన్ చైర్మన్ నాగరి ప్రీతం భవిష్యత్తులో మరెన్నో పదవులు అనుభవించి ఉన్నత శిఖరాలు అధిరోహించాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నామని అన్నారు. అనంతరం విద్యార్థులకు అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకుడు నాగారం శంకర్, జిల్లా యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు మంగ ప్రవీణ్, కొండాపురం గణేష్, బట్టు సందీప్, ఎండి అసాద్, జలీల్ చిల్డ్రన్ హోమ్ నిర్వాహకులు వల్లూరి జాన్ ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## తాజ్‌పూర్‌లో ర్యాకల శ్రీనివాస్
## ఆధ్వర్యంలో రంజాన్ తోఫా పంపిణీ



**భువనగిరి, మార్చి23 (ది క్రైం న్యూస్):** పవిత్ర రంజాన్ మాసాన్ని పురస్కరించుకుని ఉపవాస దీక్షలు పాటిస్తున్న ముస్లీం కుటుంబాలకు ఆర్ఎస్‌కె ఫౌండేషన్ అధినేత సామాజికవేత్త బీఆర్ఎస్ జిల్లా నాయకుడు డాక్టర్ ర్యాకల శ్రీనివాస్ ఆధ్వర్యంలో భువనగిరి మండలంలోని తాజ్పూర్ గ్రామంలో ఉన్న మజీద్ ఏ అబ్దుల్లా వద్ద నిత్యవసర సరుకులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. సామాజిక సేవా కార్యక్రమాల్లో భాగంగా పవిత్ర రంజాన్ మాసంలో నిరుపేద ముస్లీం కుటుంబాలకు తమవంతు సహాయంగా అందించాలనే లక్ష్యంతో స్వచ్ఛందంగా సుమారు 110 కుటుంబాలకు నిత్యవసరాలు సరుకులు అందించడం జరిగిందని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు జనగాం పాండు, మాజీ సింగిల్ విండో చైర్మన్ ఎడ్ల సత్తి రెడ్డి, మాజీ జెడ్పీటీసీ సుబ్బురి బీరు మల్లయ్య, సందెల సుధాకర్, మాజీ ఎంపీపీలు కేశపట్నం రమేష్, అతికిం లక్ష్మీనారాయణ, నీలం ఓం ప్రకాష్ గౌడ్, ఎవి కిరణ్ కుమార్, ప్రధాన కార్యదర్శి రచ్చ శ్రీనివాస్ రెడ్డి, మదర్ డైరీ డైరెక్టర్ కస్తూరి పాండు, మాజీ వైస్ చైర్మన్ అబ్బ గాని వెంకట్ గౌడ్, తాజ్పూర్ మాజీ సర్పంచ్ బొమ్మారం సురేష్, అనంతారం మాజీ సర్పంచ్ చిందం మల్లికార్జున్, ఓరగంటి రమేష్ గౌడ్, కుతాటి సురేష్, వల్లపు విజయ్ కుమార్, పల్లెపాటి రవికుమార్, రాంపల్లి బాతుకు అశోక్, నాయకుడు ముస్లీం మైనార్టీ సోదరీ సోదరిమణులు, గ్రామపెద్దలు, గ్రామప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ మహేశ్వరి పద్య కావ్యం పుస్తకావిష్కరణ



**భూదాన్ పోచంపల్లి, మార్చి 23 (ది క్రైం న్యూస్):** పద్య కావ్యాలు తెలుగు భాషకు పట్టుకొమ్మలని భారత జాతీయ సాహితి పరిషత్ అధ్యక్షుడు కసిరెడ్డి వెంకటరెడ్డి అన్నారు. మండలంలోని గౌస్కొండ గ్రామంలో ఆదివారం గ్రామవాసీ డాక్టర్ పాండాల మహేశ్వర్ రచించిన తెలుగు భాష యశోభూషణం, శ్రీ మహేశ్వరి పద్య కావ్యాల పుస్తకావిష్కరణ నేతాజీ యుజన సమాఖ్య ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఆయన హాజరయ్యారు. ఈ సందర్భంగా పుస్తక ఆవిష్కరణ కార్యక్రమాలను నిర్వహించి అనంతరం ఏర్పాటుచేసిన సమావేశంలో మాట్లాడుతూ.. తెలుగు భాష పై మక్కువ ప్రేమతో ఎంతోమంది కవులు తమ సాహిత్యాన్ని పదం పెడుతూ తెలుగు భాష ప్రయోగం అత్యున్నత స్థాయికి తీసుకెళ్తున్నారని ఆయన అన్నారు. డాక్టరేట్ మహేశ్వర రచించిన తెలుగు భాష యశోభూషణం పై ఆయన చేసిన అధ్యయనం భాష పై ఆయనకున్న మక్కువ చూపిస్తుందని వారు తెలిపారు. ఆధునిక యుగంలో ఇంగ్లీష్ పదాల బారిన పడకుండా తెలుగును భాషను కాపాడుకోవడంలో తెలుగు వారందరం కృషి చేసే విధంగా తోడ్పడాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో వీరితోపాటు యాదాద్రి జిల్లా విద్యాశాఖ సెక్టోరియల్ ఆఫీసర్ జాతీయ సాహిత్య పరిషత్ కన్వీనర్ పెసర లింగారెడ్డి, ఎస్ఎల్ఎన్ఎస్ డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ తూర్పు మల్లారెడ్డి, యాదాద్రి జిల్లా జిరసం అధ్యక్షుడు డాక్టర్ పోరెడ్డి రంగయ్య, తెలంగాణ జానపదం కళల అధ్యక్షుడు బండి రాజుల శంకర్, తెలుగు ప్రొఫెసర్ రావిరాల స్వామి, గ్రామ మాజీ సర్పంచ్ ఫకీరు లావణ్య దేవేందర్ రెడ్డి, మాజీ ఎంపీటీసీ నాంపల్లి రవీందర్ రెడ్డి, తదితరులు ఉన్నారు.

## ఘనంగా ఎస్సీ కార్పోరేషన్ చైర్మన్
# ప్రీతమ్ పుట్టినరోజు వేడుకలు



**మోత్కూరు, మార్చి 23 (ది క్రైం న్యూస్):** తెలంగాణ రాష్ట్ర ఎస్సీ కార్పోరేషన్ చైర్మన్, రాష్ట్ర ఎస్సీ విభాగం అధ్యక్షుడు నాగరిగారి ప్రీతమ్ జన్మదిన వేడుకలను మున్సిపల్ కేంద్రంలోని అంబేద్కర్ చౌరస్తా వద్ద ఆదివారం ఘనంగా నిర్వహించారు. కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు. అనంతరం హైదరాబాదులోని ప్రీతం ఇంటికి వెళ్లి ఆయనకు పుష్పగుచ్ఛం అందజేసి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో డీసీసీ ఉపాధ్యక్షుడు పైళ్ల సోమిరెడ్డి, మండల కాంగ్రెస్ అధ్యక్షుడు వంగాల సత్యనారాయణ, మండల కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శులు జినుకల కనకయ్య, బుషిపాక రమేష్, మాజీ సర్పంచ్‌లు తండా సత్తయ్య, చేతరాసి వీరస్వామి, టౌన్ కాంగ్రెస్ అధ్యక్షురాలు అన్నెపు పద్మ, మార్కెట్ డైరెక్టర్ సమీరుద్దీన్, మండల ఉపాధ్యక్షుడు పమునుగుళ్ల రవి, మండల కాంగ్రెస్ కార్యదర్శులు కప్పే వెంకన్న, బత్తిని శేఖర్, టౌన్ కాంగ్రెస్ నాయకుడు కారుపోతుల వెంకన్న గౌడ్, పురుగుల నర్సింహా, గడ్డం లక్ష్మయ్య, ఎండి ఆయాజ్, మాజీ యూత్ అధ్యక్షుడు మెంట నగేష్, ఎన్ఎస్‌యుఐ మండల అధ్యక్షుడు నిమ్మల శ్రీనివాస్, యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు ఏరసానిపల్లి సందీప్, మండల కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు అవిశెట్టి కిరణ్, ఆకుల రవి, మైనార్టీ అధ్యక్షుడు ఎండి బాబర్, అన్నెపు నర్సింహా, గణగాని నగేష్, జానీ, అన్నెపు సతీష్, దాసరి ప్రవీణ్, గోపాల్దాస్ భిక్షం, కొక్కుల సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా పూర్వ విద్యార్థుల
# ఆత్మీయ సమ్మేళనం




**భూదాన్ పోచంపల్లి, మార్చి 23 (ది క్రైం న్యూస్):** మండలంలోని భీమనపల్లి గ్రామానికి చెందిన జిల్లా పరిషత్ ప్రాథమిక పాఠశాలకు చెందిన ఐదోతరగతి విద్యార్థులు తమ 25వ సిల్వర్ జూబ్లీ అపూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళన కార్యక్రమాన్ని ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా తమకు చదువు చెప్పిన గురువులందరినీ శాలువాలతో సన్మానించి అనంతరం వారితో కలిసి కేక్ కటింగ్ చేస్తారు. అనంతరం తాము చిన్ననాటి మధుర జ్ఞాపకాలను నెమరు వేసుకున్నారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయురాలు శివ జ్యోతి మాట్లాడుతూ.. పదవ తరగతి విద్యార్థులు పూర్వ విద్యార్థుల సమ్మేళనం నిర్వహించడం ఆనవాయితీ కానీ నేడు ఐదో తరగతి విద్యార్థులు కూడా తమ సిల్వర్ జూబ్లీని జరుపుకోవడం గొప్ప విషయమని ఆమె తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయుడు మురారి రెడ్డి, ఉషారాణి, యాదిరెడ్డి, ఝాన్సీ, విద్యార్థులు చిలువేరు శేఖర్, వరలక్ష్మి జ్యోతి, సంతోష, విజయలక్ష్మి, శివ, రవి, మల్లేష్, కనకేశ్వర్, రఘు, సిద్ధమ్మ, లింగమ్మ, తదితరులు ఉన్నారు.

# అఖిల భారత యువజన సమాఖ్య ఏఐవైఎఫ్

**- వలిగొండ మండల సమితి**
**- భగత్ సింగ్ నేషనల్ ఎంప్లాయిమెంట్ గ్యారెంటీ యాక్ట్ చట్టాన్ని అమలుచేయాలి: ఏఐవైఎఫ్**



**వలిగొండ, మార్చి 23 (ది క్రైం న్యూస్):** వలిగొండ మండల కేంద్రంలో ఏఐవైఎఫ్ ఆధ్వర్యంలో భగత్ సింగ్ రాజు గురు సుఖ్ దేవుల 94 వ వర్ధంతి ఘనంగా నివాళులు అర్పించడం జరిగినది. ఈ సందర్భంగా ఏఐవైఎఫ్ మండల ప్రధాన కార్యదర్శి సుద్దాల సాయికుమార్ మాట్లాడుతూ.. పరాయి పాలకులను దేశం నుండి తరిమికొట్టే మహోన్నతమైన పోరాటంలో పాల్గొనడంతో పాటు దేశ యువకులందరికి ఎంతో స్ఫూర్తిదాయకముని అన్నారు. భగత్ సింగ్, రాజు గురు, సుఖ్ దేవ్‌లు తమ చిన్న వయసులలోనే ఉరికంబాన్ని ముద్దాడి ఈ దేశం కోసం ప్రాణాలు అర్పించారు. వారి త్యాగాలు ఎంతో గొప్పవని అన్నారు. ఇప్పుడున్న పరిస్థితులలో అంతటి త్యాగాలు అవసరం లేకున్న కనీసం తమ హక్కుల కోసమై గలవేత్తవలసిన యువత ఈ దేశంలో యువత పెడదారిన పడుతుందని మద్యం మత్తు డ్రగ్స్, బెట్టింగులకు పాల్పడుతూ చెడు వ్యసనాలకు అలవాటై యువత చిన్న భిన్నం కావలసిన పరిస్థితి ఈ దేశంలో ఏర్పడ్డది. వీటి అన్నింటికీ కారణం యువతకు ఉపాధి లేకపోవడం అందుకే భగత్ సింగ్ నేషనల్ ఎంప్లాయిమెంట్ గ్యారెంటీ యాక్ట్‌ను పార్లమెంట్లో చట్టం చేసి యువతకు ఉపాధి మార్గాలు వేయవలసిందిగా కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నాం. ఈ కార్యక్రమంలో ఏఐవైఎఫ్ జిల్లా అధ్యక్షుడు ఎల్లంకి మహేష్, సీపీఐ మండల కార్యదర్శి పోలేపాక యాదయ్య, కనక బోయిన ఆంజనేయులు, సుదగాని మచ్చ గిరి, నలబాల సోమేశ్, నవీన్, పూదూరి నరేష్, బైకాని మల్లేష్, దుంప సంపత్, తదితరులు పాల్గొన్నారు.

## పార్టీ బలోపేతం కోసం కృషి చేసిన
# కార్యకర్తకు బీఆర్ఎస్ పార్టీలో గుర్తింపు లేదు

- క్యాన్సర్‌తో మృతి చెందిన సీనియర్ కార్యకర్త గోపరబోయిన బాలనందంను పట్టించుకోని బీఆర్ఎస్ పార్టీ
- కార్యకర్త కుటుంబ సభ్యులను పరామర్శించని నాయకులు

మేడ్చల్, మార్చి 23 (ది క్రైం న్యూస్): మేడ్చల్ మండల పరిధిలోని పూడూరు గ్రామానికి చెందిన గోపరబోయిన బాలనందం బీఆర్ఎస్ కార్యకర్త ఇటీవల క్యాన్సర్ వ్యాధితో పోరాడుతూ గత మంగళవారం మృతి చెందారు. ఆయన బీఆర్ఎస్ పార్టీలో క్రియాశీలకంగా వ్యవహరిస్తూ పార్టీ అభివృద్ధికి గత 15సంవత్సరాలుగా నిరంతరం కృషి కృషి చేశారని ఇటీవల ఆయన క్యాన్సర్ వ్యాధితో బాధపడుతూ మరణించారు. అయినప్పటికీ బీఆర్ఎస్ పార్టీ ఆయన సేవలను గ్రామ, మండల నాయకత్వం ఎందుకు గుర్తించడం లేదని వారి కుటుంబ సభ్యులు ప్రశ్నించారు. కనీస సమాచారం మండల అధ్యక్షుడికి, స్థానిక ఎమ్మెల్యే చామకూర మల్లారెడ్డికి ఇవ్వకపోవడం పట్ల కుటుంబ సభ్యులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. బీఆర్ఎస్ పార్టీలోకి క్రియాశీలమైన కార్యకర్తగా పనిచేస్తూ 2018లో జరిగిన అసెంబ్లీ సాధారణ ఎన్నికలలో మాజీ మంత్రి, ఎమ్మెల్యే చామకూర మల్లారెడ్డి గెలిపించి విశేషంగా కృషి చేశారు. అదేవిధంగా 2019లో జరిగిన పార్లమెంట్ సాధారణ ఎన్నికల్లో బీఆర్ఎస్ మల్కాజ్ గిరి పార్లమెంట్ అభ్యర్థి మర్రి రాజశేఖర్ రెడ్డి గెలిపినకు అప్పటి పూడూరు మాజీ సర్పంచ్ నాలబాపని నర్సింహ రెడ్డి, సర్పంచ్ బాబు యాదవ్‌లతో కలసి అహర్నిశలు పనిచేశారనీ ఇటీవల జరిగిన 2023లో జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో సైతం మాజీ మంత్రి మల్లారెడ్డి గెలుపునకు కష్టపడి పనిచేశారు. పూడూరు గ్రామంలో నూతనంగా నిర్మిస్తున్న శ్రీ పెద్దమ్మ తల్లి దేవాలయ నిర్మాణానికి తనవంతు సహాయ సహకారాలు అందించారని బీఆర్ఎస్ గ్రామ, మండల నాయకత్వం పార్టీకి ఆయన అందించిన సేవలను గుర్తించి ఆర్థికంగా ఆదుకోవాలని కుటుంబ సభ్యులు కోరుతున్నారు. గత ఏడు నెలలుగా క్యాన్సర్ వ్యాధితో బాధపడుతున్న కనీసం అటువైపు కన్నెత్తి గ్రామ బీఆర్ఎస్ నాయకులుపై ఆగ్రహం వ్యక్తం చేస్తున్న కుటుంబ సభ్యులు గోపురబోయిన నందం మాజీ హెూం శాఖ మంత్రి తుళ్ల దేవేందర్ గౌడ్‌కి వీర విధేయుడని మేడ్చల్ నియోజకవర్గం ఎమ్మెల్యేగా పనిచేస్తూ ఉమ్మడి రాష్ట్రం హెూం మంత్రిగా పనిచేసిన తుళ్ళ దేవేందర్ గౌడ్‌కి గోపరబోయిన బాలనందం అత్యంత క్రియాశీలమైన కార్యకర్తగా పనిచేశారని అలాంటి వ్యక్తి తెలంగాణ రాష్ట్రం కోసం ఉద్యమంలో పాల్గొని స్వరాష్ట్రకలను అలాగే కేసీఆర్ ప్రభుత్వం ఏర్పాటు చేయడానికి గ్రామంలో జెండా పట్టి తిరిగిన వ్యక్తిని బీఆర్ఎస్ నాయకులు పట్టించుకోవడంపై కుటుంబ సభ్యులు ఆవేదన వ్యక్తం చేశారు. బీఆర్ఎస్ పార్టీలో కార్యకర్తలకు గుర్తింపు లేదని బీఆర్ఎస్ పార్టీకి కార్యకర్తలు అంటే జెండాలు మోసే కూలీలాగా చూస్తున్నారని అన్నారు. టీఆర్ఎస్ నాయకులు ఇప్పటికైనా స్పందించి మృతుడి కుటుంబానికి ఆర్థిక సాయం అందజేయాలని పలువురు కోరారు.



# అనుమతుల్లేకుండా జోరుగా చెరువు మట్టి తరలింపు

- ఇటుక బట్టీలకు సాగుతున్న వ్యాపారం
- రోడ్లు ధ్వంసం.. పొంచిఉన్న ప్రమాదం
- పట్టించుకోని సంబంధిత అధికారులు

నర్సింహులపేట, మార్చి 23 (ది క్రైం న్యూస్):నర్సింహులపేట మండల వ్యాప్తంగా మట్టి మాఫియా బరి తెగిస్తోంది. మండలంలోని నర్సింహులపేట కుంట, పెద్దనాగారం ముత్యాలమ్మ చెరువులలో అక్రమంగా తరలింపు సాగిపోతోంది. ఆదివారం సెలవు దినం కావడంతో క్షేత్రస్థాయిలో ఉద్యోగులు అటుగా కన్నెత్తి చూడటం లేదు. పెద్దనాగరం ఇటుక బట్టులకు శివారు ప్రాంతాల్లో అర్ధరాత్రి పూట మట్టి అక్రమ రవాణాకు అక్రమార్కులు ఆద్యం పోస్తున్నారు. చూసేవారికి మట్టే అనిపిస్తుంది కానీ అది దొంగిలించే వాడికి లక్షల రూపాయల ఆదాయం తెచ్చి పెడుతుంది. ఇంత తతంగం నడుస్తున్నా ఈ మట్టి అక్రమ రవాణా పై అసలు ఏ శాఖకు అడ్డుకట్ట వేసే అధికారం ఉందనే సందేహం కలుగుతుంది. ఎన్నో మార్లు మట్టి అక్రమ రవాణా పై రెవెన్యూ శాఖకు, ఇరిగేషన్ శాఖకు, పోలీస్ శాఖకు పలుమార్లు ఫిర్యాదులు చేసినా ఏ శాఖ కూడా సక్రమంగా స్పందించకపోవడం పై అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. రాత్రి వేళల్లో ట్రాక్టర్లు, టిప్పర్ల ద్వారా మట్టి తరలింపుతో పల్లెలు ప్రశాంతత కోల్పోతున్నాయి. ఇదే అదనుగా అక్రమార్కులు కోట్ల రూపాయల విలువచేసే మట్టిని ఖాళీ చేస్తున్నారు. దీంతో దందా నడిపిస్తున్నదెవరు..? అడ్డుకట్ట వేసే శాఖ ఎవరిది..? ప్రభుత్వ ఖజానాకు గండి కొడుతున్నా పట్టించుకునే నాథుడే లేడా అనే సందేహాలు సర్వత్రా వ్యక్తమవుతున్నాయి.



**అధికారుల కనుసైగల్లో అక్రమ మట్టి**

మట్టిని యథేచ్ఛగా కొద్దిమంది అధికారుల కనుసైగల్లో అక్రమ మట్టి రవాణాకు ఆజ్యం పోస్తుంది. దీనితో కాలువలో పోయిన రైతుల.. అక్రమ రవాణా పై ఒక శాఖ పేరు చెప్తే మరో శాఖ పేరుతో తప్పించుకునే ప్రయత్నాలు జరుగుతున్నాయి. తప్ప ఎవరు కూడా అడ్డుకట్ట వేసిన దాఖలాలు కనిపించడం లేవంటూ ప్రజలు ఆరోపిస్తున్నారు. భవిష్యత్ తరానికి అత్యవసరం ఏర్పడితే ఈ మట్టి కనుచూపుమేరా కూడా కనబడకుండా పోతుంది అంటున్నారు రైతులు. మా గ్రామాలకు ఉపయోగపడితే తప్ప ఇతరులకు ఎందుకు అనుమతులు ఇస్తున్నారు అంటూ అధికారులను ప్రజలు ప్రశ్నిస్తున్నారు.

**చర్యలు చేపట్టే శాఖ ఏది..?**

అక్రమంగా తరలిస్తున్న మట్టి రవాణాపై చర్యలు చేపట్టే శాఖ ఏదంటూ ప్రజలు ప్రశ్నిస్తున్నారు. వరద కాలువకు సంబంధించిన ఇరిగేషన్ శాఖ అధికార యంత్రాంగం అనుమతులు ఇస్తున్నప్పటికీ ఒకవైపు పలుమార్లు పోలీస్ శాఖ పలుమార్లు రెవెన్యూ శాఖ టిప్పర్లను పట్టుకుని సీజ్ చేసిన దాఖలాలు కూడా ఉన్నాయి. కానీ కొన్ని సమయాల్లో మాత్రం ఈ మూడు శాఖలకు సంబంధించిన అధికార యంత్రం నిమ్మకుండి పోవడానికి కారణం ఏంటిదో తెలియడం లేదని విమర్శలు వెలువెత్తుతున్నాయి. రాత్రింబవళ్లు ట్రాక్టర్లతో ఇసుకను కూడా తర లిస్తున్నారని గ్రామస్తులు పేర్కొన్నారు. ఇప్పటికైనా అధికారులు తగిన చర్యలు తీసుకొని చెరువును పరిరక్షించాలని కోరుతున్నారు.

## ఆశా వర్కర్ల
# సమస్యలు వెంటనే పరిష్కరించాలి

- నేడు ధర్నాకు ముందస్తుగా అరెస్టు చేసిన పోలీసులు



నర్సింహులపేట, మార్చి 23 (ది క్రైం న్యూస్): ఆశా వర్కర్లకు ఎన్నికల సందర్భంగా కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలను అమలు చేయాలని నేడు సోమవారం ధర్నా కార్యక్రమానికి వెళ్తున్న క్రమంలో పోలీసులు ముందస్తుగా ఆదివారం అరెస్టు చేశారు. ఈ సందర్భంగా ఆశ వర్కర్ల సంఘం మండల అధ్యక్షురాలు గంధసిరి జ్యోతి మాట్లాడుతూ.. తమ న్యాయమైన డిమాండ్లను ప్రభుత్వం వెంటనే నెరవేర్చాలని, నేడు విధులకు హాజరు కావట్లేదని వారు పేర్కొన్నారు. కాంగ్రెస్ పార్టీ తన ఎన్నికల మ్యానిఫెస్టోలో ఆశా వర్కర్లకు రూ.18వేల కనీస వేతనం ఇస్తానని చెప్పి, ఇప్పటివరకు ఇచ్చిన హామీలను అమలు చేయలేదన్నారు. ఇచ్చిన హామీలను అమలు చేయకపోగా సమస్యల పరిష్కారం కోసం ఉద్యమిస్తున్న ఆశాలపై అణచివేత ధోరణి ప్రదర్శిస్తున్నదని విమర్శించారు. కార్యక్రమంలో ఆశా వర్కర్లు జ్యోతి, వెంకట లక్ష్మీ, సరస్వతి, లక్ష్మీ, నిర్మల, సరిత, శోభ, విజయ నీల తదితరులు పాల్గొన్నారు.

# భగత్ సింగ్ గొప్ప దేశభక్తుడు : అఫ్జల్ ఖాన్



శామీర్‌పేట, మార్చి 23 (ది క్రైం న్యూస్): భగత్ సింగ్ దేశం కోసం ప్రాణాలర్పించిన యోధుడని అఫ్జల్‌ఖాన్ అన్నారు. ఆదివారం శామీర్‌పేట్‌లో భగత్ సింగ్ వర్ధంతి సందర్భంగా సీనియర్ ఉద్యమకారులు కాంగ్రెస్ నాయకుడు మహ్మద్ అఫ్జల్‌ఖాన్ భగత్ సింగ్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా అఫ్జల్‌ఖాన్ మాట్లాడుతూ.. భగత్ సింగ్ దేశ భక్తి అపారమైనదని, ఆయన తన పోరాట పటిమతో ఆంగ్లేయులకు చెమటలు పట్టించారని తెలిపారు. దేశ స్వాతంత్ర్యం కోసం అహర్నిశలు ఉద్యమించి, ఆంగ్లేయులను గడగడ లాడించి, ఉక్కిరిబిక్కిరి చేశారని, చివరకు భారత మాత కోసం నవ్వుతు ఉరి కుంభం ఎక్కారని ఆయన త్యాగాన్ని దేశ ప్రజలు ఎప్పటికి మరవరని అఫ్జల్ ఖాన్ అన్నారు. భగత్ సింగ్ ఆశయాలు మరువరాదని అఫ్జల్ ఖాన్ యువతకు సూచించారు. ఈ కార్యక్రమంలో మహ్మద్ అఫ్జల్‌ఖాన్‌తో పాటు నాయకులు పి.నర్సింహా రెడ్డి, అబ్దుల్ రహీం, అజీం, అనిల్, కిరణ్, అయాన్ తదితరులు పాల్గొన్నారు.

# వాణీ నగర్ ఆర్యా వైష్య సంక్షేమ సంఘం నూతన అధ్యక్షుడుగా పాపన్న ఎన్నిక



పాపన్నకు నియామకపత్రం అందజేస్తున్న కమిటీ సభ్యులు

జగిత్యాల జిల్లా, మార్చి 23 (ది క్రైం న్యూస్): జగిత్యాల జిల్లాలోని జగిత్యాల పట్టణ కేంద్రంలో గల స్థానిక వాణీ నగర్ ఆర్యా వైష్య సంక్షేమ సంఘ సమావేశ మందిరం యందు సంక్షేమ సంఘ కమిటీ వారి ఆధ్వర్యంలో వార్షిక సమావేశంలను ఎంతో ఘనంగా నిర్వహించారు. ఆదివారం కమిటీ సభ్యుల సమక్షంలో సంక్షేమ సంఘ ఎన్నికలను ఎంతో ఘనంగా నిర్వహించారు. ఇట్టి ఎన్నికల ప్రక్రియలో భాగంగా నూతన అధ్యక్షుడుగా భోల్లం పాపన్న ఎన్నికైనట్లు ఎన్నికల అధికారి రాజేషుని శ్రీనివాస్ మీడియాకు తెలిపారు. కార్యక్రమ తధానంతరం కమిటీ సభ్యులు నూతన అధ్యక్షుడు పాపన్నకు శాలువాలు కప్పి ఘనంగా సన్మానించి, నియామక పత్రంలను అందజేశారు. కార్యక్రమ అనంతరం నూతన అధ్యక్షుడు పాపన్న కార్యక్రమాన్ని ఉద్దేశించి మీడియా సమావేశం నందు మాట్లాడుతూ.. తన పైన అత్యంత నమ్మకంను ఉంచి గెలిపించిన సభ్యులందరికి పాపన్న తమ కృతజ్ఞతలను తెలియజేశారు. సంక్షేమ సంఘ అభివృద్ధికి ఎల్లా వేళలా కృషి చేస్తాను అని తన హామీలను ఇస్తూ.. కమిటీ సభ్యులను ఉద్దేశిస్తూ తన అమూల్యమైన సందేశాన్ని ఇచ్చారు. ఈ కార్యక్రమంలో వారితో పాటు, వాణీ నగర్ ఆర్యా వైష్య సంక్షేమ సంఘ కమిటీ సభ్యుడు నూనె శ్రీనివాస్, రాజే షుని జీవన్, కోట శ్రీనివాస్‌లతో పాటు, అధికారులు, ప్రజా ప్రతి నిధులు, యువత, తదితరులు పాల్గొన్నారు.

# మహిళా జాబ్ మేళాకి విశేష స్పందన

నాగారం, మార్చి 23 (ది క్రైం న్యూస్):మల్టీ నేషనల్ కంపెనీలో పదవతరగతి ఉత్తీర్ణులైన మహిళలకు ఉద్యోగ అవకాశాల కోసం నాగారంలోని ఎంవైఆర్ గార్డెన్ ఫంక్షన్ హాల్‌లో నాగారం పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు ముప్పు శ్రీనివాస్ రెడ్డి సహకారంతో బ్లూ ఓషియన్, ఆదాబ్ హైదరాబాద్ సంయుక్తంగా ఆదివారం నిర్వహించిన జాబ్ మేళాకి విశేష స్పందన లభించింది.



సమావేశంలో మాట్లాడుతున్న అధ్యక్షుడు ముప్పు

సందర్భంగా ముప్పు శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ.. మహిళలకు ఉద్యోగాల కల్పన కోసం తెలంగాణ ప్రభుత్వం కృషి చేస్తుందని అన్నారు. ఈ జాబ్ మేళాలో అధిక సంఖ్యలో మహిళలు ఉద్యోగ అవకాశాలు పొందడం సంతోషంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్‌లు పంగ హరి బాబు, సుర్వి శ్రీనివాస్ గౌడ్, ఆదాబ్ హైదరాబాద్ ఎడిటర్ వీరమల్ల సత్యం గౌడ్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. అధిక సంఖ్యలో మహిళలు పాల్గొని ఉద్యోగాల నిమిత్తం దరఖాస్తు చేసుకున్నారు. జాబ్ మేళా విజయవంతం కావడానికి సహకరించిన ముప్పు శ్రీనివాస్ రెడ్డికి బ్లూ ఓషియన్, ఆదాబ్ హైదరాబాద్ ప్రతినిధులు శుభాకాంక్షలు తెలిపారు. ఈ కాంగ్రెస్ నాయకుడు అన్నంరాజు సురేష్, సతీష్ గౌడ్, మంచాల ప్రవీణ్ కుమార్, చిన్నా (నర్సింగ్ రావు), సన్నీ యాదవ్, బ్లూ ఓషియన్ ప్రతినిధులు సుబ్బారావు, ఆదాబ్ హైదరాబాద్ ప్రతినిధులు రామకృష్ణ, కృష్ణ, భాస్కర్, వెంకటేష్, తదితరులు పాల్గొన్నారు.



జాబ్ మేలకు హాజరైన మహిళలు



ఉద్యోగ నియామక పత్రాలు అందజేస్తున్న దృశ్యం

## మాజీ సీఎం కేసీఆర్ పై మాజీ ఎమ్మెల్యే చేస్తున్న
# పోరాటానికి సంపూర్ణ మద్దతు : మంత్రి పొన్నం ప్రభాకర్

శామీర్‌పేట, మార్చి 23 (ది క్రైం న్యూస్): మాజీ సీఎం కేసీఆర్ పై గజ్వేల్ మాజీ ఎమ్మెల్యే తూంకుంట నర్సారెడ్డి చేస్తున్న పోరాటానికి తమ సంపూర్ణ మద్దతు ఉంటుందని మంత్రి పొన్నం ప్రభాకర్ పేర్కొన్నారు. ఆదివారం ఉదయం మాజీ ఎమ్మెల్యే నర్సారెడ్డి, యూత్ కాంగ్రెస్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు అంక్షారెడ్డి చేస్తున్న పోరుబాట పాదయాత్రకు ఆదివారం శామీర్‌పేట శివారులో సంఘీభావం ప్రకటించిన సందర్భంగా ఆయన మాట్లాడారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వం, కేసీఆర్ తీసుకున్న నిర్ణయాలు, అమలు చేసిన పథకాలు, వివిధ శాఖలో చోటుచేసుకున్న అవినీతిపై విచారణ జరుగుతున్నట్లు స్పష్టం చేశారు. చట్టం తన పని తాను చేసుకుపోతుందని, తప్పు చేస్తే ఎంతటి వారైనా బాధ్యులు కావాల్సిందేనని అన్నారు. రాష్ట్రాన్ని దివాలా తీయించి మేకపోతు గాంభీర్యాన్ని ప్రదర్శించడం కేసీఆర్‌కు తగదని హితవు పలికారు. మళ్లీ అధికారంలోకి వస్తామని ఆయన అనడం బీఆర్ఎస్ పార్టీ కార్యకర్తలను భ్రమల్లో ముంచడమేనని ఎద్దేవా చేశారు. గజ్వేల్ మాజీ మాజీ ఎమ్మెల్యే నర్సారెడ్డి మాట్లాడుతూ.. అభివృద్ధి పేరిట గజ్వేల్ లో చేపట్టిన పథకాల్లో అవినీతి, అక్రమాలు చోటు చేసుకోవడంతో పాటు మల్లన్న సాగర్, కొండపోచమ్మ రిజర్వాయర్‌లో భూములు కోల్పోయిన నిర్వాసితులకు కేసీఆర్ న్యాయం చేయాలన్నదే తన డిమాండ్ అని పేర్కొన్నారు. సర్వం కోల్పోయిన బాధితులకు స్థానిక ఎమ్మెల్యేగా కేసీఆర్ అండగా నిలవాలని, నిర్వాసితుల పేరిట దోచుకున్న నిధులపై దర్యాప్తు జరిపించాలని డిమాండ్ చేశారు. అంతేకాకుండా కేసీఆర్ ఫాంహౌజ్ వీడి అసెంబ్లీకి రావాలని, గజ్వేల్ ప్రజల సమస్యల పరిష్కారంలో భాగస్వాములు కావాలని, తద్వారానే తాను పొందిన రూ 58 లక్షలు జీతభత్యాలకు న్యాయం జరుగుతుందని, స్పందించని పక్షంలో కేసీఆర్‌ను ఎమ్మెల్యే పదవి నుండి బర్తరఫ్ చేయాలని స్పష్టం చేస్తూ సోమవారం రాష్ట్ర గవర్నర్‌కు వినతిపత్రం అందించనున్నట్లు వివరించారు. కాగా నర్సారెడ్డి, అంక్షారెడ్డి చేపట్టిన పోరుబాట పాదయాత్రకు కార్పోరేషన్ చైర్మన్లు కల్వ సుజాత, వెన్నెల, పీసీసీ ప్రతినిధి హరి వర్ధన్ రెడ్డి, మాజీ కార్పోరేషన్ చైర్మన్లు బమ్ రెడ్డి, ఎలక్షన్ రెడ్డి, తదితరులు సంఘీభావం ప్రకటించారు.



# శామీర్‌పేటలో కేటీఆర్‌కు ఘన స్వాగతం పలికిన బీఆర్ఎస్ శ్రేణులు



శామీర్ పేట, మార్చి 23 (ది క్రైం న్యూస్): కరీంనగర్‌లో జరగనున్న బీఆర్ఎస్ పార్టీ సమావేశంలో భాగంగా నగరం నుండి బయలుదేరిన బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్‌కు ఆదివారం శామీర్‌పేట్‌లో పార్టీ నాయకులు ఘనస్వాగతం పలికారు. శామీర్‌పేట్‌లోని కట్ట మైసమ్మ ఆలయ వద్ద కేటీఆర్ తన కాన్వాయ్‌ని ఆపి బీఆర్ఎస్ పార్టీ నాయకులకు, కార్యకర్తలకు అభివాదం చేశారు. భారీ సంఖ్యలో నాయకులు, కార్యకర్తలు పల్గొని కేటీఆర్ కు ఘన స్వాగతం పలికారు.

## విద్యార్థులకు
# విద్యతో పాటు ఆత్మరక్షణ ముఖ్యం






మేడ్చల్, మార్చి 23 (ది క్రైం న్యూస్): మేడ్చల్ మున్సిపల్ పరిధిలోని బాలికల ఉన్నత పాఠశాలలో బ్లూ బర్డ్ తైక్వాండో అసోసియేషన్ మాస్టర్ నాగరాజు ఆధ్వర్యంలో మేడ్చల్ తైక్వాండో మార్షల్ ఆర్ట్స్ బ్లూ బర్డ్ తైక్వాండో విద్యార్థులకు బెల్టులు ప్రధానం చేయడం జరిగిందని తెలిపారు. బ్లూ బర్డ్ తైక్వాండో అర్గానేసింగ్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన పోటీలో 200 మంది విద్యార్థులు పాల్గొనడం జరిగిందినీ తెలిపారు. ఈ సందర్భంగా తైక్వాండో మాస్టర్ నాగరాజు మాట్లాడుతూ.. నేటి సమాజంలో విద్యార్థులకు విద్య ఎంత అవసరమో ఆత్మ రక్షణ కూడా అంతే అవసరమని అన్నారు. మహిళల పట్ల జరుగుతున్న అరాచకాలకు బుద్ధి చెప్పడానికి ఆత్మరక్షణ కుంపు టైక్వాండో శిక్షణలో ఎంత అవసరమని దానివల్ల సమాజంలో అరాచకాలను ఆపవచ్చని అన్నారు. ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేసిన భార్గవ్, స్వామి, శ్రీను, వెంకట్, అక్షేయ్, తిరుపతి, శివ, సూర్య, మేడ్చల్ బ్లాక్ బెల్ట్ మాస్టర్లు తల్లి దండ్రులకు ధన్యవాదాలు తెలిపారు.

# ఘనంగా సిల్వర్ జూబ్లీ వివాహ వార్షికోత్సవం



శామీర్‌పేట, మార్చి 23 (ది క్రైం న్యూస్): వివాహమై 25 సంవత్సరాల పూర్తి చేసుకున్న సందర్భంగా ఆదివారం శామీర్ పేట కట్ట మైసమ్మ అమ్మవారి దర్శించుకుని ఘనంగా సిల్వర్ జూబ్లీ వివాహ వార్షికోత్సవం దేవరయంజాల్ గ్రామానికి చెందిన కట్ట కవిత శేఖర్ దంపతుల 25వ వార్షికోత్సవ వేడుకలు ఘనంగా బంధువులతో నిర్వహించుకున్నారు.

## ఎండిన పంటలు పరిశీలించిన బీఎస్పీ నాయకులు



**హనుమకొండ (ది క్రైం న్యూస్):** ఎలుకతుర్తి మండలం దామెర గ్రామంలో ఎండిన పంటలు పరిశీలించిన బీఎస్పీ నాయకులు పచ్చి పండ్ల రవీందర్ పార్టీ ఇంచార్జ్ విక్రమ్ జిల్లా ఇన్చార్జి దేగల వెంకటేష్ పరిశీలించినారు రైతులు ఎంతో కష్టపడి పండించిన పంట చివరి దశలో ఎండి పోవడం జరుగుతుంది ఈ సమయంలో ప్రభుత్వం స్పందించి రైతులకు పంటకు కావలసిన నీరు అందించాలని ఈ రోజు ప్రభుత్వాన్ని డిమాండ్ చేసినారు దేవాదుల నుండి సాగునీరు అందించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేసినారు రైతులకు నీరు అందించకపోతే బిఎస్పి నుంచి ధర్నాలు నిర్వహించడం జరుగుతుందని హెచ్చరించినారు.

## భగత్ సింగ్ విముక్తి కోసం ఉద్యమించిన మహానేత

### -సిపిఎం పార్టీ కార్యదర్శి మహమ్మద్ బషీర్ హమ్మద్



**పోచమ్మ మైదాన్ (ది క్రైం న్యూస్):** భగత్‌సింగ్ ఆశయాలను కొన సాగిద్దామని సిపిఎం పార్టీ కార్యదర్శి మహమ్మద్ బషీర్ హమ్మద్ మరియు సిపిఎం పార్టీ సినియర్ నాయకులు,పేర్కొన్నారు.పోచమ్మ మైదాన్ 13వ డివిజన్ ఎంహెచ్ నగర్ లో ఆదివారం భగత్‌సింగ్ సుఖ్‌దేవ్, రాజుగురుల వర్ధంతి భగత్‌సింగ్ 94వ వర్ధంతి వేడుకలు ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా ఆయన చిత్ర పటానికి పూలమాల లు వేసి నివాళులర్పించారు. అనంతరం బషీర్ మాట్లాడుతూ యువత భగత్ సింగ్ అడుగుజాడల్లో పయనించాలని తెలిపారు భగత్ సింగ్ విముక్తి కోసం ఉద్యమించిన మహానేత భగత్‌సింగ్ అని కొనియడారు. దేశంలోని ప్రజలకు వాక్ స్వాతంత్రమే కాకుండా, ఆర్థిక సామాజిక రాజకీయ స్వాతంత్ర్యంతో కూడిన సమానత్వం రావాలని భగత్ సింగ్ కోరుకున్నాడన్నారు. ఆయన రచనలు నేటి యువతరం అధ్యయనం చేయాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఏరియా నాయకులు గన్నేరుల ప్రభాకర్,సిలువేరు పరంజ్యోతి, బోలె కరుణాకర్,జూపాక ప్రకాష్,బట్టారి నవీన్, రేణిగుంట రాజేశ్వర్, యోగేశ్వర్, దారా మల్లికార్జున్, దార రమాదేవి,కనుకుంట్ల తిరుపతమ్మ, శ్రీ పెల్లి కిష్టయ్య, ఈశ్వర్ సింగ్, గుత్తికొండ ఉమా, గోలి ప్రశాంత్, తదితరులు పాల్గొన్నారు.

## కౌశిక్ రెడ్డి మాటలు అదుపులో పెట్టుకుని మాట్లాడు

### -మాజీ సర్పంచ్ అహ్మద్ పాషా మహమ్మద్




**ములుగు(ది క్రైం న్యూస్):** అసెంబ్లీ సమావే శాలు జరుగుతున్నప్పుడు హుజూరాబాద్ ఎంఎల్ఏ పాడి కౌశిక్ రెడ్డి మంత్రి సీతక్క పై చేసిన వాక్యాలు వెంటనే వెనక్కి తీసుకుని మంత్రి సీతక్క కి బహిరంగ క్షమాపణ చెప్పాలని డిమాం డ్ చేశారు .ఎన్నికల ముందు ఆడవాళ్ళను అడ్డు పెట్టుకొని చిల్లర రాజకీయాలు చేసి గెలిచిన నువ్వు నిత్యం జనాల్లో ఉండే సీతక్క ని విమర్శించే అర్హత నికు ఏ మాత్రం లేదని హెచ్చరించారు .కౌశిక్ రెడ్డి నీకంటే మహామహులే సీతక్క కి ఎదురు నిలువలేక పోయారు నువ్వు కొంచం ఒళ్లు అదుపులో ఉంచుకోవడం మంచిది ఖబడ్దార్ కౌశిక్ రెడ్డి ఇంకోసారి మంత్రి సీతక్క నీ మర్యదలేకుండ మాట్లాడితే నికు తగిన బుద్ధి చెపుతాం జాగ్రత్త కౌశిక్ రెడ్డి..

## చిరంజీవి కుటుంబాన్ని పరామర్శించిన జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ భానోత్ రవిచందర్



**ములుగు(ది క్రైం న్యూస్):** ములుగు జిల్లా లోని తాడ్వాయి మండల యూత్ కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ చిరంజీవి తల్లి ఇటీవలే అనారోగ్య కారణంగా మరణించడం జరిగింది .వారి నివాసం కటాపూర్ గ్రామం లో వారి చిత్ర పటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు వారి కుటుంబానికి కాంగ్రెస్ పార్టీ,మంత్రి సీతక్క ,జిల్లా అధ్యక్షులు పైడాకుల అశోక్ ఎల్లవేళల అండగా ఉంటారని హామీ ఇచ్చి వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలిపారు .ఈ కార్యక్రమంలో ములుగు మండల పార్టీ అధ్యక్షుడు ఎండీ చాంద్ పాషా ,వర్కింగ్ ప్రెసిడెంట్ నల్లెల్ల భరత్ కుమార్ ,జిల్లా నాయకులు లక్కీ ,ములుగు పట్టణ యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు అభినయ్ చారి , తాడ్వాయి మండల యూత్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కోడి సతీష్ , మాజీ సర్పంచ్ ముజఫర్ హుస్సేన్ , యూత్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి మర్రి నరేష్ , నర్సాపూర్ సర్పంచ్ నరసింహస్వామి, పల్నాటి సత్యం, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మద్దూరి రాములు,ఓర్సు రామారావు,కనుమల్ల శీను, తోట సత్యం,మేడిశెట్టి పుల్లయ్య ,మేడ్చల్ ఆనందం ,కూర రాజు, పల్నాటి సంపత్,మద్దూరి రాజు, నామని శంకర్ మద్దూరి రాజు, నామని శంకర్ మండల పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు

## నూతన వస్త్ర ఫల పుష్పాలంకరణకి హాజరైన బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు తోకల శ్రీనివాస్ రెడ్డి



**దుగ్గొండి,(ది క్రైం న్యూస్):** నూతన వస్త్ర ఫల పుష్పాలంకరణ కార్యక్రమా నికినర్సంపేట బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు తోకల శ్రీనివాస్ రెడ్డి హాజరయ్యారు. దుగ్గొం డి పోలీస్ స్టేషన్లో కానిస్టే బుల్ గా విధులు నిర్వహి స్తున్న దూలం రాకేష్ గారి కుమార్తె సారీ ఫంక్షన్ కి హాజరై చిన్నారిని ఆశీర్వదించడం జరిగినది. ఈ కార్యక్రమంలో దుగ్గొండి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఎర్రల బాబు బ్లాక్ యూత్ ప్రెసిడెంట్ బొమ్మినేని భరత్ రెడ్డి వర్కింగ్ ప్రెసిడెంట్ దేగాం శివాజీ మండల యూత్ అధ్యక్షులు కొత్తకొండ రవివర్మ సుకిన నాగరాజు ఎర్రల కమలాకర్ బండారు ప్రకాష్ ఈద సురేందర్ మంద అనిల్ కొలుగూరి సుమంత్ భూక్య గోపి తదితరులు పాల్గొనడం జరిగినది. దుగ్గొండి పోలీస్ స్టేషన్లో కానిస్టేబుల్ గా విధులు నిర్వహిస్తున్న దూలం రాకేష్ గారి కుమార్తె సారీ ఫంక్షన్ కి హాజరై చిన్నారిని ఆశీర్వదించడం జరిగినది. ఈ కార్యక్రమంలో దుగ్గొండి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఎర్రల బాబు బ్లాక్ యూత్ ప్రెసిడెంట్ బొమ్మినేని భరత్ రెడ్డి వర్కింగ్ ప్రెసిడెంట్ దేగాం శివాజీ మండల యూత్ అధ్యక్షులు కొత్తకొండ రవివర్మ సుకిన నాగరాజు ఎర్రల కమలాకర్ పాల్గొన్నారు

### భగత్ సింగ్ రాజ్ గురు సుఖదేవుల స్ఫూర్తిగా

# మత యుద్ధోన్మాదాలకు వ్యతిరేకంగా ఉద్యమిద్దాం

### -ఎంసిపిఐ(యు) జిల్లా కార్యదర్శి పెద్దారపు రమేష్



**నర్సంపేట(ది క్రైం న్యూస్):** స్వేచ్ఛ స్వాతంత్రం ప్రజాస్వామ్య పరిరక్షణకై వినాశనకర దోపిడి మతోన్మాద యుద్ధోన్మాద విధానాల పాలనను వ్యతిరేకిస్తూ సమ సమాజ స్థాపనకు ప్రజా ఉద్యమాలను ఉధృతం చేయడమే ఏకైక ప్రత్యామ్నాయమని ఎంసిపిఐ(యు) జిల్లా కార్యదర్శి పెద్దారపు రమేష్ అన్నారు. ఈరోజు నర్సంపేట పట్టణంలోని కారల్ మార్క్స్ కాలనీలో కామ్రేడ్ బైరబోయిన నరసయ్య అధ్యక్షతన ముఖ్య కార్యకర్తల సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరైన పెద్దారపు రమేష్ మాట్లాడుతూ అమెరికన్ సామ్రాజ్యవాదం పెచ్చరిల్లిపోతూ పాలస్తీనా ఇజ్రాయిల్ లాటిన్ అమెరికా లాంటి తదితర దేశాలలో యుద్ధాలను రెచ్చగొడుతున్నదని వేలాది మంది ప్రాణాలను బలి తీసుకుంటుందని ట్రంపు చర్యలు అభివృద్ధి చెందుతున్న దేశాలకు వెనుకబడిన దేశాల అభివృద్ధికి పెను ప్రమాదంగా మారిందని అలాంటి అమెరికా ట్రంపు చర్యలకు మోడీ ప్రభుత్వం వత్తాసు పలకడం సిగ్గుచేటు అన్నారు. ఒకే దేశం ఒకే అంటూ అంటూ జమిలి ఎన్నికల విధానానికి తెరలేపి నియోజకవర్గాల పునర్విభజన పేరుతో దక్షిణాది రాష్ట్రాలను నియంతృత్వంగా తమ స్వాధీనంలోకి తెచ్చుకునేందుకు మోడీ ప్రభుత్వం తాపత్రయపడుతున్నదని ఆందోళన వ్యక్తం చేశారు. నిరుద్యోగం దారిద్ర్యం ఆకలి చావులు విపరీతంగా పెరిగి విద్యా వైద్యం కనీస వసతులు తగ్గిపోతున్నాయని ఇందుకు మోడీ ప్రభుత్వ వినాశనకర విధానాలే కారణమని ప్రజల్లో వ్యతిరేకత రాకుండా మతం భాష ప్రాంతం లను ముందు పెట్టి రెచ్చగొట్టి తమ పబ్బం గడుపుకుంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఎన్నికల్లో ఇచ్చిన ఆశాజనకమైన హామీలను విస్మరించి తమ ఇష్టానుసారంగా పాలన కొనసాగిస్తున్నారని ఇలాంటి పరిస్థితుల్లో ప్రజాస్వామ్య పరిరక్షణ కోసం రాజకీయాలకు అతీతంగా ప్రజలందరిని సమీకరించి ఉద్యమించడమే ఏకైక ప్రత్యామ్నాయమని పిలుపునిచ్చారు.

**ఎంసిపిఐ(యు) ఆధ్వర్యంలో భగత్ సింగ్ వర్ధంతి**

ఈ రోజు విప్లవ వీర కిశోరాలు భగత్ సింగ్, రాజ్ గురు, సుఖ్ దేవ్ లా 94వ వర్ధంతి సందర్భంగా వారి చిత్రపటాలకు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. చిరుప్రాయంలోనే దేశం కోసం ప్రాణాలను తృణప్రాయంగా వదిలిన భగత్ సింగ్ రాజ్ గురు దేవ్ జీవితాలు నేటి యువతకు ఎంతో ఆదర్శమని వారి అడుగుజాడల్లో ప్రమాదంలో ఉన్న దేశ సమైక్యత సమగ్రతను లౌకికత్వాన్ని కాపాడడానికి నడుం బిగించాలని పెద్దారపు రమేష్ పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పార్టీ ప్రజా సంఘాల పట్టణ నాయకులు ఎండి ఆరిఫ్ చొప్పరి పద్మ పోలేపాక రాజు జన్ను విజయ కొర్ర బుచ్చయ్య రాజేందర్ అజయ్ సరోజన తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా ఎస్సీ కార్పొరేషన్ చైర్మన్ జన్మదిన వేడుకలు



**హైదరాబాద్ (ది క్రైం న్యూస్):** యాదాద్రి భువనగిరి జిల్లా మోత్కూరుకు చెందిన నాగరిగారి ప్రీతం ఎస్సీ కార్పొరేషన చైర్మన్ జన్మదిన వేడుకలు ఆదివారం హైదరాబాద్ కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా హైదరాబాద్ కేంద్రంలో ఎస్సీ కార్పొరేషన్ కార్యాలయంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుల,రాష్ట్ర నాయకుల మధ్యలో ఏర్పాటు చేసిన జన్మదిన వేడుకలో నగరి గారి ప్రీతం కేక్ కట్‌చేసి పంపిణీ చేశారు. అంతకుముందు హైదరాబాద్ లోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయం నందు చౌరస్తాలో భారీ బాణా సంచా కాల్చారు. అక్కడి నుంచి భారీ ర్యాలీ నిర్వహించారు,ఈకార్యక్రమంలో టిపిసిసి ఎస్సి సెల్ రాష్ట్ర కన్వీనర్ అర్షం అశోక్, అర్షం సునీల్ కాంగ్రెస్ పార్టీ నాయకులు యువజన నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## పెన్షనర్స్ సమస్యలను పరిష్కరించాలి

### -రాష్ట్ర ప్రభుత్వ పెన్షనర్ల సంఘం వరంగల్ జిల్లా శాఖ డిమాండ్




**వరంగల్ (ది క్రైం న్యూస్):** రాష్ట్ర ప్రభుత్వ పెన్షనర్ల సంఘం వరంగల్ జిల్లా శాఖ సమావేశం ఆదివారం వరంగల్ లోని ప్రభుత్వ బాలుర పాలిటెక్నిక్ కళాశాలలో కర్రు సుధీర్ బాబు గారి అధ్యక్షతన జరిగింది. 80 మంది పెన్షనర్లు పాల్గొన్న ఈ సమావేశంలో రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులు జి వీరాస్వామి, రాష్ట్ర ఉపాధ్యక్షులు వెలిశోజు రామ మనోహర్ ముఖ్య అతిథులుగా హాజరయ్యారు.ఈ సమావేశంలో జిల్లా ప్రధాన కార్యదర్శి యన్ సదానందం గారు కార్యదర్శి నివేదికను, జిల్లా ఆర్థిక కార్యదర్శి వెలిశోజు రామ మనోహర్ ఆర్థిక నివేదికను ప్రవేశ పెట్టగా,సుదీర్ఘంగా చర్చించి ఏకగ్రీవంగా ఆమోదించడం జరిగింది. ముఖ్య అతిథులుగా పాల్గొన్న రాష్ట్ర కమిటీ సభ్యులు తమ సందేశంలో " ఈ ప్రభుత్వం ఎన్నికల మ్యానిఫెస్టోలో ప్రకటించిన పెన్షనర్ల సమస్యలను సత్వరమే ప్రకటించాలని, ఆర్థిక పరిస్థితి నీ బూచి గా చూపి నిరాకరిస్తే ఉద్యమం ద్వారా సాధించుకోవడానికి పెన్షనర్లు సిద్ధంగా ఉండాలని " పిలుపు నిచ్చారు. అవసరమైతే ప్రస్తుతమున్న మంత్రి వర్గం, శాసన సభ్యులు ,శాసనమండలి సభ్యులు , మాజీ ప్రజాప్రతినిధులు,వివిధ కార్పొరేషన్ల కమిటీలు స్వచ్ఛందంగా తమ వేతనాల ను ఒక సంవత్సరం పాటు తీసుకోకుండా సహకరించాలని కోరారు. మార్చి 2024 నుండి ఇప్పటివరకు రిటైర్ అవుతున్న వారికి రిటైర్మెంట్ ప్రయోజనాలు అందక ఇబ్బందులు పడుతున్నారని వారికి ఆ ప్రయోజనాలు అందించి ఆదుకోవాలని కోరారు. పెండింగ్ లో ఉన్న ఐదు డి ఆర్/ డి ఎ లను బకాయిల తో మంజూరు చేయాలని, పి ఆర్ సి రిపోర్ట్ తెప్పించుకొని జూలై 2023 నుండి ఆర్థిక లాభం తో వర్తింప చేయాలని కోరారు. మీరు మ్యానిఫెస్టోలో ప్రకటించిన డిమాండ్ లనే మేము కోరుతున్నామని,అంతకు మించి ఏమీ కోరాట్లేదని గుర్తు చేశారు. వేదిక పైన వున్న జిల్లా కమిటీ సభ్యులు తుమ్మ వీరయ్య, యన్ సదానందం, యన్ రవీందర్ గారలు మాట్లాడుతూ " పెన్షనరి ప్రయోజనాలు 10 నుండి 20 శాతం వరకు తీసుకొని కొందరికి విడుదల చేస్తున్నట్లు తెలుస్తున్నదని, అది వాస్తవమైతే న్యాయ పోరాటానికి కూడా వెనుకాడ మని స్పష్టం చేశారు. ఈ సమావేశంలో జి నరసింహా రాములు గారు సమావేశకర్త గా వ్యవహరించగా, కలవచెర్ల హనుమంత రావు తీర్మానాలు ప్రవేశపెట్టగా, చర్చలలో రవీందర్, మేడిశెట్టి సుధాకర్,కె కుమారస్వామి, ఎ భిక్షపతి,జ్యోతి రమణి, ఎ వనజ,కె సుధాకర్, కృష్ణకుమార్ తదితరులు పాల్గొన్నారు. చివరగా గునిగంటి సాంబయ్య గారి వందన సమర్పణ తో సమావేశం ముగిసింది.

## లొంక ఐలయ్య మరణం కాంగ్రెస్ పార్టీకి తీరని లోటు..



**పాలకుర్తి (ది క్రైం న్యూస్):** పాలకుర్తి మండలం ఈరవెన్ను గ్రామానికి చెందిన, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు లొంక ఐలయ్య ఇటీవల మరణించాడు. విషయం తెలుసుకున్న, గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బిర్రు సోమేశ్వర్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ నాయకులు వారి ఇంటికి వెళ్లి వారి కుటుంబ సభ్యులను పరామర్శించి, 9,500 రూపాయలు ఆర్థిక సహాయం అందించారు. ఐలయ్య మరణం కాంగ్రెస్ పార్టీకి తీరని లోటన్నారు. కాంగ్రెస్ పార్టీ అన్ని విధాల కుటుంబానికి అండగా ఉంటుందన్నారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు సింగిరెడ్డి సత్తిరెడ్డి, చిట్యాల ఐలమ్మ మార్కెట్ కమిటీ డైరెక్టర్ గోనే అశోక్, కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ యూత్ ఉపాధ్యక్షుడు గోనె మహేందర్ రెడ్డి, యూత్ గ్రామ అధ్యక్షుడు ముస్కురాము, ముసుకు బాబురావు, బిర్రు వెంకటేశ్వర్లు, తోడుసు అశోక్, అనుముల రమేష్, మహమ్మద్ చాంద్ బాషా, గోనె మల్లేష్, దామర సోమయ్య, అనుముల రాజు, పులి శ్యామ్, దామెర ప్రశాంత్, లొంక సురేష్, గాదరి కుమార్, తోడుసు మల్లేష్ తదితరులున్నారు.

## ఘనంగా భగత్‌సింగ్ వర్ధంతి




**నేరేడుచర్ల(ది క్రైం న్యూస్):** దేశ స్వాతంత్రం కోసం నవ్వుతూ ఉరికంబాలెక్కిన యువకిశోరాలు భగత్ సింగ్ రాజగురు, సుఖదేవుల 94 వర్ధంతిని ఆదివారం నేరేడుచర్ల పట్టణంలో సిపిఎం పట్టణ కమిటీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా భగత్ సింగ్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం కుంకు తిరపతయ్య, సిపిఎం పట్టణ కార్యదర్శి కొదమగుండ్ల నగేష్ మాట్లాడుతూ మా దేహం మొక్కలైన భరిస్తాం కానీ ఈ దేశాన్ని ముక్కలు కానివ్వం అంటూ నినదించిన గొప్ప స్వతంత్ర పోరాట యోధుడు భగత్‌సింగ్ అని అన్నారు. ఇంకిలాబ్ జిందాబాద్ నినాదం ద్వారా సమాజంలో ఉన్న అన్ని రకాల అన్యాయాలను తుడిచి పెట్టాలని కోరుకున్నాడని అన్నారు. సమాజంలో జరుగు అన్యాయాలపై పోరాటాలు నిర్వహించాలన్నారు. ఈకార్యక్రమంలో నీల రామ్మూర్తి, కొండపల్లి వరలక్ష్మి, పాతూరి శ్రీనివాసరావు,ఎస్.కె ఆఫీస్, షర్టు శీను,గుర్రం యేసు, బొల్లెపల్లి శ్రీను, కోదాటి సైదులు,ఎస్.కె అబ్బాస్ తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ సీతారాముల కల్యాణ వేడుకలు నిర్వహించాలని తీర్మానం

### - ఆలయ వ్యవస్థాపక చైర్మెన్ శివసాని ప్రవీణ్ రవీంద్ర



**ధర్మసాగర్(ది క్రైం న్యూస్):** హనుమకొండ జిల్లా ధర్మసాగర్ మండలం ముప్పారం గ్రామములోని శ్రీ ముఖ్యనాథస్వామి దేవాలయం అభివృద్ధి మరియు ఉత్సవాల విషయమై గ్రామంలోని అన్ని కుల సంఘాల పెద్ద మనుషులు, మాజీ ప్రజాప్రతినిధులు, ఆలయ కమిటీ సభ్యులు ఆదివారం ప్రత్యేక సమావేశంలో పాల్గొని చర్చలు నిర్వహించి తీర్మానాలు చేసినట్లు ఆలయ వ్యవస్థాపక చైర్మెన్ శివసాని ప్రవీణ్ రవీంద్ర తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ నెల 30 ఉగాది రోజున తొలిసారిగా ఆలయ ధర్మకర్తల ప్రమాణ స్వీకారం, ముఖ్యనాథస్వామి వారితో పాటుగా శ్రీ బద్ది పోచమ్మ తల్లికి ఉగాది పచ్చడి బోనం సమర్పణ అదేవిధంగా ఆలయ పునః ప్రాణ ప్రతిష్ట తరువాత ముఖ్యనాథస్వామి దేవాలయంలో ఏప్రిల్ 06వ తేదీన మొట్ట మొదటి సారిగా శ్రీ సీతారాముల కల్యాణం మహో త్సవ వేడుకలు నిర్వహించాలని తీర్మానాలకు ఏకగ్రీవంగా ఆమోదం తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ గడ్డం లక్ష్మీ రాజేందర్, మాజీ ఎంపీటీసీలు మేకల విజయ్ కుమార్, పెద్ది శ్రీనివాస్, మాజీ ఉప సర్పంచ్ అన్నం లక్ష్మీనారాయణ, ఆలయ పునఃనిర్మాణ వ్యవస్థాపక చైర్మెన్ శివసాని ప్రవీణ్, బోళ్ల శ్రీనివాస్, మేకల శ్రీకాంత్, బొనగాని రవి, మోడెం రవి, కోతి సాంబరాజు, కాశిరెడ్డి తిరుపతి రెడ్డి, వేములకొండ సారయ్య,గడ్డం రాజయ్య, ఎర్ర చేరాలు, మర్రిపల్లి వెంకన్న, రాజయ్య, కుమార్, గై రవి,గుంటి రవి, కందుకూరి రమేశ్, కుమార్, మల్లేష్, బోడ ఐలయ్య, వజ్ర వీరన్న, నరసింహా స్వామి, రాములు, కొమురయ్య, పేరం యాదగిరి, ల్యాగ రాజు, శ్రీనివాస్ తదిరులు పాల్గొన్నారు.


## మందకృష్ణ చిత్ర పటానికి పాలాభిషేకం



**ధర్మసాగర్(ది క్రైం న్యూస్):** 30 సంవత్సరాల ఆకాంక్ష నెరవేరిన సందర్భంగా పద్మశ్రీ అవార్డు గ్రహీత మరో అభినవ అంబేద్కర్ మందకృష్ణ మాదిగ నాయకత్వంలో అలుపెరుగని పోరాటం చేసి షెడ్యూల్ కులాల వర్గీకరణను సాధించుకోవడం జరిగింది, వర్గీకరణ బిల్లును అసెంబ్లీలో ఆమోదింపజేసిన సందర్భంగా హనుమకొండ జిల్లా ధర్మసాగర్ మండల కేంద్రంలోని సాయిపేట గ్రామంలో సోంపెల్లి అన్వేష్ మాదిగ ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు అన్వేష్ మాదిగ ఆధ్వర్యంలో ఆదివారం మందకృష్ణ చిత్ర పటానికి పాలాభిషేకం చేయడం జరిగినది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా గంగారపు శ్రీనివాస్ మాదిగ ఎంఎస్పీ జిల్లా అధికార ప్రతినిధి మరియు బొడ్డు శాంతి సాగర్ మాదిగ పాల్గొని మందకృష్ణ మాదిగ చిత్రపటానికి పాలాభిషేకం చేసి అనంతరం వారు మాట్లాడుతూ షెడ్యూల్ కులాల రిజర్వేషన్లు అట్టడుగు వర్గాల వారికి చేరుతలేవు అనే ఉద్దేశంతో ఎమ్మార్పీఎస్ ఉద్యమాన్ని 30 సంవత్సరాలుగా మొక్కవోని పట్టుదలతో నడిపి వర్గీకరణను సాధించి మాదిగల మన్ననలను పొందడం జరిగింది. ఈ కార్యక్రమంలో పాల్గొన్నవారు ఎమ్మార్పీఎస్ జిల్లా నాయకులు పుట్ట ప్రశాంత్ మాదిగ, మండల ఉప అధ్యక్షులు సింగారపు పవన్ మాదిగ, ఎం.ఎస్.పి మండల ఉపాధ్యక్షులు గంగారపు చేరాల మాదిగ, ఎమ్మార్పీఎస్, ఎంఎస్ పి నాయకులు సింగరపు పోచయ్య, సింగరపు ప్రసాద్, సోంపెల్లి సూరిబాబు, సోంపెల్లి సురిబాబు, సోంపేల్లి సుకెందర్, సింగరపు జనార్దన్ పాల్గొన్నారు.

## మాజీ వైస్ ఎంపీపీ జన్మదిన వేడుకలు..

**శాయంపేట (ది క్రైం న్యూస్):** శాయంపేట మండలంలో మాజీ వైస్ ఎంపీపీ వంగల నారాయణరెడ్డి జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. టిఆర్ఎస్ కార్యకర్తలు మాజీ సర్పంచులు మాజీ ఎంపీటీసీలు సీనియర్ నాయకులు ఆయనకు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. శాయంపేట మాజీ ఉపసర్పంచ్ ధైనం పెల్లి సుమన్ మాట్లాడుతూ ఇలాగే 100 పుట్టిన రోజులు ఆయురారోగ్యాలతో సుఖసంతోషాలతో జరుపుకోవాలని ఆ భగవంతుడు నిండునూరేళ్లు నారాయణరెడ్డి నీ చల్లగా చూడాలని కోరుకుంటున్నాను అని అన్నారు.



# మత్తెక్కిస్తున్న వామికా గబ్బి

సోషల్ మీడియాలో ఎవరు ఎప్పుడు ట్రెండ్ అవుతారో చెప్పలేం. అలా ఈ హాట్ బ్యూటీ ఇప్పుడు యమా ట్రెండింగ్ అవుతోంది. ఈ బ్యూటీ ఓరకంటతో చూస్తున్న ఫోటోలు నెట్టింట తెగ ట్రెండ్ అవుతోంది. ఇంతకీ ఆమె ఎవరా అని అనుకుంటున్నారా.! కేవలం ఒకే ఒక్క తెలుగు సినిమా చేసిన ఈమె మరెవరో కాదు.. వామికా గబ్బి. సుధీర్ బాబు హీరోగా తెరకెక్కిన 'భలే మంచి రోజు' సినిమాతో టాలీవుడ్‌కి పరిచయమైంది. ఈ మూవీ కమర్షియల్‌గా ఫెయిల్ కావడంతో వామికా మళ్లీ తెలుగులో మరే చిత్రంలో నటించలేదు పంజాబీ, హిందీ, మలయాళం, తెలుగు సినిమాల్లో నటించింది వామికా గబ్బి. 2007లో 'జబ్ వి మెట్' సినిమాతో సినీ ఇండస్ట్రీలోకి వచ్చినా.. ఇప్పటివరకు ఈ బ్యూటీకి సరైన బ్రేక్ దక్కలేదు. 2023లో 'ఖుఫియా' అనే హిందీ సినిమాతో వామికా బాగా ఫేమస్ అయింది. ఈ చిత్రంలో ఆమె నటించిన బోల్డ్ సీన్స్ సోషల్ మీడియాలో తెగ ట్రెండ్ అయ్యాయి. దాంతో ఈ బ్యూటీకి క్రేజ్ కూడా డబుల్ అయ్యింది. తాజాగా వరుణ్ ధావన్ హీరోగా వచ్చిన 'బేబీ జాన్' మూవీతో ప్రేక్షకులను పలకరించింది. ఇందులో వామికా.. టీచర్ పాత్రలో నటించి తన నటనకు గానూ మంచి మార్కులు తెచ్చుకుంది. ఇక అడివి శేష్ హీరోగా వస్తోన్న 'గూఢచారి -2' సినిమాతో మరోసారి తెలుగులో రీ-ఎంట్రీ ఇవ్వనుంది.





# ఆ స్టార్ హీరో నాకన్నా చిన్నపిల్లాడిలా కనిపిస్తాడు : జాన్వీకపూర్

బాలీవుడ్ ముద్దగుమ్మ జాన్వీ కపూర్ హీరోయిన్ గా హిందీలో రాణిస్తుంది. కమర్షియల్ సినిమాలతో పాటు లేడీ ఓరియెంటెడ్ మూవీస్ లోనూ నటిస్తూ ప్రేక్షకులను ఆకట్టుకుంది. విభిన్నమైన కథలను ఎంచుకుంటూ సినిమాలు చేస్తున్నప్పటికీ ఆశించిన స్థాయిలో సక్సెస్ కాలేకపోతుంది ఈ చిన్నది. ఇక సోషల్ మీడియాలో జాన్వీ అందాలకు యమా క్రేజ్ ఉంది. అందాలు ఆరబోస్తూ కుర్రాళ్లను కవ్విస్తుంది ఈ చిన్నది. ఇక ఈ బ్యూటీ దేవర సినిమాతో టాలీవుడ్ లోకి ఎంట్రీ ఇచ్చిన విషయం తెలిసిందే. ఎన్టీఆర్ హీరోగా నటించిన దేవర సినిమా భారీ విజయాన్ని అందుకుంది. ఈ సినిమాలో తన నటనతో పాటు అందంతోనూ మెప్పించి మంచి మార్కులు కొట్టేసింది జాన్వీ. ఇక ఇప్పుడు ఈ అమ్మడు దేవర 2లో నటిస్తుంది. అలాగే రామ్ చరణ్ తోనూ నటిస్తుంది. ఇదిలా ఉంటే జాన్వీ కపూర్ చేసిన కామెంట్స్ ఇప్పుడు సోషల్ మీడియాలో వైరల్ గా మారాయి. జాన్వీ కపూర్ గతంలో ఓ ఇంటర్వ్యూలో మాట్లాడుతూ టాలీవుడ్ స్టార్ హీరో గురించి ఆసక్తికర కామెంట్స్ చేసింది. ఆయన వయసు రోజు రోజుకు తగ్గుతుంది అని చెప్పుకొచ్చింది. ఇంతకూ ఆ స్టార్ హీరో ఎవరో తెలుసా.? మీరు గెస్ చేసే ఉంటారు ఆయన ఎవరో కాదు సూపర్ స్టార్ మహేష్ బాబు. గతంలో ఓ ఇంటర్వ్యూలో మహేష్ గురుంచి జాన్వీ మాట్లాడింది. మహేష్ బాబు గురించి మాట్లాడుతూ.. ఆయనకు వయసు అవ్వదు. ఆయనకు రోజు రోజుకు వయసు తగ్గిపోతుంది. ఎంతో హ్యాండ్సమ్ గా ఉంటారు. కొన్నిసార్లు నా కన్నా చిన్నవాడిగా కనిపిస్తారు అని తెలిపింది జాన్వీ. ఈ కామెంట్స్ ను మహేష్ అభిమానులు సోషల్ మీడియాలో తెగ షేర్ చేస్తున్నారు. మహేష్ ప్రస్తుతం రాజమౌళి సినిమా షూటింగ్ లో బిజీగా ఉన్నారు. ఈ సినిమాలో ప్రియాంక చోప్రా హీరోయిన్ గా నటిస్తుంది. ఇటీవలే ఒడిశాలో షూటింగ్ పూర్తి చేశారు టీమ్. అలాగే జాన్వీ ప్రస్తుతం రామ్ చరణ్ బుచ్చిబాబు దర్శకత్వంలో తెరకెక్కుతున్న సినిమాలో హీరోయిన్ గా చేస్తుంది.



# టర్కిష్ ఐస్‌క్రీమ్ వెండర్‌కు చుక్కలు చూపించిన కీర్తిసురేష్

టర్కిష్ ఐస్‌క్రీమ్ వెండర్లు గురించి ప్రత్యేక పరిచయం అక్కర్లేదు. ఇండియాలో ప్రతి షాపింగ్ మాల్‌లో లేదా మెట్రో సీటీలలోని విధులలో కనిపిస్తుంటారు. కేవలం ఐస్‌క్రీమ్ అమ్మడం మాత్రమే కాదు, కస్టమర్లతో ఐస్‌క్రీమ్ ఇవ్వకుండా ఒక ఆట ఆడుకుంటారు. ఐస్‌క్రీమ్ కోన్‌ను కస్టమర్‌కు ఇచ్చేలా చేసి, చివరి క్షణంలో దాన్ని తిరిగి లాగేసుకుంటారు. ఐస్‌క్రీమ్‌ను పైకి ఎత్తడం, తిప్పడం, లేదా కోన్‌ను ఖాళీగా ఇచ్చి ఆశ్చర్యపరచడం వంటివి చాలా వరకు వీడియోలలో చూసే ఉంటాము. అయితే టర్కిష్ ఐస్‌క్రీమ్ తిందాం అని షాప్‌కి వెళ్లిన స్టార్ నటి కీర్తి సురేష్‌ని చాలాసేపు ఆటపట్టించాడు ఒక ఐస్‌క్రీమ్ వెండర్. ఐస్‌క్రీమ్ ఇచ్చినట్లే ఇచ్చి తీసుకోవడం. మళ్లీ కోన్ కీర్తి సురేశ్ చేతిలో పెట్టడం చేశాడు. చివరగా కీర్తి చేతిలో ఐస్‌క్రీమ్ పెట్టాడు. అయితే ఐస్‌క్రీమ్ ఇచ్చిన అనంతరం అసలు ఆటను చూపించింది కీర్తి సురేష్. తన వద్ద ఉన్న డబ్బులను తీసుకోమంటూ వాళ్లు వాడిన ట్రిక్ వారిమీదే ప్రయోగించింది. కాగా ఇందుకు సంబంధించిన వీడియో వైరల్‌గా మారింది.



# నేను వోడ్కాను తప్పితే.. దేనినీ ప్రమోట్ చేయను : రాంగోపాల్‌వర్మ

ప్రస్తుతం తెలుగు రాష్ట్రాల్లో బెట్టింగ్ యాప్స్ ప్రమోషన్ వివాదం హాట్ టాపిక్‌గా మారిన విషయం తెలిసిందే. ఇప్పటికే ఈ వ్యవహారంలో పలువురు తెలుగు సినీ సెలబ్రిటీలతో పాటు, యూట్యూబర్లు, ఇన్‌ఫ్లుయెన్సర్లపై కేసులు నమోదయ్యాయి. అయితే తాజాగా ఈ వివాదంపై ప్రముఖ దర్శకుడు రామ్ గోపాల్ వర్మ తనదైన శైలిలో స్పందించాడు. రామ్ గోపాల్ వర్మ నిర్మాణంలో వస్తున్న తాజా చిత్రం శారీ. యథార్థ సంఘటనల ఆధారంగా వస్తున్న ఈ చిత్రంలో ఆరాధ్య దేవి కథానాయికగా నటిస్తుంది. వర్మ ఈ సినిమాకు కథను అందించగా.. గిరి కృష్ణకమల్ దర్శకత్వం వహించాడు. ఆర్వీప్రొడక్షన్స్ పతాకంపై రవి వర్మ ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. తెలుగు, హిందీ, తమిళ, మలయాళ భాషల్లో ఈ చిత్రాన్ని ఏప్రిల్ 04న ప్రేక్షకుల ముందుకు తీసుకురాబోతున్నారు మేకర్స్. ఈ సందర్భంగా ప్రమోషన్స్ నిర్వహించింది చిత్రయూనిట్. ఈ వేడుకలో ఆర్జీవీ బెట్టింగ్ యాప్స్ ప్రమోషన్ గురించి మాట్లాడుతూ.. నేను బెట్టింగ్ యాప్స్ గురించి తెలియదు. ఎందుకంటే ఇంతకుమందు కూడా నేను ఎటువంటి యాడ్‌లలో నటించలేదు. అలాగే నా సోషల్ మీడియా అకౌంట్స్‌ని కూడా ప్రమోషన్‌కి వాడలేదు. ఒకవేళ నేను ప్రమోట్ చేయాలి అనుకుంటే వోడ్కానే ప్రమోట్ చేస్తా.. బెట్టింగ్ యాప్స్ కాదు. ఎందుకంటే కొన్ని ప్రమోట్ చేయాలంటే అవి లీగలా కాదా అనేది ఎవరికి తెలిసి ఉండదు. ప్రభుత్వం ఇవి లీగల్ అని ప్రజలకు అవగాహన కల్పించాలి. స్టార్ నటులను తీసుకుంటే బెట్టింగ్ యాప్స్ కాకుండా చాలా బ్రాండ్‌లను ప్రమోట్ చేస్తూ ఉంటారు. అవి లీగల్ అని ఎలా తెలుస్తది. సడన్‌గా ఒకరోజు వచ్చి అవి ప్రమోట్ చేయడం నేరం అంటారు. ప్రభుత్వం అవేర్‌నెస్ క్రియేట్ చేయాలంటూ ఆర్జీవీ చెప్పుకోచ్చాడు.



# అప్పటికీ.. ఇప్పటికీ శ్రీయది ఒకటే అందం

టాలీవుడ్ సీనియర్ నటి శ్రీయా శరన్ గురించి ప్రత్యేకంగా చెప్పాల్సిన పని లేదు. అందం, అభినయం ఈ ముద్దుగుమ్మ సొంతం. ఒకప్పుడు వరస సినిమాలతో మంచి ఫేమ్ సంపాదించుకుంది ఈ చిన్నది. తెలుగు చిత్ర పరిశ్రమలో అందరి స్టార్ హీరోల సరసన నటించడమే కాకుండా లేడీ ఓరియెంటెడ్ ఫిల్మ్స్‌తో కూడా తన సత్తా చాటింది. ఇక చాలా కాలంగా ఈ బ్యూటీ అంతగా సినిమాలు చేయడం లేదు. ముఖ్యంగా కరోనా తర్వాత సినిమాలకు గుడ్ బై చెప్పి తన కూతురును చూసుకుంటూ ఉంది. ఈ మధ్య ఈ అమ్మడు పలు సినిమాల్లో స్పెషల్ పాత్రల్లో కనిపిస్తూ సందడి చేస్తుంది. ఇక సినిమాల్లో కంటే ఈ బ్యూటీ ఈ మధ్య సోషల్ మీడియాలో ఫుల్ యాక్టివ్‌గా ఉంటుంది. వరస ఫొటో షూట్స్‌తో కుర్రకారు మతిపొగొడుతుంది. తాజాగా ఈ ముద్దుగుమ్మ పింక్ కలర్ డ్రెస్‌లో సరికొత్త లుక్‌లో దర్శనం ఇచ్చింది. కుర్ర హీరోయిన్స్‌కు ఏ మాత్రం తీసిపోకుండా తన అందంతో మాయ చేస్తుంది ఈ చిన్నది.

# సోషల్‌మీడియాలో ఫొటోలతో మేఘాఆకాశ్ హల్‌చల్

టాలీవుడ్ హీరోయిన్ మేఘా ఆకాష్‌కు యూత్‌లో మంచి ఫాలోయింగ్ ఉందన్న సంగతి తెలిసిందే. కొన్నాళ్లుగా సినిమాల్లో సైలెంట్ అయిన ఈ బ్యూటీ సోషల్ మీడియాలో మాత్రం చాలా యాక్టివ్‌గా ఉంటుంది. ఏ అమ్మడి అందానికి కుర్రాళ్ళు ఫిదా అవుతున్నారు. నితిన్ నటించిన లై సినిమాతో తెలుగు తెరకు కథానాయికగా పరిచయమైంది ఈ బ్యూటీ. ఈ మూవీ బాక్సాఫీస్ వద్ద డిజాస్టర్ కాగా.. అందం, అభినయంతో మంచి మార్కులు కొట్టేసింది మేఘా. మొదటి సినిమాతోనే తెలుగు అడియన్స్ కు దగ్గరైంది. కానీ ఆ తర్వాత కథానాయికగా అనుకున్నంతగా అవకాశాలు మాత్రం రాలేదు. ఈ మూవీ తర్వాత మరోసారి నితిన్ సరసన ఛల్ మోహన్ రంగ చిత్రంలో నటించినప్పటికీ ఈ మూవీ కూడా నిరాశపరిచింది. కానీ నటన పరంగా మేఘా ఆకట్టుకుంది.



Printed, Published & Owned by B. Srinivas, Printed at Abhyudaya Publications,& Printers Algunoor, MDI: Thimmapur District, Karimnagar. 505001(T.S) Published at H.NO. 6-3-289,Kishan Nagar, Karimnagar MDI: District karimnagar- 505001(T.S) Editor: B.Srinivas, RNI NO. APTEL/2006/18964, Cell : 7989575563, Mail:thecrimenews123@gmail.com